

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :8341110143 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 209 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, నవంబర్, 4, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## చిక్కుల్లో కేంద్ర సహాయమంత్రి..!

## కేంద్ర సహాయమంత్రి సురేశ్ గోపీపై కేసు నమోదు

- ఓ కార్యక్రమానికి అంబులెన్స్ లో వచ్చిన సురేశ్ గోపి
- ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించారంటూ కేసు నమోదు

న్యూఢిల్లీ, నవంబర్,3 :
కేంద్ర సహాయమంత్రి, మలయాళ సూపర్ స్టార్ సురేశ్ గోపీపై కేరళ పోలీసులు కేసు నమోదు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యపూరిత డ్రైవింగ్ తో పాటు, త్రిస్సూర్ పురం సంబరాలకు హాజరయ్యేందుకు వెళుతూ అంబులెన్స్ ను దుర్వినియోగం చేశారన్న అభియోగాలపై ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 20న త్రిస్సూర్ పురంలోని



స్వరాజ్ మైదానానికి ఆయన అంబులెన్స్ లో వచ్చారు. ఈ క్రమంలో ఆయన వన్ వే రోడ్డులో ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి వచ్చినట్టు ఆరోపణలు వచ్చాయి. అది కూడా రోగులను తరలించే అంబులెన్స్ లో రావడం వివాదాస్పదమైంది. అయితే, తాను అనారోగ్య కారణాల వల్లే ఇలా అంబులెన్స్ లో రావాల్సి వచ్చిందని సురేశ్ గోపీ అప్పట్లో వివరణ ఇచ్చారు. కాలు నొప్పితో జనాల్లో నడవలేనని, ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేని కొందరు యువజనులు తనకు అంబులెన్స్ ను సమకూర్చారని ఆయన వివరణ ఇచ్చారు. కాగా, ఓ కమ్యూనిస్ట్ నేత ఫిర్యాదు మేరకు సురేశ్ గోపీపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆయనపై ఐపీసీ 279,34 సెక్షన్లు, మోటారు వాహనాల చట్టం కింద 179, 184, 188, 192 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. హౌమలయాళ చిత్ర పరిశ్రమలో సూపర్ స్టార్ గా ప్రఖ్యాతిపొందిన సురేశ్ గోపీ రాజకీయాల్లోకి ప్రవేశించడమే కాదు, ఎంపీగా గెలుపొంది కేంద్ర మంత్రివర్గంలోనూ చోటు సంపాదించారు. కేరళలో బీజేపీ తరఫున లోక్ సభకు ఎన్నికైన తొలి ఎంపీగా సురేశ్ గోపీ చరిత్ర సృష్టించారు. ఆయనను కేంద్ర మంత్రివర్గంలో పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయంత్రిగా నియమించారు.

## టీబీ నివారణ విషయంలో

# అద్భుతమైన పురోగతి



- టీబీ వ్యాధిపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రకటన
- భారత్ అద్భుతమైన పురోగతిని సాధించిందన్న ప్రధాని
- అంకితభావం, వినూత్న పద్ధతుల్లో కృషి ఫలితంగానే సాధ్యమైందని వ్యాఖ్య
- ఉమ్మడి స్ఫూర్తితో టీబీపై పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్,3 :
టీబీ (క్షయ) నివారణ విషయంలో అద్భుతమైన పురోగతి సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. టీబీ రహిత భారతదేశాన్ని ఆవిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని ఆయన వెల్లడించారు. అంకితభావం, వినూత్న రీతిలో ప్రయత్నాల ఫలితంగానే దేశంలో టీబీ తగ్గుదలకు కారణమని అన్నారు. ఇకపై కూడా 'ఉమ్మడి స్ఫూర్తి'తో టీబీ రహితభారత్ కోసం పోరాడతామని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మోదీ స్పందించారు. టీబీనివారణలో భారత్ సాధించిన అద్భుతమైన పురోగతిని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందంటూ కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాఎక్స్ వేదికగా పెట్టిన పోస్టుపై ప్రధాని మోదీ ఈ మేరకు స్పందించారు. కాగాదేశంలో 2015 నుంచి 2023 మధ్య కాలంలో టీబీ వ్యాప్తి రేటు 17.7శాతం మేర తగ్గిందని జేపీనడ్డా పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా టీబీ తగ్గుదల రేటు 8.3 శాతం ఉండగా భారత్‌లో రెట్టింపు ఫలితం ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో తమ ప్రభుత్వం 'ని-క్షయ్ పోషణ్ యోజన' వంటి కీలకమైన కార్యక్రమాలను చేపడుతోందని, తద్వారా జాతీయ టీబీ నిర్మూలన కార్యక్రమాన్ని విస్తరించిందని నడ్డా ప్రస్తావించారు. ఇకమల్టీ-డ్రగ్ రెసిస్టెంట్ ట్యూబర్క్యులోసిస్ చికిత్సకోసం కొత్తగా 'బీపీఏఎల్ఎం డ్రగ్ కోర్స్'నిప్రవేశపెట్టామని పేర్కొన్నారు. క్షయవ్యాధిపై జరుగుతున్న పోరాటంలో నిబద్ధతతో కీలక పాత్ర పోషిస్తున్న ఆరోగ్య మంత్రిత్వ శాఖ అవిశ్రాంత ప్రయత్నాలను తాను గుర్తిస్తున్నట్టు నడ్డా చెప్పారు.

## బీసీ కులగణనపై సీఎం రేవంత్ సమీక్ష

- కులగణనకు ప్రత్యేక కమిషన్ ఉండాలన్న ఆర్.కృష్ణయ్య
- కృష్ణయ్య విజ్ఞప్తిని పరిశీలించాలన్న తెలంగాణ హైకోర్టు
- హైకోర్టు ఆదేశాలపై మంత్రివర్గ సహచరులతో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్,3, తెలంగాణ పత్రిక:**
తెలంగాణలో బీసీ కులగణనపై సీఎం రేవంత్ రెడ్డి నేడు తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, సంబంధిత అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కులగణన అంశంలో తెలంగాణ హైకోర్టు తీర్పుపై ఈ సమావేశంలో చర్చించారు. కులగణన కోసం ప్రత్యేక కమిషన్ వేయాలంటూ బీసీ సంఘం నేత ఆర్.కృష్ణయ్య కోరుతుండగా... కృష్ణయ్య విజ్ఞప్తిని వెంటనే పరిశీలించాలని హైకోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. వారంలోగా దీనిపై నిర్ణయం వెలువరించాలని స్పష్టం చేసింది.

## చెన్నై ఎయిర్ పోర్టులో శాటిలైట్ ఫోన్‌తో

# పట్టుబడిన అమెరికా జాతీయుడు

- భారత్ లో వ్యక్తిగత అవసరాలకు శాటిలైట్ ఫోన్లు వాడడం నిషిద్ధం
- 26/11 ఉగ్రదాడుల అనంతరం కేంద్రం కీలక నిర్ణయం
- చెన్నై నుంచి సింగపూర్ వెళుతున్న అమెరికన్ వద్ద శాటిలైట్ ఫోన్ గుర్తింపు




చెన్నై,నవంబర్,3 :
ఓ అమెరికా పౌరుడు చెన్నై ఎయిర్ పోర్టులో శాటిలైట్ ఫోన్‌తో పట్టుబడ్డాడు. అతడి పేరు డేవిడ్ (55). ఈ వేకువ జామున సింగపూర్ వెళుతుండగా అతడి వద్ద శాటిలైట్ ఫోన్ ఉన్నట్టు సీఐఎస్ఎఫ్ బలగాలు గుర్తించాయి. దాంతో ఆ అమెరికా జాతీయుడిని అదుపులోకి తీసుకున్న అధికారులు, అతడి నుంచి శాటిలైట్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం, విచారణ కోసం ఆ వ్యక్తిని ఎయిర్ పోర్టు పోలీసులకు అప్పగించారు. తాను అమెరికా నుంచి న్యూఢిల్లీ వచ్చానని, ఆ తర్వాత అండమాన్ వెళ్లానని, కానీ ఎవరూ శాటిలైట్ ఫోన్ గురించి ప్రశ్నించలేదని ఆ వ్యక్తి తెలిపాడు. భారత్ లో శాటిలైట్ ఫోన్లు వ్యక్తిగతంగా వినియోగించడం నిషిద్ధమని, దేశవ్యాప్తంగా ఎయిర్ పోర్టుల్లో వాటిపై నిషేధం ఉందని చెన్నై ఎయిర్ పోర్టు అధికారులు వెల్లడించారు. 26/11 ముంబయి ఉగ్రదాడుల సమయంలో టెర్రరిస్టులు శాటిలైట్ ఫోన్ల ద్వారానే సమన్వయం చేసుకుంటూ నరమేధం సృష్టించారు. అప్పటి నుంచి కేంద్ర హోంశాఖ, బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీఏసీఏఎస్) దేశంలో శాటిలైట్ ఫోన్లను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడంపై నిషేధం విధించాయి. కేంద్ర ప్రభుత్వం, టెలికాం శాఖ నుంచి ప్రత్యేక అనుమతులు ఉంటేనే భారత్ లో శాటిలైట్ ఫోన్లు ఉపయోగించడం సాధ్యపడుతుంది.

## మమ్మల్ని జైల్లో వేస్తారా.. ఆలస్యం ఎందుకు?.: జగదీష్‌రెడ్డి



**హైదరాబాద్,నవంబర్,3, తెలంగాణ పత్రిక:**
విద్యుత్ కమిషన్ చైర్మన్ మదన్ బీ లోకూర్ ఎప్పుడు పని చేశారో తమకు తెలియదని.. విచారణ చేయకుండా నివేదిక ఎలా ఇస్తారంటూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. విద్యుత్ కమిషన్ విచారణ పూర్తి చేసినట్లు ప్రభుత్వం అధికారికంగా చెప్పిందని.. తమ వివరణ చైర్మన్ తీసుకోలేదన్నారు. కమిషన్ వేస్తున్నట్లు సీఎం రేవంత్ అసెంబ్లీలో ప్రకటించారు. కమిషన్ విచారణ పూర్తి అయితే అసెంబ్లీలో వివరాలు బయట పెట్టాలి.
కేసీఆర్ ముందు చిల్లర వేషాలు వేయలేరు. మమ్మల్ని జైల్లో వేసే ఆలోచన వస్తే ఆలస్యం ఎందుకు?. మమ్మల్ని జైల్లో పెట్టడానికి భయపడుతున్నారా?" అంటూ జగదీష్‌రెడ్డి మండిపడ్డారు.

## మణిపూర్‌లో ఘోరం...

# ఎస్సైని కాల్చి చంపిన కానిస్టేబుల్...

- ఇద్దరి మధ్య వాగ్వాదం.. కాల్పులు జరిపిన కానిస్టేబుల్
- స్పాట్ లోనే ఎస్సై మృతి - కానిస్టేబుల్ ను అరెస్టు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు



**జిరిబామ్,నవంబర్,3 :**
తన పైఅధికారితో వాదన పెట్టుకున్న ఓ కా నిస్టేబుల్ ఆవేశం పట్టలేక కాల్పులు జరిపా డు. తన సర్వీస్ రైఫిల్ తో పాయింట్ బ్లాక్ రేంజ్ లో ఎస్సైపై కాల్చాడు. దీంతో కుర్చీ లో కూర్చున్న ఎస్సై అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. మణిపూర్ లోని జిరిబామ్ జిల్లాలో శనివారం చోటు చేసుకుందీ ఘోరం. కాల్పు లు జరిపిన కానిస్టేబుల్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మణిపూర్ లో కొంతకాలంగా అల్లర్లు జరుగుతున్న విషయం తెలిసిందే. దీంతో పలు గ్రామాల్లో పోలీస్ పోస్ట్ లు ఏర్పాటు చేసి హింస చెలరేగకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. జిరిబామ్ జిల్లా మాంగ్‌బంగ్ గ్రామంలోని పోలీస్ పోస్ట్ లో కానిస్టేబుల్ బిక్రమ్ జిత్ సింగ్, ఎస్సై షా జహాన్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఇది కాస్తా ముదరడం తో కానిస్టేబుల్ బిక్రమ్ జిత్ సింగ్ తీవ్ర ఆగ్రహానికి లోనయ్యాడు. ఆ కోపంలోనే తన సర్వీస్ రైఫిల్ తీసుకుని ఎస్సై షా జహాన్ పై కాల్పులు జరిపాడు. దీంతో కుర్చీలో కూర్చుని ఉన్న షా జహాన్ కు బుల్లెట్ గాయమైంది. చాలా దగ్గరి నుంచి బుల్లెట్ తాకడంతో షా జహాన్ అదే కుర్చీలో తుదిశ్వాస వదిలాడు. పోలీస్ పోస్ట్ లోని మిగతా సిబ్బంది బిక్రమ్ జిత్ ను అదుపులోకి తీసుకుని ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.

## కాంగ్రెస్‌లో దశాబ్దాల

# పోరాటం మాది..

## నేడు కంచం లాక్కున్నట్టుంది: జీవన్ రెడ్డి



**జగిత్యాల,నవంబర్,3, తెలంగాణ పత్రిక :**
దశాబ్దాల పాటు కాంగ్రెస్‌లో ఉండి పోరాటం చేశామన్నారు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. ఇవాళ తినబోయే ముందు వేరే వాళ్ళు వచ్చి కంచం లాక్కున్నట్టుంది మా పరిస్థితి అంటూ సంచలన కామెంట్స్ చేశారు. ఇదే సమయంలో కుల గణన ద్వారా వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగుతు ందని చెప్పుకొచ్చారు. జగిత్యాలలో నేడు కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగిం ది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా జీవన్ రెడ్డి మాట్లా డుతూ..'దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీలో ఉండి పోరాటం చేశాం. తినబోయే ముందు వేరేవాళ్లు వచ్చి కంచం లాక్కున్నట్టుంది మా పరి స్థితి. విప్ లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్ జగిత్యాల కాంగ్రెస్ నాయకులకు ఆత్మస్థైర్యం కల్పించేవిధంగా అండగా ఉండాలి. స్కిల్‌యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుని ఈ ప్రాంత ప్రజ లకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుకుందాం. కుల గణన ద్వారా వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుంది.
నవంబర్ నెల చివరి వరకు సర్వే రిపోర్ట్ వస్తే డిసెంబర్ నెలలో ఎన్నికల నిర్వహణకు ప్రణాళిక చేసుకోవచ్చు. తద్వారా జనవరి నెలలో స్థానిక సంస్థల ఎన్నిక లు నిర్వహించుకునే అవకాశం ఉంది అంటూ కామెంట్స్ చేశారు.

## మ్యారేజ్ బ్యూరో ముసుగులో వ్యభిచారం..!

**ఖైరతాబాద్,నవంబర్,3, తెలంగాణ పత్రిక :** మ్యారేజ్ బ్యూరో ముసుగులో వ్యభిచారం గృహం నిర్వహిస్తున్న వారిపై సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖైరతాబాద్‌కు చెందిన అయేషా సిద్ధిఖీ షాదాన్ కాలేజ్ లేన్‌లో మ్యారేజ్‌బ్యూరో పేరుతో కొంతకాలంగా వ్యభిచారం నిర్వహిస్తోంది. వివిధ ప్రాంతాల నుంచి అమ్మాయిలను తీసుకువచ్చి వ్యాపారం నిర్వహిస్తోందని తెలుసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం దాడి చేసి ప్రధాన నిర్వాహకురాలితో పాటు విటులు బానోత్ వీరుడు, షేక్ సిహబ్, మహ్మద్ సులేమాన్, మహ్మద్ నిజాముద్దీన్‌లను అదుపులోకి తీసుకొని వీరివద్ద నుంచి ఫోన్లు, నగదు, కండోమ్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని ఖైరతాబాద్ పోలీసుకు అప్పగించారు.

## త్వరలోనే న్యూ ఎనర్జీ పాలసీని తీసుకొస్తాం: డిప్యూటీ సీఎం భట్టి



**యాదాద్రి భువనగిరి,నవంబర్,3, తెలంగాణ పత్రిక :**వచ్చే ఏడాది మే నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను పూర్తి చేసి 4వేల మెగా వాట్ల విద్యుత్తును గ్రిడ్డుకు అనుసంధానం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో మంత్రుల బృందం పర్యటించిది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. యాదాద్రి పవర్ ప్లాంట్ స్టేషన్ లోని స్టేజి-1లో అవుతున్న విద్యుత్ ఉత్పత్తిని గ్రిడ్డుకు అనుసంధానం చేసే కార్యక్రమంవిజయవంతంగా జరిగిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్తుడిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని 2028-29 నాటికి 22,288 మెగా వాట్లు అవకాశం ఉంటుందని అంచనా వేశారు. విద్యుత్తుకు ఇబ్బంది రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# గృహిణులపై ఇంటా, బయట హింసలు





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 03 (తెలంగాణ పత్రిక):- గృహిణులపై ఇంటా, బయట హింసలు, లైంగిక దాడులు జరుగుతున్నాయని వాటిని ప్రభుత్వాలు అరికట్టాలని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది డా, రాజలింగు మోతె అన్నారు. ఆదివారం జాతీయ గృహిణిల దినోత్సవం సందర్భంగా రాజలింగు మోతె మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా గృహిణిల దినోత్సవం జరుపుతూ, వివిధ రకాల కార్యక్రమాలు చేపడుతూ.. అభినందనలు తెలుపుతూ ఉన్నా, నేటికి దేశంలో 90 శాతం మహిళలు వెట్టిచాకిరి వలలో జీవితాలు గడుపుతున్నారని అన్నారు. మహిళలకు ఎన్ని సామర్థ్యాలు ఉన్నా వారు ఎదగలేక పోవడానికి పలు కారణాలు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు లేదా తాను ఇష్టపడిన వ్యక్తిని వివాహం చేసుకొని ప్రతిక్షణం తన జీవితాన్ని తన కుటుంబం కోసమే వెచ్చిస్తూ తాను వెలుగుతూ, కరుగుతూ తన జీవితాన్ని అర్పించే గృహిణిల త్యాగం వెలకట్టలేనిదన్నారు.గృహిణిలు అంటే వంటింటికే పరిమితం అనే భావన నుంచి బయటపడాలని, వారి శ్రమలో భాగస్వాములు కావాలన్నారు. కష్టసుఖాల్లో చేదోడువాదోడుగా ఉండాని, సమాన అవకాశాలు, హక్కులు కల్పించాలన్నారు. కుల, మత, లింగ ఆధారంగా మహిళలను అణచివేయరాదన్నారు. మహిళలకు చదువుకునే హక్కు, ఉద్యోగం చేసే హక్కు ఉందని, అనేక హక్కులు, చట్టాలు ఉన్నాయని అన్నారు. వరకట్న నిషేధ చట్టం, నిర్భయ చట్టం మొదలైన చట్టాలు వచ్చినా మహిళలకు రక్షణ, భద్రత లేకుండా ఎక్కడ చూసినా మహిళల పట్ల వివక్షత, లైంగిక దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. చాలా కుటుంబాల్లో వెలుగు చూడని మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు అనేకంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా వరకట్న వేధింపులతో ఆత్మహత్య చేసుకుంటున్న మహిళలు, వారి తల్లిదండ్రుల కడుపు కోత, అనాధలుగా మిగులుతున్న వారి పిల్లలకు రక్షణ ప్రశ్నార్థకమన్నారు. ఇలా అనేక విధాలుగా మహిళలపై జరుగుతున్న హింసా, దాడులపై పాలకులు, సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.

## గుడి పేరుతో గుర్తింపు సంఘానికి చందాను ఖండిస్తున్నాం



మందమర్రి, నవంబర్ 03 (తెలంగాణ పత్రిక):- సింగరేణి కార్మికుల అనుమతితో అన్ని కార్మిక సంఘాలకు సభ్యత్వం తీసుకునే హక్కు ఉందని, కానీ యాజమాన్యం గుడి చందా పేరుతో గుర్తింపు సంఘానికి కార్మికుల సంతకాలు లేకుండా గంపగుత్తగా వసూలు చేసుకోవడానికి అనుమతి ఇవ్వడం సరికాదని, హెచ్ఎంఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఖండిస్తుందని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) ఏరియా ఉపాధ్యక్షుడు జె శ్రీనివాస్, నాయకుడు ఎర్ర శ్రీనివాస్ రెడ్డి లు తెలిపారు. ఆదివారం యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, దీపావళి బోనస్ చర్చల్లో హెచ్ఎంఎస్, సిఐటియు, ఏఐటియుసి, బిఎంఎస్ నాలుగు జాతీయ సంఘాలు కోలిండియా యాజమాన్యంతో ఢిల్లీలో జరిగిన చర్చల్లో పాల్గొని గత సంవత్సరం 85,500 రూపాయల నుండి 93,750 రూపాయలకు మెరుగైన దీపావళి బోనస్ 8,250 రూపాయలు ఎక్కువగా ఇప్పించడం జరిగిందన్నారు. కార్మికుల అనుమతిలేకుండా వసూలుచేయడం సరికాదన్నారు.చట్ట ప్రకారం కార్మికుల వద్దకు వచ్చి, కార్మికులను మెప్పించి, వారి అనుమతితో సభ్యత్వ రుసుమును చేసుకోవాలని ఉన్నప్పటికీ, చట్ట విరుద్ధంగా కార్మికులకు తెలియకుండా, కార్మికుల అనుమతి లేకుండా యాజమాన్యంతో కుమ్మక్కై గుడి పేరుతో 500 రూపాయలను ఏఐటీయుసీ సంఘం తీసుకొని ఘరానా మోసానికి పాల్పడిందని ఆరోపించారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని 420 కేసు ఏఐటీయుసీ నేతలపై నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వాస్తవానికి 1835 అనే కోడ్ దేవాలయానికి సంబంధించిన లావాదేవీలను సూచిస్తుందని, 1875 కోడ్ మాత్రమే యూనియన్లకు సంబంధించిన సభ్యత్వ రుసుమును వసూలు చేసుకోవడానికి చట్టం అవకాశం కల్పించిందని, నేరుగా కార్మికుల వద్ద చందా అడిగే దమ్ము లేక ఏఐటీయుసీ నాయకులు దొడ్డిదారిన గుడి పేరుతో పైసలు వసూలు చేయడాన్ని సింగరేణి కార్మిక వర్గమంతా ఏఐటీయుసీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. దొడ్డి దారిన కార్మికుల వేతనాల నుండి రికవరీ చేయించుకున్న 500 రూపాయలను వెంటనే కార్మికుల ఖాతాలోకి జమ చేయాలని డిమాండ్ చేశారు.

# ఉద్యోగుల సహకారంతోనే రాష్ట్ర అభివృద్ధి రాష్ట్ర మంత్రి పొంగులేటి

**- రాబోయే మార్చి తరువాత ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి కృషి**



(తెలంగాణ పత్రిక ఖమ్మం, ప్రతినిధి నవంబర్ -3,టి.జి.ఈ.జే.ఏ.సి ఆధ్వర్యంలో నిర్వహించిన సకల ఉద్యోగుల కార్తీక మాస వన సమారాధన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు సహకరిస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు అన్నారు.ఆదివారం గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి వారి మామిడి తోటలో తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్స్ (టి.జి.ఈ.జే.ఏ.సి.) ఆధ్వర్యంలో నిర్వహించిన సకల ఉద్యోగుల కార్తీక మాస వన సమారాధన, ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఆత్మీయ అతిథులుగా హాజరు కాగా, ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు, చైర్మన్ మారం జగదీశ్వర్ లు ఆత్మీయ అతిథులకు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్ర సాధనలో 204 ఉద్యోగ సంఘాలు ఏకధాటిగా పోరాటం చేశాయని, వీరి పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం రావాలని ఉద్యోగుల కోరడంతో నేడు ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు గత ప్రభుత్వ హయాంలో ఏ ఉద్యోగి, మహిళా, రైతు, జర్నలిస్టులు వారి అభిప్రాయాన్ని స్వేచ్ఛగా తెలిపే అవకాశం లేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు అవుతుందని, ఉద్యోగులకు భరోసా కల్పించడమే కాకుండా ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని అన్నారు ప్రభుత్వం చిత్తశుద్ధితో దుబారాలు చేయకుండా జాగ్రత్తగా ఖర్చు చేస్తూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలు చెల్లించడంతో పాటు గత ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన డీఏ లను క్రమ పద్ధతిలో మంజూరు చేస్తామని అన్నారు రాష్ట్రంలోని ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సీఎం చర్చించారని, ఆర్థికేతర ఇబ్బందులను వచ్చే మార్చి లోపల పూర్తి చేస్తామని అన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఉద్యోగులు సంతృప్తి చెందే విధంగా, వారి ముఖంలో చిరునవ్వు వచ్చే విధంగా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు ఆర్థికంగా ఇబ్బందులేని సమస్యలను ఈ సంవత్సరం క్యాలెండర్ మారే లోపల పరిష్కరించే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. గత ప్రభుత్వాలు ఖమ్మం జిల్లాను అశ్రద్ధ చేసిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ఖమ్మం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఆనాటి ప్రభుత్వంలో ఉద్యోగులకు స్వేచ్ఛ, గౌరవం లేదని, అనేక ఇబ్బందులు పెట్టారని మంత్రి గుర్తు చేశారు గతంలో టీచర్ల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా టీచర్లకు బదిలీలు, పదోన్నతులు కల్పించిందని మంత్రి తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఏ ఉద్యోగిని ఎటువంటి ఇబ్బందులకు పెట్టదని తెలిపారు. కొంతమంది ప్రశాంత వాతావరణం పాడు చేసే విధంగా అపోహలు సృష్టిస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేస్తూ ఉద్యోగులపై భారం తగ్గిస్తున్నామని అన్నారుఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు మాట్లాడుతూ,గత 10 నెలల కాలంలో నిర్బంధ ప్రభుత్వం పోయి ప్రజాస్వామ్య వచ్చిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, టీజీఓ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్య నారాయణ, టి.జి. ఓ. జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేదాద్రి, టి.జి.హెచ్.డబ్ల్యు.ఓ. జిల్లా అధ్యక్షులు కోటిపాక రుక్మారావు, దేవరకొండ సైదులు, నాగిరెడ్డి, వివిధ ఉద్యోగ సంఘాల తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డిల హక్కుల కోసం సమిష్టిగా కృషి చేద్దాం

**- రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడిగా కాటం సంపత్ రెడ్డి మరోసారి ఎన్నిక..**

**- పెద్ద ఎత్తున హాజరైన రెడ్డి సంఘం సభ్యులు..**



చిగురుమామిడి,నవంబర్ 03(తెలంగాణ పత్రిక):రెడ్డిల హక్కుల సాధనకు సమిష్టిగా కృషి చేద్దామని రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో రెడ్డి ఐక్యవేదిక మండల సర్వసభ్య సమావేశంను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో రెడ్డి ఐక్యవేదిక మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.రెడ్డి ఐక్య వేదిక సంఘం మండల అధ్యక్షునిగా లంబాడిపల్లె గ్రామానికి చెందిన కాటం సంపత్ రెడ్డి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గౌరవ అధ్యక్షులుగా రామంచ గ్రామానికి చెందిన వంటకాల సంపత్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా సీతారాంపూర్ గ్రామానికి చెందిన సంది రాజిరెడ్డి,రేకొండకు చెందిన వర్ణ కొండాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి కొండల్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా నవాబుపేట గ్రామానికి చెందిన కాంతల మహిపాల్ రెడ్డిని,సహాయ కార్యదర్శులుగా యాల్ల జనార్దన్ రెడ్డి,సింగిరెడ్డి రాజిరెడ్డి,రెడ్డి ఐక్య వేదిక మండల యూత్ అధ్యక్షులుగా సీతారాంపూర్ గ్రామానికి చెందిన చామకూర చంద్రశేఖర్ రెడ్డిలను ఎన్నుకున్నారు.రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర జిల్లా నాయకులు మాట్లాడుతూ రెడ్డిలు అందరు ఐక్యంగా ఉండి రెడ్డి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా చిగురుమామిడి మండల రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షునిగా ఎన్నికైన కాటం సంపత్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో రెడ్ల పక్షాన సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భూంపల్లి రాఘవరెడ్డి,రేకులపల్లి రవీందర్ రెడ్డి,బండ గోపాల్ రెడ్డి,కరీంనగర్ జిల్లా ఐక్యవేదిక అధ్యక్షుడు వంచ సుదర్శన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి,పన్యాల శ్యాంసుందర్ రెడ్డి,ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులు పోటు మల్లారెడ్డి,మండలంలోని అన్ని గ్రామాల రెడ్డి సంఘాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, సంఘ సభ్యులు పీచు తిరుపతిరెడ్డి,ఎల్లారెడ్డి రాజిరెడ్డి, కర్ర అశోక్ రెడ్డి,నందికొండ మల్లారెడ్డి,కాటం సంజీవరెడ్డి, వంగాల రాఘవరెడ్డి,హనుమండ్ల రాజిరెడ్డి,పన్యాల జగన్ రెడ్డి,కిరణ్ రెడ్డి,కలవల రాజశేఖర్ రెడ్డి,ఇంద్రారెడ్డి,శివరాజు రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,పన్యాల దశమంత రెడ్డి,గాజుల అంజిరెడ్డి,పన్యాల మహేందర్ రెడ్డి,సారబుడ్ల రాఘవరెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సమ్మిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# సనాతన ధర్మం అంటే ఫిలాసఫీ కాదు...

**- మానవ సంబంధాన్ని పరిపుష్టి చేసేది.**

**- మనిషి యొక్క బాధ్యతలు తెలియజెప్పి, ఎలా జీవించాలో చెప్పగలిగే ధర్మం. ఈటల రాజేందర్.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక )ఒకనాడు భారతదేశం విశ్వగురు స్థానంలో ఉందని మనం ఎంత గర్వంగా చెప్పుకున్నామో.. విదేశీయుల యొక్క దురాక్రమణలు, దుర్మార్గాల వల్ల అది కనుమరుగైపోయి, ఇప్పుడిప్పుడే ప్రపంచం మళ్లీ భారత దేశ సంస్కృతిని, సంప్రదాయాన్ని గుర్తిస్తున్నది.మళ్లీ విశ్వ గురు స్థానాన్ని రావాలని చెప్పి మనం భావిస్తున్నాము.అందుకోసం మన ప్రధాని నరేంద్రమోడీ అహర్నిశలు కృషి చేస్తున్నారు.ఈనాడు మనకు కనపడేది, వినబడేది ఆనాడే మన సంస్కృతిలో సాంప్రదాయంలో ఉన్నవి ఇవాళ కొత్తగా చెప్పేవి కావు.ఏ ఊరికి వెళ్ళినా ఒక గుడి, ఆ గుడికి ఒక పూజారి ఉంటాడు. గుడిలేని ఊరు వళ్ళకాడుతో సమానమని చెప్తుంటారు. భారతదేశంలో ఈ పాశ్చాత్యనాగరికత వల్ల మన ధర్మం, సంస్కృతి - సాంప్రదాయాలు ఎట్లా విగాథం కలుగుతున్నాయో ఎంత చెప్పిన ఒడవదు. కేవలం అభివృద్ధి పేరిట రోడ్డును, రైల్వే స్టేషన్లను చూసి మనం ఆహా ఓహో అని చెప్పి మాట్లాడుతున్నాం.. కానీ మానవ సంబంధాలు కనుమరుగై అనేక రకాల వినకూడని కనకూడని అంశాలు మనం చూసినప్పుడల్లా బాదేస్తుంది.సమాజాన్ని చల్లగా, సక్రమంగా నడిపించే తత్వం మన ప్రాచీనత్వం.దానిని కాపాడే వాళ్ళు బ్రాహ్మణులు.సనాతన ధర్మం అంటే ఫిలాసఫీ కాదు.మానవ సంబంధాన్ని పరిపుష్టి చేసేది. మనిషి యొక్క బాధ్యతలు తెలియజెప్పి, ఎలా జీవించాలో చెప్పగలిగే ధర్మం. సమాజానికున్న టెన్షన్ ను బొమ్మాట్ చేయగలిగేది సనాతన ధర్మం ఒకటే. జ్ఞానాన్ని, మానవ సంబంధాల్ని, సమాజంలో ఎలా ఉండాలో నేర్పాలంటే ఇంట్లో తాతలు నానమ్మలు అమ్మమ్మలు ఉండాలి. వారిని లేకుండా అనాధరాశ్రమంలో వేసే పద్ధతి మంచిది కాదు. కనకూడని, వినకూడని అనేక దురాగతాలు దుర్మార్గాలు సమాజంలో చూస్తున్నాం. వీటిని కంట్రోల్ చేయగలిగే శక్తి ప్రభుత్వాలకు లేదు. కంట్రోల్ చేయగలిగే శక్తి మన ధర్మానికి, సంస్కృతికి ఉందని మర్చిపోవద్దు. ఆ ధర్మాన్ని, సంస్కృతిని సమున్నతంగా నిలిపేది మన బ్రాహ్మణులు మాత్రమే.నాగోల్ లో ఉండే ఒక రిటైర్డ్ టీచర్ నాకు ఫోన్ చేసి నేను గుజరాత్ కు వెళ్తాను అంటే ఎందుకని నేను అడిగాను నాకు ఇద్దరు కొడుకులు ఒక కొడుకు అమెరికాలో ఉన్నాడు, ఇంకొక కొడుకు మద్యానికి బానిస అయ్యాడు.గుజరాత్ లో మద్యం నిషేధం అంట కదా.ఇక్కడ కిరాణా షాపులలో, ఇళ్లలో కూడా మద్యం అమ్ముతున్నారు.ఇక్కడ ఉంటే నా కొడుకుని బతికించుకోలేను అంటున్నారు. ఇక్కడ గుడి పక్కన బడి పక్కన కూడా వైన్ షాపులు పెడుతున్నారు. ఊళ్ళల్లో జ్వరం వస్తే టాబ్లెట్ దొరకదేమో కానీ కుతి లేస్తే మాత్రం మద్యం దొరికే పద్ధతి వచ్చింది. రిటైర్డ్ అయిన తరువాత శాంతి, సుఖంగా ఉండవలసిన ప్రిన్సిపాల్ తన కొడుకును కాపాడుకోవడానికి గుజరాత్ వెళ్లడానికి సిద్ధపడిందంటే సమాజం ఎటు పోతుందో అర్థం చేసుకోవాలి.పౌరోహిత్యమునే నమ్ముకొని గ్రామీణ ప్రాంతాలలో ఉండే బ్రాహ్మణులు ఎలా ఇబ్బంది పడుతున్నారో చూస్తా ఉన్నాం. బ్రాహ్మణులకు జ్ఞానం, మేధాసంపత్తు ఉండొచ్చు కానీ పేదరికంలో ఉండేవారు చాలామంది ఉన్నారు. బ్రాహ్మణ పరిషత్తు అనేక సంవత్సరాలుగా వాళ్లకోసం ప్రభుత్వం దగ్గర కొట్లాడి కొన్ని పొందే ప్రయత్నం చేస్తున్నారు. దానికి మా మద్దతు కూడా ఉంటుందని తెలియజేస్తున్నాను.



# ఘనంగా మాజీ జడ్పీ ఫోర్ లీడర్ గీకురు రవీందర్ జన్మదిన వేడుకలు

చిగురుమామిడి,నవంబర్03 (తెలంగాణ పత్రిక):చిగురుమామిడి మండల కేంద్రంలో ఆదివారం రోజున మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్,బిసి సంక్షేమా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ 53వ,జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గీకురు రవీందర్ ని శాలువాలతో సత్కరించారు.బర్త్ డే కేకు వితరణ అనంతరం స్వీట్లు పంచి పెట్టారు.పెద్ద ఎత్తున బానా సంచా కాల్చారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు,మిత్రులు, శ్రేయోభిలాషులు గీకురు రవీందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు తినిపించారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, సింగిల్ విండో డైరెక్టర్ తాళ్లపల్లి తిరుపతి,యం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు బెజ్జంకి అంజయ్య,చిగురుమామిడి మండల బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్,ఇందుర్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గట్టు శ్రీనివాస్,నాయకులు గందె రమేష్,పిట్టల శ్రీకాంత్, చెల్పూరి విష్ణుమా చారి,గట్టు ప్రశాంత్,పెసరి శ్రీనివాస్, గుజ్జుల రాజు,కాశరాజు నాగరాజు,చిట్టెల కృష్ణ,అన్న సమ్మయ్య,నిలిగొండ దశరథం, నిలుగొండ తిరుపతి,కూన తిరుపతి,గట్టు రంజిత్,దైవల శ్రీకాంత్,కూన సురేష్,నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ పత్రిక

## సంపాదకీయం

# మళ్ళీ మంటలు..!

మూడు నెలలుగా కాస్తంత ప్రశాంతత నెలకొన్నట్టుందనుకొనే లోగా కథ మళ్ళీ మొదటి కొచ్చింది. మణిపుర్‌లో శాంతి మూణ్ణాళ్ళ ముచ్చటే అయింది. కల్లోలిత ఈశాన్య రాష్ట్రంలో మెయితీల ప్రాబల్య మున్న కొన్ని ప్రాంతాల్లో ఆది, సోమవారాల్లో మునుపెన్నడూ లేని డ్రోన్ దాడులతో దేశం ఉలిక్కి పడింది. ఇప్పటి దాకా భావిస్తున్నట్టు ఇది కేవలం రెండు వర్గాల మధ్య జాతి, మతఘర్షణలే అనుకోవడానికి వీల్లేదని తేలిపోయింది. ముందుగా వేసుకున్న ఒక పథకం ప్రకారం, వ్యవస్థీకృతంగా సాగిస్తున్న యుద్ధనేరాల స్థాయికి దాడులు చేరిపోయాయి. మణిపుర్‌లో ఘర్షణలు తగ్గిపోయాయంటూ ప్రధాని మోదీ చెప్పిన మాటల్లో పస లేదని క్షేత్రస్థాయి సంఘటనలతో స్పష్టమైంది. పైగా భారత భూభాగం లోపలే, సాక్షాత్తూ దేశ పౌరులపైనే ఇలా సైనిక వ్యూహంతో డ్రోన్ దాడులు మొత్తం ఈ ప్రాంతాన్నే భయంలోకి నెట్టి, అస్థిరపరచే కుట్రగా కనిపిస్తోంది. మయన్మార్‌లో జుంటాపై ప్రజాస్వామ్య అనుకూల వేర్పాటువాదులు సాగించే ఈ యుద్ధతంత్రం ఇక్కడ దర్శన మివ్వడం సరిహద్దుల ఆవల ప్రమేయాన్ని చూపుతోంది. ఇది ఆందోళనకరమైన పరిణామం. అత్యాధునిక సాంకేతిక జ్ఞానంతో కూడిన డ్రోన్ల ద్వారా తీవ్రవాదులు రాకెట్ చోదిత గ్రెనేడ్లను ప్రయోగించడంతో ఆదివారం పలువురు గాయపడ్డారు. సోమవారం సైతం మరో గ్రామంపై ఇదే పద్ధతిలో డ్రోన్ దాడులు జరిగాయి. మణిపుర్‌లో హింస కొంతకాలం నుంచి ఉన్నదే అయినా, ఇలా పౌరులపై డ్రోన్లతో బాంబులు జారవిడవడం ఇదే తొలిసారి. అదీ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌కు వ్యతిరేకంగా గిరిజనుల ఆధిక్యం ఉన్న కొన్ని జిల్లాల్లో కుకీ – జో వర్గాలు నిరసన ప్రదర్శనలు జరి పిన మర్నాడే ఈ ఘటనలు జరగడం గమనార్హం. యుద్ధాల్లో వాడే ఇలాంటి వ్యూహాలను ఇలా అనూహ్యంగా అందరిపై ప్రయోగించి, ఉద్రిక్తతల్ని పెంచినది కుకీలే అన్నది పోలీసుల ఆరోపణ. అదెలా ఉన్నా, ఇది మన నిఘా సంస్థల వైఫల్యానికీ, తీవ్రవాదుల కట్టడిలో మన భద్రతాదళాల వైఫల్యానికీ మచ్చుతునక. పరిస్థితి తీవ్రతను గుర్తించిన ప్రభుత్వం మణిపుర్‌లో జరిగిన డ్రోన్ దాడులను నిశితంగా అధ్యయనం చేసేందుకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. తీవ్ర వాదులు ఎలాంటి డ్రోన్లను వాడారన్నది మొదలు పలు అంశాలను ఈ కమిటీ నిశితంగా పరిశీలించనుంది. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా నివారించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టా లన్న దానిపై నివేదిక సమర్పించనుంది. అయితే గతేడాది మేలో మొదలైన హింసాకాండ చివరకు ఈ స్థాయికి చేరిందంటే, ఇప్పటికీ చల్లారలేదంటే తప్పు ఎక్కడున్నట్టు? ఉద్రిక్తతల్ని చల్లార్చి, విభేదాలు సమసిపోయేలా చూడడంలో స్థానిక పాలనా యంత్రాంగం ఇన్ని నెలలుగా విఫలమైందన్న మాట. కొండ ప్రాంతాలకూ, లోయ ప్రాంతాలకూ మధ్య బఫర్ జోన్లు పెట్టి, భద్రతాదళాల మోహరింపుతో శాశ్వతంగా శాంతి భద్రతల్ని కాపాడగలమని పాలకులు భావిస్తే పిచ్చితనం. అసమర్థ పాలనతో పాటు అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ మాత్రం కుర్చీ పట్టుకొని వేలాడుతూ, ఆ మధ్య కూడా గొప్పలు చెప్పారు. తాము నియమించిన శాంతిదూతలు గణనీయమైన పురోగతి సాధించారనీ, ఆరు నెలల్లో శాంతి తిరిగి నెలకొంటుందనీ ఊదరగొట్టారు. ఆ మాటలన్నీ నీటిమూటలేనని తాజా ఘటనలు ఋజువు చేశాయి. పైపెచ్చు, తాజాగా ఆధునిక సాంకేతికత సాయంతో, అత్యాధునిక ఆయుధాలతో సాగుతున్న దాడులను బట్టి చూస్తే, కొన్ని వర్గాలకు దేశం వెలుపల నుంచి అన్ని రకాల వనరులు అందుతున్నట్టు అనుమానం బలపడుతోంది. దేశ సమగ్రత, సార్వభౌమత్వానికే ముప్పుగా పరిణమించే ఇలాంటి పరిస్థితుల్లో పాలకులు కుంభకర్ణ నిద్ర పోతే పెను ప్రమాదం. శతాబ్దాలుగా అనేక సంక్షోభాలను ఎదుర్కొని, తమ మట్టినీ, మనుగడనూ కాపాడుకొన్న చరిత్ర మణిపుర్ ప్రజలది. అలాంటి ప్రాంతాన్ని పేరుకు మాత్రమే భారత్‌లో భూభాగంగా చూడక, ఆ ప్రాంత ప్రజల బాగోగులు, అక్కడి శాంతి సుస్థిరతలు తాము పట్టించుకుంటామని పాలకులు నిరూపించుకోవాల్సిన సమయమిది. 2023 నుంచి కుకీలు, మెయితీల మధ్య ఘర్షణలతో ఈశాన్య రాష్ట్రం అట్టుడుకుతోంది. ఎక్కడ ఏ వర్గం ప్రాబల్యం ఎక్కువగా ఉంటే, అక్కడ అది ఆ వర్గపు అడ్డాగా ఇప్పటికే మణిపుర్ అనేక జోన్లుగా అనధికారంగా చీలిపోయింది. ఇంటిలోని ఈ గుండెల మీద కుంపటి చాలదన్నట్టు, ఆ పక్కనే మన దేశానికి సరిహద్దులు సైతం అంతే ఉద్రిక్తంగా తయారయ్యాయి. జుంటాకూ, తిరుగు బాటుదారులకు మధ్య ఘర్షణలతో మయన్మార్ రగులుతోంది. ఇటీవలి రాజకీయ సంక్షోభం తో పొరుగున బంగ్లాదేశ్‌తో వ్యవహారం అస్తుబిస్తుగా ఉంది. ఈ గందరగోళ భూభౌగోళిక వాతావరణం మణిపుర్ వ్యవహారాన్ని మరింత సున్నితంగా మార్చేస్తోంది. అంతా బాగానే ఉందనడం మాని, ఇప్పటికైనా బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ తాము అనుసరిస్తున్న ధోరణిని పునస్సమీక్షించుకో వాలి. మణిపుర్ మరో యుద్ధభూమిగా మిగిలిపోకూడదనుకు ంటే, మన పాలకులకు కావాల్సింది రాజకీయ దృఢసంక ల్పం, చిత్తశుద్ధి. దేశ అంతర్గత భద్రతకే ముప్పు వాటిల్లే ప్రమాదాన్ని గమనించి, తక్షణ నష్టనివారణ చర్యలు చేపట్టాలి.ఏ ఒక్క వర్గానికో కొమ్ము కాయడం మాని, పెద్దన్న తరహాలో అన్ని వర్గాల ప్రజల మధ్య స్నేహ సౌహార్ద్రాలు నె లకొనేలా నిజాయతీగా కృషి చేయాలి. సంబంధిత వర్గాల న్నిటితో రాజకీయ చర్చలు సాగించాలి. ఘర్షణల్ని పెంచిపో షిస్తున్న అంతర్లీన అంశాలను గుర్తించి, వాటిని ముందుగా పరిష్కరించాలి. తాత్కాలిక సర్దుబాటు కాక శాశ్వత శాంతి స్థాపనకై చర్చించాలి.ఇప్పటికైనా పాలకులు వివేకాన్ని చూపగలిగితే, మణిపుర్‌ను మంటల్లో నుంచి బయటపడేయవచ్చు. లేదంటే దేశమంతటికీ కష్టం, నష్టం.

# పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది

**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



తెలంగాణ పత్రిక అక్టోబర్ 3,(ములుగు జిల్లా ప్రతినిధి) ములుగు జిల్లా కేంద్రము లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలిక హాస్టల్ ను, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పొరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతొ కలసి రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ 16సంవత్సరాల తర్వాత పాఠశాల, వసతి గృహాలలో ఉండే విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని, ఏడు సంవత్సరాల తర్వాత పిల్లలకు అందించే డైట్ చార్జీలను కూడా 40% పెంచడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి లభిస్తుందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో పేదింటి బిడ్డలు వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించే వారి దృష్టిలో ఉంచుకొనిడైట్‌చార్జీలనుకాస్మోటిక్‌చార్జీలనుపెంచడంజరిగిందని,విద్యార్థులకుమంచివిద్యనుఅందించాలని ఉద్దేశంతో ఇంటర్నేషనల్ స్థాయి లో ఒకే చోట అందరి విద్యార్థులకు విద్యను అందించే దిశగా ప్రభుత్వం కార్యచరణ రూపొందిస్తుందని పేర్కొన్నారు.ప్రతి కుటుంబంలో విద్యావేత్తలు ఉంటే కుటుంబం, గ్రామం, సమాజం అభివృద్ధి బాటలో ముందుకెళుతుందని తెలిపారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు జీవితంలో ఉన్నత ఆశయాలను వారి కుటుంబ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుకునే లక్ష్యంతో ముందుకెళ్లాలని అన్నారు. వసతి గృహాలలో ఉండే విద్యార్థులు అనేక విజయాలను సాధిస్తూ ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను చేదించాలని మంత్రి సీతక్క , స్థానిక మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పొరిక బలరాం నాయక్ మేము వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించామని విద్యార్థులకు గుర్తు చేశారు. వసతి గృహాలలో ఉండి విద్యను అభ్యసించే వారికి ఎన్నో అపోహలు ఉంటాయని కేవలం పేదవారు మాత్రమే వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసిస్తారు కావచ్చు అని ఒక అనుమానంతో ఉంటారని కానీ నిజానికి వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించే విద్యార్థులకు ఎన్నో విషయాలు అర్థం చేసుకునే స్థాయి ఉంటుందని దాదాపు 500 మంది విద్యార్థులతో కలిసి ఉండటం వారితో వారి కుటుంబ పరిస్థితులను వారి యొక్క గ్రామాల పరిస్థితిలను చర్చించుకోవడం పట్ల సమాజంపై అవగాహన కూడా పెరుగుతుందని ప్రతి విద్యార్థి దశలో వసతి గృహంలో ఉన్న రోజులు మరుపురాని రోజులుగా ఉంటాయని పేర్కొన్నారు.పెరిగిన డైట్ చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లకు, హాస్టల్ సిబ్బందికి ఉందని గుర్తు చేసారు.మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్.మాట్లాడుతూ తాను కూడా వసతి గృహాలలో ఉంటూవిద్యనుఅభ్యసించానని, వసతి గృహాలలో ఉండే సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవిత ఆశయాలను నెరవేర్చుకోవడం కోసం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. స్థానిక మంత్రి ధనసరి అనసూయ సీతక్క అసెంబ్లీ సమావేశాలలో విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని మెస్ చార్జీలను కాస్మోటిక్ చార్జీలను పెంచాలని మాట్లాడడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల వారి యొక్క విద్య సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని చార్జీలను పెంచడం జరిగిందని తెలిపారు.వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించే విద్యార్థులు జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని , వసతి గృహాలలో ఉండే విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత లక్ష్యాలను కూడా సాధిస్తున్నారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందుకెళ్లాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థినీలు స్నానం చేయడానికి వేడి నీటి సౌకర్యం లేదని మంత్రి,



ఎంపీ దృష్టి కి తీసుకెళ్లగా త్వరలో జిల్లా లోని వసతి గృహాల్లో వేడి నీటి సరఫరా చేయడం కొరకు సోలార్ వాటర్ సిస్టమ్ ను ఏర్పాటు చేయడానికి ఎం పి, ఎం ఎల్ ఏ నిధుల ద్వారా సమకూరుస్తమని మంత్రి, ఎం పి విద్యార్థినీ లకు హామీ ఇచ్చారు.విద్యార్థినులతో కలసి మంత్రి, ఎంపి, కలక్టర్ మధ్యహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ప్రిన్సిపాల్ నర్మదా, తహసిల్దార్ విజయ భాస్కర్, ఎం పి డి ఓ రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం మాలల మహా పాదయాత్ర, ర్యాలీ

**- తెలంగాణ రాష్ట్ర మాలల అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- ఆదివారం రోజునగూడూరు మండల కేంద్రంలో, స్థానిక తహసిల్దారు కార్యాలయం నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు, జాతీయ రహదారిపై ర్యాలీగా బస్టాండ్ సమీపం లోని చౌరస్తా వరకు కొనసాగింది. మాలల మహాపాదయాత్రకు తరలివచ్చిన మాలల మహానాడు నాయకులను, గూడూరు మండల మాల మహానాడు నాయకులు పుష్పాలతో, వారిపై వెదజల్లుతూ ఘనంగా మద్దతిస్తూ, స్వాగతించారు. తదానంతరం మాలల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ, ఎస్సీ కులాల వర్గీకరణ వద్దు,కలిసి ఉంటేనే ముద్దు అనే నినాదంతోనే ఈ పాదయాత్రను, భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు. 38 రోజులు వెయ్యి కిలోమీటర్లు 16 జిల్లాలు 35 నియోజకవర్గాలు, గత నెల అక్టోబర్ 25, 2024 నుండి డిసెంబరు 1, 2024 వరకు, పాదయాత్ర ముగుస్తుందని అన్నారు. రాజకీయ పార్టీ నాయకుల కనుసన్నల్లలో, ఎమ్మార్పీఎస్ ముసుగు లో మందకృష్ణ మాదిగ ఒక పథకం ప్రకారం, వారి స్వలాభం కోసం ఎస్సీ కులాలలో కుమ్ములాటలకు తెర తీశారని ఎద్దేవ చేశారు. ఆగస్టు ఒకటి 2024 ప్రజాస్వామ్యానికి చీకటి రోజు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఏడుగురు జడ్జీల ధర్మాసనం 6-1 మెజారిటీతో, ఎస్సీ/ ఎస్టీ వర్గీకరణ రాష్ట్రాల పరిధిలో చేసుకోవచ్చని ఇచ్చిన, గైడెన్స్ తో అంబేద్కర్ ఆశయాలపై ఒక గొడ్డలుపెట్టుగా మారింది. రాజ్యాంగ మౌలిక సూత్రాలను దెబ్బకొట్టేలా న్యాయవ్యవస్థలు కూడా రాజకీయ



ప్రభావితం కావడం దురదృష్టకరం. మనువాద వారసులు దళితుల్ని విభజించి వారిని రాజ్యాధికారం నుండి దూరం చేయడం వల్ల అగ్ర కులాల ఆధిపత్యాన్ని కొనసాగించవచ్చునని, దళితుల్ని కేవలం ఓటు బ్యాంకుగా చూసే కుట్రలకు తెరలేపారు. ఈ రాష్ట్రం లో మాలల జనాభా తక్కువ అని ఒక అసంబద్ధ, అశాస్త్రీయమైన లెక్కలు చూపిస్తూ రాజకీయ పార్టీలను, ప్రభుత్వాలను బ్లాక్ మెయిల్ చేస్తూ ఒక వర్గం పనికట్టుకొని సమాజాన్ని తప్పుదారి పట్టిస్తుంది. నిజానికి ఇప్పటివరకు మాల అనుబంధ కులాల జనాభాను వదిలి కేవలం మాలల జనాభాను తక్కువగా చూపించి ప్రచారం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణలో మాలల జనాభా ఎంత? మాదిగల జనాభా ఎంత? వాటి ఉపకులాల అనుబంధ కులాల జనాభా ఎంత? వారి



స్థితిగతులు ఏంటి? అని జాతీయ మాల మహానాడు ప్రశ్నిస్తుంది. కలిసికట్టుగా ఉన్న ఎస్సీలను విడదీసి, రాజకీయంగా అనగదొక్కాలనే కుట్రలో భాగమే ఈ ఎస్సీకరణ వర్గీకరణ అని మాలల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు మానుకోవాలని, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం, ఈ మాలల మహా పాదయాత్రను కొనసాగిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. ఎస్సీలంతా ఒక తాటిపైకి వచ్చి, కలిసికట్టుగా ఉండటానికి మూకుమ్మడిగా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పాదయాత్రలో మాల మహానాడు రాష్ట్ర, జిల్లాల, మండలాల, గ్రామాల నాయకులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమతో స్వయం ఉపాధి



గంగాధర: ఎంఏ, బీఈడీ, ఎల్ఎల్‌బీ చదివి ఉద్యోగం రాకపోయినా నిరుత్సాహపడలేదు. స్వయం ఉపాధి రంగం వైపు వెళ్లాలనుకున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే అయినా స్నేహితులతో కలిసి పాడి గేదెల పెంపకం చేపట్టారు. వినియోగదారులకు స్వచ్ఛమైన పాలు పోస్తూ ఆదాయం ఆర్జిస్తున్నారు గంగాధర మండలం కురిక్యాలకు చెందిన గుండారపుమహేష్ ఆయన స్నేహితులు మల్లికార్జున్, మధు. రెండేళ్ల కిందట పశువుల పెంపకం చేపట్టాలని మహేష్ నిర్ణయించుకున్నారు. ఆయన ఆలోచనను స్నేహితులు మల్లికార్జున్, మధుతో పంచుకుంటే వారు పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చారు. రూ.12.40 లక్షలు వెచ్చించి హరియాణాలో 12 గేదెలు కొనుగోలు చేశారు. మరో రూ.18 లక్షలు ప్రత్యేక షెడ్డు, చాపింగ్ కట్టర్ యంత్రం, దాణాకు వెచ్చించారు. మహేష్ రెండెకరాల్లో పశుగ్రాసం పెంచుతున్నారు. పశుగ్రాసాన్ని తరలించేందుకు ప్రత్యేకంగా ఆటో కొనుగోలు చేశారు. తవుడు, మొక్కజొన్న, పత్తి చెక్క, పెసర, కంది, శనగ, కొబ్బరి చెక్క వంటి దాణాకు నెలకు రూ.60 వేలు ఖర్చు చేస్తున్నారు. కూలీలకు, పాడి గేదెల మందులకు, పాల రవాణా, విద్యుత్తు బిల్లులు, ఇతర ఖర్చులకు మొత్తం రూ.1.20 లక్షలు వెచ్చిస్తున్నారు. 12 గేదెల్లో ప్రస్తుతం ఏడు పాలు ఇస్తున్నాయి. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో 80 లీటర్ల పాలు ఇస్తుండగా.. అరలీటర్, లీటర్ చొప్పున ఇక్కడే ప్యాకింగ్ చేసి కరీంనగర్ డాక్టర్స్ కాలనీ, బ్యాంకు కాలనీల్లో విక్రయిస్తున్నారు. లీటర్‌కు రూ.90 చొప్పున రోజుకు రూ.7,200 ఆదాయం సమకూరుతోంది. నెలకు రూ.2.16 లక్షల ఆదాయం వస్తుండగా ఖర్చులు రూ.1.20 లక్షలు పోగా నెలనెలా రూ.96 వేలు మిగులుతున్నాయి. రెండేళ్లలో సుమారు రూ.23 లక్షల ఆదాయం వచ్చింది. మరో ఏడాదితో పెట్టుబడి డబ్బులు వచ్చేస్తాయి. తర్వాత వచ్చేదంతా లాభమే. పాలు విక్రయిస్తూ రోజువారీ ఆదాయం పొందుతున్నాం. గేదెల ద్వారా వచ్చిన మగ దూడలు, పశువుల పేడ అమ్మకంతోనూ అదనపు ఆదాయం సమకూరుతోంది. మా యూనిట్‌ను చూసిన అధికారులు పీఎంఈజీపీ (ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం) కింద రూ.10 లక్షల రుణం మంజూరు చేస్తామన్నారు.

# నూతన వధూవరులకు మంత్రి పొంగులేటి ఆశీర్వాదం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 3): ఖమ్మం నగరంలోని ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన యరకల రామయ్య ద్వితీయ కుమారుని వివాహానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.

# భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం- మంత్రి ఉత్తమ్

హుజూర్ నగర్ రూరల్/ గరిడేపల్లి/. నవంబర్ 3( తెలంగాణ పత్రిక):భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం మన గడ్డిపల్లి గ్రామంలో నిర్మిస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉందని అందుకు సహకరించిన మంత్రి బట్టి విక్రమార్క కి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలియజేశారు .ఆదివారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో సుమారు 200 కోట్లతో నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ ల్ స్కూలు శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు .సుమారు 2500 మంది విద్యార్థులతో భారతదేశం లో ఎక్కడ లేని విధంగా నాలుగో తరగతి నుండి 12వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం లో విద్యాబోధనచేయటమే ఈ స్కూలు యొక్క ఉద్దేశం అని తెలియజేశారు..10 ఏళ్ల పాలనలో టిఆర్ఎస్నేతలు సంక్షేమ విద్యార్థుల మెస్ చార్జీలకుఒక్కరూపాయిపెంచలేదు. భట్టి.బడుగు బలహీనవర్గాల కోసమే కోరి కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నాంమని,పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం ఎస్ఎల్బీసీ సొరంగంలో ఒక్క కిలోమీటర్లు తవ్వలేదు.. 20 నెలల్లో ఎస్ఎల్బీసీ స్వరంగం ప్రాజెక్టు పూర్తి చేస్తామని,భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. ఈసందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ..మన విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ లో వసతులుకల్పిస్తున్నామని,గత ప్రభుత్వం గత ఏడాది రెసిడెన్షియల్ పాఠశాలలకు 70 కోట్లు కేటాయించింది.. కానీ మా ప్రభుత్వం ఒకే ఏడాది 5 వేల కోట్లు కేటాయించి నిరుపేద పిల్లలపై మాకు ఉన్న చిత్తశుద్ధిని చాటామని,ప్రగతిశీల భావాలతో ముందుకు పోవాలి, అద్భుతమైన తెలంగాణ ను ఆవిష్కరించుకోవాలని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు యావత్ మంత్రిమండలి రోజుకు 18 గంటల పాటు పనిచేస్తున్నామని,








# విద్యుత్ వినియోగంపై రైతులకు అవగాహన



నస్పూర్, నవంబర్ 3, తెలంగాణ పత్రిక: సీతారాం పల్లి గ్రామంలో పొలము బాట కార్యక్రమం ద్వారా విద్యుత్ వినియోగంపై ఆదివారం అవగాహన కల్పించారు. నాణ్యత కలిగిన విద్యుత్ మోటర్లు, స్టార్టర్లు వినియోగించాలని కోరారు. పొలం వద్ద వ్యవసాయ పంపు చెట్లకు విద్యుత్ వినియోగం వాడకంపై సలహాలు, సూచనలు ఇచ్చారు. పొలాలలో, వీధుల్లో ఎక్కడైనా విద్యుత్తు తీగలు వేలాడిన, విద్యుత్ స్తంభాలు వంగి పోయిన సమాచారం ఇవ్వాలని అన్నారు. రైతులు ట్రాన్స్ఫార్మర్ వద్ద ఫీజులు వేయడం కానీ, తీయడం కానీ చేయవద్దని విద్యుత్ సిబ్బంది చేత పనులు చేయించుకోవాలని అన్నారు. ఆటోమేటిక్ విద్యుత్ స్టార్టర్లు వాడవద్దని విద్యుత్ శాఖ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, ఫోర్ మెన్ తేజావత్ పాపాలాల్, లైన్ మెన్ వెంకటస్వామి, రైతులు బోలిచెట్టి బాపన్న, దెబ్బడి నాగయ్య, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గింజ ను కొంటాం రైతన్న ను ఆదుకుంటాం

**-రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారులు పోచారం**

**-బాన్సువాడ ఆర్ సి నవంబర్ 03 తెలంగాణ పత్రిక**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం రాష్ట్రం లో ఎక్కడ లేనివిధంగా రైస్ మిల్లలోర్లను ఒప్పించి ప్రతి గింజను కొంటు న్నామని బాన్సువాడ వ్యవసాయ శాఖ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోని బాన్సువాడ,నాగారం,కిష్టపూర్,దేశాయ్ పెట్ గ్రామాల్లో వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గం లోని రైస్ మిల్లుల యజమానులతో మాట్లాడి ధాన్యం తీసుకునేల్ ఒప్పించడం జరిగిందని అన్నారు.తెలంగాణ లోనే అత్యధిక దిగుబడి సాధించే బాన్సువాడ రైతులకు ఇబ్బంది కలగకుండా రైస్ మిల్లర్ల యజమానులు ధాన్యం తీసుకుంటామని ఒప్పుకున్న వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని,అధికారులు అందరూ అందుబాటులో ఉంటూ రైతుల ధాన్యం రైస్ మిల్లులకు తరలించేలా చూడాలని అన్నారు. ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ రైతుల సమస్యలు తెలిసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో బాన్సువాడ నియోజకవర్గం లో రాష్ట్రం లో ఎక్కడ లేకపోయినా ఇక్కడ రైస్ మిల్లర్ల ను ఒప్పించి ధాన్యం కొనుగోలు ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ సొసైటీ చైర్మన్ ఎరవల కృష్ణారెడ్డి, నాయకులు చిన్న వెంకన్న ,మోహన్ నాయక్, నార్ల ఉదయ్ కుమార్,రాచప్ప,తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్ మినీ శిల్పారామం లో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 3( తెలంగాణ పత్రిక )ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం అడప భరణి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, శివ కౌతం, రామాయణం, రామదాసు కీర్తన, పుష్పాంజలి, నమశ్శివాయతేయ్, ఇందరికి భయము ఇచ్చు చేయి, జతిస్వరం, శృంగారలహరి, సాధించెనే, జయజయ రామనాథ మొదలైన అంశాలను ధృవీక, రచన,కీర్తన, నిహారిక, నందిని, శిరీష, ఆదృతి, వేదశ్రీ, లావణ్య, హాసిని మనోజ్ఞ, జ్యోతి , హృదయ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ఆదిభట్ల మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలకు అడ్డేది..?

**-ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు**

**- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్ నిద్రమత్తులో అధికారులు**




ఆదిభట్ల నవంబర్ 03 (తెలంగాణ పత్రిక):–అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీలలో ఆదిభట్ల మున్సిపాలిటీ మొట్టమొదటి స్థానంలో ఉండగా,ఇక్కడ ఇటీవల భారీగా అక్రమ కట్టడాలు చేపట్టడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రాతో హడలెత్తిస్తూ అక్రమ నిర్మాణాలను సైతం కూల్చి వేస్తుంటే మరోవైపు ఆదిభట్ల టిసిఎస్ సమీపము నుండి బొంగ్లూర్,మంగళ్పల్లి,మంగళ్పల్లి ప్రధాన రహదారుల వెంట పుట్టగొడుగుల అక్రమ షెడ్లు,కంటైనర్లతో నిర్మాణాలు చేస్తూ అక్రమార్కులు మున్సిపాలిటీకి వొచ్చే ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.అక్రమార్కులకు అడ్డుకట్ట వేసే వారే లేకుండా పోయారు.ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.అక్రమ కట్టడాలకు చర్యలు ఎక్కడ అని స్థానికులు హెచ్చరిస్తున్నారు.అక్రమార్కులు నిబంధనలను గాలికి వదిలేసి కొంతమంది బడా నాయకుల అండదండలు ఉండడంతో పనులు కానిచేస్తున్నారు.దీనితో మున్సిపాలిటీ ఆదాయానికి భారీ గండి పడుతుంది.అక్రమ నిర్మాణాలు నిర్మిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని చాలా సందర్భాలలో అధికారులు చెప్పిన వారిలో కదలిక కనిపించడం లేదు.రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లోన్కె మామూళ్లకు అలవాటు పడి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.విధులను ఆచరించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని,అధికారులకు ఫిర్యాదులు చేస్తే నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం తప్ప అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకున్న పాపాన పోకపోగా అటువైపు కన్నెత్తి చూడటం కూడా లేదని స్థానికులు చెబుతున్నారు.ఇలా అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే,స్థానికులు మున్సిపాలిటీలో 60 గజాల్లో ఇల్లు నిర్మిస్తుంటే అప్పటికప్పుడే అనుమతులు కావాలని కూల్చివేసే అధికారులు,యదేచ్ఛగా ప్రధాన రహదారి వెంట ఇలాంటి అక్రమాలు జరుగుతున్నా,సమాచారం ఉన్న అటుగా వెళ్లకుండా చూసి చూడనట్టు వదిలేస్తూ పూర్తిగా నిర్మాణాలు జరిగాక జరిమానా విధిస్తామంటూ సాకులు చెబుతున్నారు.ఇంతకీ ఆదిభట్ల మున్సిపాలిటీలో టిపిఓ ఉన్నట్టా,లేనట్టా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.బొంగులూరు,మంగళపల్లిలో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్టు సమాచారం అడిగిన అధికారులు సైతం అటుగా వెళ్లకుండా చూసి చూడనట్టు చూస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.వీటిలో ఎంత నిజం ఉందో అధికారులు తేల్చాలి.ఆదిభట్ల మున్సిపాలిటీ కమిషనర్ ని వివరణ కోసం చరవాని లో సంప్రదించగా ఆయన స్పందించడం లేదు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు చేయబడుతున్న నిర్మాణదారులపై,అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# గంజాయి సరఫరా చేస్తున్న ముగ్గురు నిందితులను ఆదివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాం

తెలంగాణ దినపత్రిక నవంబర్ 3 జగిత్యాల జిల్లా ప్రతినిధిజగిత్యాల పట్టణ సిఐ వేణు గోపాల్ తెలిపారు..గంజాయి తరలిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు... రాజీవ్ బైపాస్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ చేసి స్కూటీపై గంజాయి తరలిస్తున్న ..రూరల్ మండలం బాలపెల్లికి చెందిన జక్కుల మధు, పెగడపల్లి మండలం వెంగళయపేటకు చెందిన రాచర్ల వంశీ, పాలకుర్తి మండలం కుక్కల గూడూరుకు చెందిన నలిమేల వినోద్ లను పట్టుకున్నామన్నారు. ..వీరిలో రాచర్ల వంశీ మీద గతం లో రెండు గంజాయి కేసులు...నల్లమల వినోద్ మీద గతంలో ఏడు కేసులు వివిధ పోలీస్ స్టేషన్లో నమోదయ్యాయన్నారు...






# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట నవంబర్ 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల రాజేశ్వరి- మనోహర్ గార్ల దంపతుల పుత్రిక చిన్నారి శ్రేష్ఠ నూతన వస్త్రఅలంకరణ కార్యక్రమం నర్సంపేట పట్టణంలోని సత్యం ఫంక్షన్ హాల్ లో జరగగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిన్నారి శ్రేష్ఠ ను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, సీనియర్ నాయకులు గంధం నరేందర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత రంజిత్, యూత్ కాంగ్రెస్ నాయకులు మైదం రాకేష్, నర్సంపేట పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గద్ద అఖిల్, మచ్చకంటి మనోజ్ కుమార్, సంగెపు సాయితేజ, తదితరులు పాల్గొన్నారు..

# బాధిత కుటుంబాలను పరామర్శించిన హరీష్ రావు

నంగునూరు, నవంబర్ 3 (తెలంగాణ పత్రిక):ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దర్గపల్లి గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు మహేందర్ రెడ్డి కుటుంబాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు పరామర్శించారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని మనో ధైర్యాన్ని ఇచ్చారు. నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త కొంకటి లింగం తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్నిపరామర్శించారు.ఇదే గ్రామంలో పార్టీ కార్యకర్త గంధం తిరుమల్ రెడ్డి నాన్నమ్మ మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, దువ్వల మల్లయ్య, అనగోని లింగం గౌడ్, కోల రమేశ్ గౌడ్, కత్తుల ఛత్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సౌడాలమ్మ దేవాలయం కు భూమి పూజ..

గంభీరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 03: రాజన్న సిరిసిల్ల జిల్లా గమరూపేట మండలంలోని సముద్ర లింగాపూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ సౌడాలమ్మ దేవాలయానికి భూమిపూజ చేసి ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు ఎక్కలదేవి మహేష్ యాదవ్, మాజీ సెస్ డైరెక్టర్ దేవేందర్ యాదవ్, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, కో ఆపరేటివ్ డైరెక్టర్ రామాంజనేయులు, కిషన్ గౌడ్, అంజయ్య యాదవ్, కుంటయ్య యాదవ్,మల్లేశం,మానుక రాములు యాదవ్, ఎల్లం యాదవ్, తిరుపతి యాదవ్, కిషన్ యాదవ్, అనిల్ యాదవ్, మధు యాదవ్, భూమయ్య యాదవ్ యాదవ సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# భాస్కర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



పాలకుర్తి,నవంబర్03 (తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండలం,ఈరవెన్ను గ్రామానికి చెందిన గోరంతల భాస్కర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా భాస్కర్ అన్న ఎల్లస్వామి బాల్యమిత్రులు ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి భాస్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఆర్థిక సాయం అందజేసిన వారు చంద నరేష్,యాదగిరి,అనుముల రమేశ్,యాకస్వామి,సత్యనారాయణ,బిర్రు సతీష్, ముస్కు సంపత్,పొన్నాల రాజు, జక్కుల సారంగం, గొనే బాబు, చిడిమిల్ల కర్నాకర్,పాశం యాకుబ్,గాదరి దాసు, దుస్స శ్రీనివాస్,తదితరులు.

# డబ్బులు రావడం లేదని వంతెన పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్

### -ఇబ్బందుల్లో అడవి పదిర గ్రామస్తులు



వీర్నపల్లి, తెలంగాణ పత్రిక నవంబర్ 03: రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం అడవి పదిర గ్రామంలో నిలిచిపోయిన వంతెన నిర్మాణ పనులు మొదలు పెట్టి పూర్తిచేయాలని %వాఖీ×% జిల్లా ఉపాధ్యక్షుడు జాలపెల్లి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో అడవి పదిర గ్రామ బస్టాండ్ ఆవరణంలో ఒక్క రోజు "దీక్ష" నిర్వహించారు.ఉదయం 9:30 నిముషాలకు ప్రారంభించి సాయంత్రం 4 గంటలకు విరమించారు. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ అడవి పదిర గ్రామంలో గత ప్రభుత్వంలో వంతెన మంజూరు కావడం జరిగింది దానిని కొన్ని నెలల క్రితం పనులు ప్రారంభించి మధ్యలో నిలిపివేయడం జరిగింది. మధ్యలో నీలిపివేయడానికి కారణం ఏంటని కాంట్రాక్టర్ ని అడగగా దానికి సంబందించిన బిల్లు రాలేదని చెప్పడం జరుగుతుంది వంతెన పూర్తి కాకపోవడంతో గ్రామంలోని ప్రజలు, రైతులు, విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నా పరిస్థితిఉందని ప్రయాణాలు చేయాలి అంటే లాల్సింగ్ తాండా మీదుగా 3 కిలోమీటర్లు నడిచి ప్రయాణాలు చేస్తున్నారని, రైతులు వరి కోసి వడ్లు ఆరాబేట్టి కుప్పలు చేశారు కానీ వడ్లు మిల్లుకు వెళ్ళాలి అంటే గ్రామంలోకి దారి లేక లారీలు రాలేని పరిస్థితి ఉందన్నారు. కనీసం వంతెన ప్రక్కన డైవర్షన్ రోడ్డు కూడా లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రస్తుతం డైవర్శన్ రోడ్డు నిర్మించి వడ్లు రైస్ మిల్ కు వెళ్ళేలా చేసి రైతులు ఇబ్బందులు పడకుండా చూసి నిలిచిపోయిన వంతెన నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించని యెడల ఉద్యమం ఉద్రిక్తం చేస్తామని హేచ్చరించ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు మల్లయ్య,రవి, రాజం, శంకర్, ఆంజనేయులు,రామచంద్రం,యువకులు సుధార్శన్,బాలకిషన్, నరేష్, క్రాంతి, విష్ణు,మనోభిషేక్,కార్తిక్, రాభిన్సన్, హారోన్ తదితరులు పాల్గన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచిన వాగ్దానాలు అమలు చేయాలి.

### - పాలడుగు నాగార్జున సిపిఎమ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిమాండ్.



తెలంగాణ పత్రిక నల్గొండ నవంబర్ 3 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. ఆదివారం రోజున సిపిఎం నల్గొండ మండలం కమిటీ సమావేశం దొండ కృష్ణారెడ్డి అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవనంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వం 6 గ్యారంటీలు ఇచ్చి అమలు చేయడంలో విఫలము చెందుతుందని అన్నారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్క వాగ్దానం పూర్తిస్థాయిలో అమలు చేయని పరిస్థితి నెలకొన్నదని తెలియజేశారు. కనీసం రేషన్ కార్డులు పెన్షన్లు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూలే పరిస్థితి ఉందని అన్నారెడ్డి గూడెం అప్పాజీపేటలో వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన వాగ్దానాలైనా ప్రతి మహిళకి 2500 రూపాయలు ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తిచేసి నల్గొండ మండలంలో పిల్ల కాలువల ద్వారా ప్రతి ఎకరానికి నీరు అందించాలని డిమాండ్ చేశారు. చందనపల్లి గ్రామానికి దగ్గరలా ఏర్పాటుచేసిన చెత్త డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించాలని కోరారు. ఎన్నికలలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి తొలగిస్తామని వాగ్దానం చేశారని, కానీ నేటికీ అమలుకు నోచుకోవడం లేదని తెలియజేశారు. దీనివలన రామారం చందనపల్లి పానగల్లు సూరారం రామారం గ్రామాల ప్రజలు అనారోగ్యాలకు గురైన పరిస్థితి ఉందన్నారు. కుక్కలు, దోమలతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రాలు ప్రారంభించారు కానీ గింజ ఒడ్లు కొనే పరిస్థితి లేదన్నారు. వెంటనే కొనుగోలు ప్రారంభించాలని తెలియజేశారు. మండలంలో లింకు రోడ్లను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ సిపిఎం మండల కార్యదర్శి నలుపరాజు సైదులు మండల కమిటీ సభ్యులు దొండ కృష్ణారెడ్డి, కొండ వెంకన్న, పోలే సత్యనారాయణ, లింగస్వామి, కోట్ల అశోక రెడ్డి,బొల్లు రవీందరు, మానుపాటి ఎల్లయ్య, కుడతల భూపాలు, కండే యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కళా ఉత్సవ్ పోటీలో"పవన్"కు ప్రశంస..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 3: రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కళా ఉత్సవ్ రాష్ట్రస్థాయి పోటీలలో మండలంలోని మునిగలవీడు జడ్పిహెచ్ఎస్ స్టూడెంట్ కళాకారుడు ఇసంపల్లి పవన్ ను ప్రశంసిస్తూ సర్టిఫికెట్ ప్రధానం చేశారు.ఇటీవల జిల్లా కేంద్రం మహబూబాబాద్ లో నిర్వహించిన పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి ఆయన రాష్ట్రస్థాయికి ఎంపికై డప్పు కళా ప్రదర్శనలో పాల్గొన్నాడు.ఈ సందర్భంగా పవన్ ఆదివారం మాట్లాడుతూ..తాను రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం, పోటీలో పాల్గొనడం,సర్టిఫికెట్ పొందడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పాడు.పాఠశాల ఉపాధ్యాయ బృందానికి,విద్యాశాఖకు కళాభివందన కృతజ్ఞతలు తెలిపాడు.

# కోతులతో ముగ్గురికి తీవ్ర గాయాలు



ఎల్లారెడ్డిపేట,తెలంగాణ పత్రిక నవంబర్ 03:రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని ఇటీవల కోతులతో బెడద తో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా పలుమార్లు కలెక్టర్ దృష్టికి తీసుకపోయినా ఫారెస్ట్ అధికారులు స్పందించకపోవడంతో ఎల్లారెడ్డిపేట మండలం వ్యాప్తంగా ప్రజలు కోతులతో ఇబ్బంది పడుతున్నారు మరియు కోతులు ఉన్నాయని ఫారెస్ట్ అధికారులను వేడుకున్నా గాని పట్టించుకోని అధికారులు గ్రామస్తులు కుల సంఘాలు కలిసి కోతులను ఫారెస్ట్ లో వదిలివేయాలని కలెక్టర్కు ఎన్నో మార్లు విన్నవించిన పట్టించుకోని మండల అధికారులు మరియు జిల్లా కలెక్టర్ ఫారెస్ట్ అధికారులు పట్టించకపోవడంతో గ్రామస్తులు కలిసి కోతులను ఫారెస్ట్ అధికారులు కోతుల అభ్యర్థి నుంచి మమ్ములను కాపాడాలంటూ గ్రామస్తులు వేడుకుంటున్నారు ఇకనైనా అధికారులు ఇప్పటికైనా ప్రజలపై దృష్టి పెట్టి ఈ సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

ఎలిగేడు, నవంబర్03, (తెలంగాణ పత్రిక):- పెద్దపెల్లి జిల్లా, ఎలిగేడు మండలం నర్సాపూర్ , నారాయణ పల్లి , ర్యాకల్ దేవ్ పల్లె, మరియు రాముల పల్లె, గ్రామాలల్లో ఐకేపి, సింగిల్ విండో ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూఎలాంటి వడ్ల కటింగ్ లు లేకుండా ధాన్యం కొనుగోలు చేపించే బాధ్యత తనది అన్నారు. ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. సన్నవడ్లు వేసుకోమని చెప్పి రైతులను దివాలా తీయించింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ఆయన విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని వివరించారు. అలాగే, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.5 వందల చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఎన్ని క్వింటాళ్ల సన్నవడ్లు అమ్మితే రైతులకు పరిమితి లేకుండా క్వింటాల్ కు రూ. 500 చొప్పున బోనస్ ఇవ్వడ జరుగుతుందన్నారు. నాణ్యమైన నిర్ణీత తేమతో కూడిన వడ్లను తీసుకువచ్చే బాధ్యత రైతులదని అన్నారు. సెంటర్లలో వడ్లను కాంట వేసిన అనంతరం రైతులు రసీదులు కొంది నిరంధిగా వెళ్లవచ్చని పేర్కొన్నారు. సెంటర్ల ఇన్చార్జిలు ఎలాంటి తేడాలు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది చేసేది లేదని స్పష్టం చేశారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ల పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు వల్ల గత సంవత్సర కాలంగా వడ్ల కటింగ్ లకు స్థానం లేకుండా చేశామని చెప్పారు. ప్రజల ఆశీర్వాదం తమకు ఉన్నంతకాలం ఇదే పద్ధతిని కొనసాగిస్తామని చెప్పారు. రైతులు యాసంగి పంటను అనురాధ కార్తె లో నార్లు వేసుకోవాలని రైతులకు సూచించారు అలా వేసుకోవడం ద్వారా మార్చి ఏప్రిల్ నెలలో వచ్చే అకాల వర్షాల వల్ల రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని రైతులకు విజ్ఞప్తి చేస్తూ డిసెంబర్ నెలలోనే నాట్లు వేసుకునే విధంగా నార్లు వసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ లు విజయ భాస్కర్ రెడ్డి , మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వరరావు , సంతోష్ రావు, బూర్ల సత్యనారాయణ, పరశురాములు గౌడ్, సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# మాలలు ఎవరు చెప్పినా వినరా ?




### - 59 కులాల ఆస్తి ఒక్కరికే కావాలంటే అది సమానత్వమా ?

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 3. తెలంగాణ పత్రికమాలలు ఎవరు చెప్పినా వినరా అని 59 కులాల ఆస్తిని ఒక మాలలే అనుభవించాలనేది ఎంతవరకు సమంజసం అని మందకృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇఎస్ఆర్ గార్డెన్లో మాదిగల ధర్మయుద్ధ మహాసభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మాలలు ఎవరు చెప్తే వింటారు, రాష్ట్రపతి చెప్పిన, ప్రధానమంత్రి, చివరికి సుప్రీంకోర్టు చెప్పిన వినడం లేదన్నారు. 59 కులాల ఆస్తి ఒకరే ఒకరికి కావాలంటే అది న్యాయమా, సమానత్వం 59 కులాలకు సమాన వాటా అందించాలని ఆనాటి అంబేద్కర్ కళా అని, ఆ కాలను మనం నిజం చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో ఏ నిర్ణయం తీసుకున్న ఆ నిర్ణయనికి కట్టుబడి ఉండాలని మాదిగలకు పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయకపోతే పెద్ద ఎత్తున దిగ్బంధాలు, ఉద్యమాలు ఉంటాయని మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి బట్ట వెంకట రాములు, ఎమ్మార్పీఎస్ మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు సత్తిగారి జిల్లా అధ్యక్షులు ప్రమోద్, పోశెట్టి, పురుషోత్తం, బాలరాజు, పద్మారావు, లావణ్య, బట్ట రమేష్, కొంగల భూమేష్, రాజ నరసయ్య, యాదయ్య టీచర్ తదితరులు పాల్గొన్నారు.

# గౌతమేశ్వరాలయం లో ఘనంగా నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన

### -హాజరైన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 03 (తెలంగాణ పత్రిక):– జిల్లా కేంద్రమైన మంచిర్యాల గోదావరి నది తీరంలోని గౌతమేశ్వరాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన నవగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు హాజరై నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దాతల సహాయ సహకారంతో ఆదివారం గణపతి పూజతో పూజా కార్యక్రమాలు ప్రారంభమై నవగ్రహ విగ్రహాలను వేధ మంత్రోచ్చారణతో పూల, జలాధివాసం నిర్వహించి అనంతరం హెూమ మంటప ప్రవేశం చేశారు. ఈ కార్యక్రమాలను నవగ్రహ విగ్రహ ప్రతిష్టాచార్యులు సీతారాం శర్మ, గడియారం బాలాజీ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా సోమవారం నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంతో పాటు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ఫౌండర్ శ్రీదేవి, పడకంటి శ్రీనివాస్, కేశెట్టి వంశీకృష్ణ, నకిరే కొమ్ముల రాజేంద్రప్రసాద్, సిరిపురం రాజేష్, ముక్త శ్రీనివాస్, కటకం హరీష్, మాదంశెట్టి సత్యనారాయణ, చిలువేరు వైకుంఠం, చిలువేరు శ్రీనివాస్, రాచర్ల చంద్రశేఖర్, పుల్లూరి బాలమోహన్, కొంకుముట్టి వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో నూతన ఎనర్జీ పాలసీ-రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క





తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 03:నల్గొండ జిల్లా దామరచర్ల మండలం, వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు,నీటిపారుదల ,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి యూనిట్ -1 సింక్రనైజేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గతంలో వై టి పి ఎస్ యూనిట్- 2 సింక్రనైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 2025 మే నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా పూర్తిస్థాయిలో 4 వేల మెగావాట్ల విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేస్తామని తెలిపారు.త్వరలోనే తెలంగాణ రాష్ట్ర నూతన ఎనర్జీ పాలసీని ప్రవేశపెట్టబోతున్నామని, ఇందుకుగాను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్తు నిష్ణాతులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలందరి ప్రజాభిప్రాయ సేకరణ తీసుకొని, అసెంబ్లీలో చర్చించిన తర్వాత అందరి అభిప్రాయాలతో నూతన ఎనర్జీ పాలసిని ప్రకటించనున్నట్లు ఆయన వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ఉత్పాదనను చేపడుతున్నామని, 2028 -29 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 22,488 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ ఉండవచ్చని అంచనాలు రూపొందించడం జరిగిందని, ఇది 2034- 35 నాటికి 31,809 మెగావాట్ల డిమాండ్ కు పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా వేసినట్లు తెలిపారు. డిమాండ్ కనుగుణంగా విద్యుత్తు ఉత్పాదన పెంచుతూ తెలంగాణ రాష్ట్రం ముందుకు వెళుతున్నదని ,రాష్ట్ర పురోభివృద్ధిని, వ్యవసాయ ,పరిశ్రమ, గృహ అవసరాలను అన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఏ రంగంలో విద్యుత్ సమస్య రాకుండా పూర్తిస్థాయిలో విద్యుత్తు అందించే విధంగా ప్రణాళికల తో ముందుకు పోతున్నట్లు ఆయన చెప్పారు. పరిశ్రమలు ,ఇతర అవసరాలకు విద్యుత్తు లేదు అని అనిపించుకోకుండా అన్ని అవసరాలు తీర్చేలా పూర్తిస్థాయిలో నాణ్యమైన విద్యుత్ అందిస్తామని ఆయన వెల్లడించారు.మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీని రాష్ట్రంలో ప్రవేశపెట్టనున్నామని, ఇందుకు తగ్గట్టుగా విద్యుత్తు ఉత్పాదన చేపట్టి రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచుతామని తెలిపారు. ఇందులో భాగంగా సాంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారా 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు .ప్రపంచంలోని బహుళ జాతి కంపెనీలు తెలంగాణ రాష్ట్రానికి వచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో పాటు, మార్కెటింగ్, ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకుని వారు ఆశించిన గ్రీన్ పవర్ ను అందించేందుకు, ఆ విధమైన విద్యుత్ ఉత్పాదనకు చర్యలు తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. థర్మల్, సోలార్, హైడ్రో, పంప్ ఎనర్జీ వంటి రకరకాల విద్యుత్ ఉత్పాదన చేపట్టనున్నామని, భవిష్యత్తులో తెలంగాణ విద్యుత్ రంగం దేశానికి ఆదర్శంగా ఉండబోతున్నదని చెప్పారు.అంతకుముందు ఉప ముఖ్యమంత్రి, మంత్రులు దామరచర్ల వద్ద యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కు బొగ్గు అందించే ర్యాకుల రైల్వే వ్యాగన్ ను ప్రారంభించారు.రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు వై టి పి ఎస్ చైర్మన్ సందీప్ కుమార్ సుల్తానియా, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కే.జయవీర్ రెడ్డి ,వైటీపీఎస్ టెక్నికల్ డైరెక్టర్ అజయ్, ప్రాజెక్ట్ డైరెక్టర్ సచ్చిదానంద, చీఫ్ ఇంజనీర్ సమ్మయ్య, టి పి సి సి ఈ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కు సన్మానం



### - ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు

నస్పూర్, నవంబర్ 3, తెలంగాణ పత్రిక: మంచిర్యాల నియోజకవర్గం లోని నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బంగ్లా ఏరియాలో ఆదివారం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని శాలువాతో సన్మానించిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.

# ట్రైకారు పెండింగ్ నిధులను తక్షణమే విడుదల చేయాలి..

### <u>నిధులదుర్వినియోగానికిగిరిజనఎమ్మెల్యేలచే తగానితనమేకారణం..పూనెంసాయి..</u>

### <u>-ప్రభుత్వానికి బానిసలుగా మారిన గిరిజన ప్రజా ప్రతినిధులు..</u>

### <u>-గిరిజనుల ఆగ్రహానికి గురికాక తప్పదు అంటూ హెచ్చరిక..</u>

వెంకటాపురం,( తెలంగాణ పత్రిక ) నవంబర్ 3 రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.265 కోట్లట్రైకార్ నిధులను వెంటనే విడుదల చేయాలని గోండ్వానసంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంకటాపురం ప్రభుత్వ విశ్రాంతి భవనం లో ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో సాయి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో రూ.265 కోట్ల రూపాయలు 32,122 మంది లబ్ధిదారులకు గిరిజన కార్పొరేషన్ ట్రైకార్ నిధులు పెండింగ్‌లో ఉన్నాయని బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల గిరిజనులు ప్రభుత్వం తరపున వచ్చే బ్యాంకు రుణాలకు నాలుగేళ్లు దూరమయ్యారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ఉప ప్రణాళిక ద్వారా కేటాయించే వేల కోట్ల రూపాయలు తెలంగాణ షెడ్యూల్ తెగల ఆర్థిక సహాయ సహకార సంస్థ (ట్రైకారు ) ద్వారా గిరిజనుల ఆర్థిక అభివృద్ధి కి వివిధ రూపాల్లో సబ్సిడీ రూపంలో అందించే వారు అని అన్నారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం 2019 నుండీ 2023 వరకు దరఖాస్తు చేసుకున్న గిరిజనులకు ఇవ్వలేదన్నారు. న్యాయ బద్దంగా గిరిజనులకు దక్కాల్సిన వేల కోట్ల రూపాయల ట్రైకారు నిధులను నేటి, గత పాలకులు ప్రక్క త్రోవ పట్టించినట్లు ఆయన ఆరోపించారు. ట్రైకారు నిధులన్నీ ప్రక్క త్రోవ పట్టిస్తు ఉంటే గిరిజన ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడకుండా నిద్ర పోతున్నారా అని మండిపడ్డారు. గిరిజన నిధులు ప్రక్కత్రోవ పడుతూ ఉంటే గిరిజన ప్రజాప్రతినిధులు ఏమి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వచ్చి ఏడాది అయినా ట్రైకారు నిధుల గురించి గిరిజన మినిష్టర్ ఎందుకు మాట్లాడడం లేదో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. దళిత బంధు ద్వారా దళితులకు రెండు పర్యాయాయాలు కొంతమరకు పది లక్షల చొప్పున ఇచ్చారని అన్నారు. కానీ



గిరిజనులకు మాత్రం గత నాలుగేళ్లుగా ట్రైకారు నిధులు ఇవ్వకుండా మోసం చేసినట్లు తెలిపారు. ఒక్కో గిరిజనుడికి పది లక్షలు ఇవ్వమని గిరిజనులు అడగలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చి ఏడాది గడిసిన ట్రైకారు ఊసే లేదన్నారు. గత ప్రభుత్వం చేసిన మోసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూ ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. పెండింగ్ ట్రైకారు నిధులు మంజూరు విషయం పైన ట్రైకారు చైర్మన్ మాట్లాడకుండా నిద్ర పోతున్నారా అని విమర్శించారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ ట్రైకారు నిధులతో పాటు, ఈ ఏడాది ట్రైకారు నిధులు కూడా విడుదల చేయాలనీ లేకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సూర్యం, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత.. నిజాయితీ కలిగిన కార్యకర్తను కోల్పోయాం సుజాత మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



### -తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి!

(తెలంగాణ పత్రిక ఖమ్మం జిల్లా అక్టోబర్ 3 ):– నిబద్ధత నిజాయితీ కలిగిన చురుకైన కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని సుజాత మృతి తమ పార్టీకి తీరని లోటని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని వైయస్సార్ నగర్ కాలనీకి చెందిన చింతల సుజాత శనివారం ఉదయం అదే ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందింది. మృతి విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో చురుగ్గా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయంలో కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఆమె మృతి తనను కలచి వేసిందని పేర్కొన్నారు. సుజాత ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నట్లు పేర్కొన్నారు.మృతదేహాన్ని నివాళులు అర్పించిన దయాకర్ రెడ్డి.సుజాత మృతి విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరో రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా, ఆదివారం ఉదయం ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారి నివాసంలో మర్యాదపూర్వక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనులు, ప్రజల సమస్యలు, ప్రభుత్వ పథకాలు మరియు అవగాహన వంటి అంశాలను సమర్థంగా చర్చించారు.ముఖ్యమంత్రి, స్థానిక అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశం ద్వారా రాజేంద్రనగర్ నియోజకవర్గానికి సంబంధించిన వివిధ సమస్యలు, అభివృద్ధి పథకాలను చర్చించి, వాటి పరిష్కారానికి సరైన మార్గదర్శకాలు అందించబడతాయని నమ్మకం వ్యక్తం చేశారు.

# జీవన్ ప్రమాణ్ కు దరఖాస్తు చేసుకోవాలి



మందమర్రి, నవంబర్ 03 (తెలంగాణ పత్రిక):– సింగరేణిలో ఉద్యోగ విరమణ పొందిన కార్మికులందరూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం సైతం నవంబర్ మాసంలోనే పెన్షన్, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డు రెన్యువల్ కోసం లైవ్ సర్టిఫికెట్ (జీవన్ ప్రమాణ్) కు దరఖాస్తు చేసుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జీవన్ ప్రమాణ్ కు దరఖాస్తు చేసుకొని పక్షంలో ప్రతి నెల వచ్చే పెన్షన్ ఆగిపోతుందని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం సహాయం అందకుండా ఇబ్బందులు కలిగించే విధంగా ఉంటాయని సూచించారు. ప్రతి ఒక్క రిటైర్డ్ ఉద్యోగి, వారి భార్య ఇద్దరు వారి ఆధార్ కార్డులు, బ్యాంకు పాస్ బుక్ లు, పెన్షన్ ఆర్డర్ కాపీ లు తీసుకొని, స్వయంగా దగ్గర్లో ఉన్న మీసేవ, ఇంటర్నెట్ కేంద్రాలకు వెళ్లి జీవన్ ప్రమాణ్ ను రెన్యువల్ చేసుకోవాలని సూచించారు.

# ఫుట్ ఓవర్ వంతెన ఏర్పాటు చేయాలి



### -అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో ఎంపీ కి వినతి పత్రం

మందమర్రి, నవంబర్ 03 (తెలంగాణ పత్రిక):–పట్టణంలోని యాపల్ ప్రాంతంలో జాతీయ రహదారిపై ప్రజల సౌకర్యార్థం ఫుడ్ ఓవర్ వంతెన ఏర్పాటు చేయాలని ది నేషనల్ అంబేద్కర్ సేన నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పట్టణంలో పర్యటించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంలో జాతీయ రహదారి ఏర్పాటు వలన ఎర్రగుంటపల్లి, యాపల్, రామాలయం, పోచమ్మ బస్తీ, అంగడి బజార్, సెగ్యం బస్తీ వాసులకు బెల్లంపల్లి, కాగజ్ నగర్, ఆసిఫాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లడానికి రోడ్డు దాటడానికి ఎలాంటి సౌకర్యం లేదని తెలిపారు. దీనివల్ల ప్రజలు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు, గర్భిణీ స్త్రీలు, విద్యార్థులు, ప్రయాణాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగపిండి రాజేష్ కుమార్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పసుపునూటి రమేష్, జిల్లా ముఖ్య సలహాదారులు తుంగపిండి రాము, జిల్లా కోఆర్డినేటర్ గోర్కాటి సురేష్, మండల అధ్యక్షుడు జూల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొలిపాక సాంబయ్య, మండల ప్రధాన దూడపాక శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతుడు.. నిరుపేదలకు ఆపద్బాంధవుడు మన ఎమ్మెల్యే జారె

– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్

అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 2, (తెలంగాణ పత్రిక)

మండల పరిధిలోని మందలపల్లి గ్రామానికి చెందిన దూదిగం రాంబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయమై ఆసుపత్రిలో చికత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని శనివారం స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అదైర్య పడొద్దని ధైర్యంగా ఉండాలని ఎటువంటి అవసరం ఉన్న తమ దృష్టకి తీసుకురావాలని తెలిపారు. ఈ సందర్భంగా పర్వతనేని వరప్రసాద్ ఎమ్మెల్యే జారె ను ఉద్దేశించి మాట్లాడుతూ నేను చాలా మంది ఎమ్మెల్యేలను చాలా దగ్గరగా చూశాను కానీ ఒక తల్లికి కొడుకుగా ఒక అక్కకు తమ్ముడిగా ఒక తమ్ముడికి అన్నగా చిన్న పెద్ద తేడా లేకుండా ఆ పార్టీ ఈ పార్టీ అని సంబంధం లేకుండా ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావించి నియోజకవర్గ ప్రజలందరూ నా వాళ్లే ఎవరికి ఏ సమస్య వచ్చిన నాకు చెప్పండి నేను ఆ ఇంటి పెద్ద కొడుకుల బాధ్యత తీసుకొని ఆ సమస్యను ప్రభుత్వానికి తెలియపరచి ఆ సమస్యను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తాను అంటున్న నిజమైన నాయకుడు మన ఎమ్మెల్యే జారే అని ప్రత్యేకంగా ప్రజలకు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఆయన చేస్తున్న సేవ కార్యక్రమాలు నియోజకవర్గ ప్రజలు చూస్తున్నారని ఎమ్మెల్యే గా గెలుపొందిన తర్వాత కూడా





ఆయన సేవ కార్యక్రమాలు ఏమాత్రం తగ్గలేదు కదా ఇంకా ఎక్కువయ్యాయి అన్నారు. అధికారంలో ఉండి ఒక ఎమ్మెల్యే ఇలా ఉండటం ఒక్క జారే ఆదినారాయణ మాత్రమే సాధ్యపడుతుందని ఇటువంటి ఎమ్మెల్యే మనకు రావటం మన అదృష్టం ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు సాయిల నరసింహారావు, గ్రామ అధ్యక్షుడు చిర్నేని వెంకయ్, హై స్కూల్ మాజీ చైర్మన్ చింతలచెరువు వెంకటేశ్వరరావు, ఎస్కే రఫీ, పాష తదితరులు పాల్గొన్నారు.

# పోమాల్ పల్లి గ్రామంలో ఘనంగా " కార్తీక మాసం " శోభ

గ్రామంలోని భక్తబృందం ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి దేవాలయంలోభక్తితో భజాన కీర్తనలతో,గ్రామంలో తిరుగుతూ దేవాలయంలో ప్రత్యేక కార్తీక పూజలు

**-రెండోవ రోజు కార్తీక పూజ కార్యక్రమం నిర్వహించిన**

**- శ్రీ కంచుకోట కుమ్మరి నర్సింలు గార్ల దంపతులు**

తెలంగాణ పత్రిక నవంబర్ 3 షాద్ నగర్, కేశంపేట్ మండల్ ,పోమాల్ పల్లి గ్రామంలో :– ఆదివారం నాడు పరమపవిత్రమైన కార్తీక మాసంలో దేవుళ్ళ యొక్క అనుగ్రహం ప్రజలందరి పై ఉండాలని గ్రామంలో దైవ నామ స్మరణతో మారుమ్రోగలని, గ్రామ ప్రజలు అందరూ అష్టైశ్వర్యాలు కలిగి,సుఖశాంతులతో, ఆయురారోగ్యాలను కలిగి ఉండాలని దేవుళ్లను కొలుస్తూ, ఈ కార్తీక మాసం కార్తీక పూజ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషం, భక్తి శ్రద్ధలతో పెద్దలు యువత చిన్నారులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతు, పూజాది కార్యక్రమాలను చేస్తూ, గ్రామంలో తిరుగుతూ దైవ నామం జపిస్తూ స్వామి వారి కార్తిక పూజా కార్యక్రమం చేసే వారి గృహంలో, గ్రామంలోని ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో కీర్తనలు చదువుతూ,భజన చేయడం జరుగుతుంది, ఈ సందర్భంగా కుమ్మరి నర్సింలు, కార్తీక భజనలో పాల్గొనే భక్తులకు మెడలో కాషాయ కండువాలను వేసి, మెడలో



కాషాయ వస్త్రం ఉంటే శ్రీ ఆంజనేయ స్వామి వారి దివ్య ఆశీస్సులు ఎల్లపుడు మనతో ఉంటాయి అని,స్వామి వారి దయతో మనం మరింత ఉత్సాహంగా కార్తీక మాస పూజ కార్యక్రమం జరుపుతాం అని, అందరికి కాషాయ కండువాలు కప్పడం జరిగిందిఈ కార్తీక పూజ కార్యక్రమంలో పాల్గొన్న భజన భక్తబృందం నిధురం చెన్నయ్య, మంగలి సత్తయ్య, నిధురం నారాయణ, చాకలి పెంటయ్య, నిధురం తిరుమలయ్య,రాం భూపాల్ రెడ్డి,నిధురం అంజయ్య, చాకలి రాములు, బుర్రి అంతిరెడ్డి, చిపిరి యాదయ్య, నిధురం జంగయ్య,బుర్రి సత్యం రెడ్డి,నిధురం అంజయ్య, నిధురం చెన్నయ్య,నిధురం జంగయ్య, బండ శేఖర్,కంచుకోట కుమ్మరి మణికంఠ, యువకులు చిన్నారులు తదితరులు గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కావడం జరిగింది...

# శ్రీ సోమేశ్వర స్వామి వెండి"చత్రం"చామరాం" సమర్పణ



పాలకుర్తి నవంబర్03 (తెలంగాణ పత్రిక):

శ్రీ సోమేశ్వర స్వామి వారికి 933 గ్రాముల మిశ్రమ వెండితో తయారుచేసిన "చత్రం", "చామరాం" భక్తుడు ఆదివారం ఆలయానికి సమర్పించినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు.శ్రీ సోమేశ్వర స్వామి వారికి ప్రతి నెల నిర్వహించే ఆరుద్రోత్సవ కార్యక్రమంలో పూన: పూజలు లో ఉపయోగించడానికి ఆలయ ముఖ్య అర్చకుడు దేవగిరి అనిల్ శర్మ సూచనతోవరంగల్ కు చెందిన కాసం శివకుమార్ పద్మ,మహేష్ మౌనిక, మహిక కుటుంబ సభ్యులుస్వామివారికిరూ.1,00,000 విలువైన మిశ్రమ 'వెండి"చత్రం"(గొడుగు),"చామరాం'(విసనకర్ర) ఆలయానికి సమర్పించినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిటెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి అనిల్ శర్మ, నాగరాజు, సిబ్బంది సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లపల్లి సెంటర్లో సెకండ్ బ్రాంచ్ డి.వి మొబైల్%డ% జనరల్ షాప్ ప్రారంభోత్సవం





జనగం సాయికుమార్.తెలంగాణ పత్రిక: నవంబర్ 3 :ఆళ్లపల్లి : మండల లో సెకండ్ బ్రాంచి డివి మొబైల్ షాప్ ఆళ్లపల్లి సెంటర్లో ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జనగం సాయికుమార్ మాట్లాడుతూ మా మొబైల్ షాప్ లో అన్ని మొబైల్స్ సర్వీసింగ్ చేయబడుతాయని అన్ని రకాల ఇయర్ ఫోన్స్ అతి తక్కువ ధరలకు తీసుకోవచ్చునని తెలిపారు కొత్త మొబైల్స్ ఈ ఎం ఐ ద్వారా సివిల్ స్కోర్ ఉంటే మీకు నచ్చిన మొబైల్స్ ని తీసుకోవచ్చునని తెలిపారు. మావద్ద అన్ని రకాల మొబైల్ పౌచులు మొబైల్ గ్లాసులు తక్కువ ధరలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సెకండ్ బ్రాంచ్ మొబైల్ షాప్ ని ఆళ్లపల్లి సెంటర్లో ప్రారంభోత్సవం చేసినందుకు ఎంతో బాధ్యత గా కస్టమర్లకు అందుబాటులో ఉండి మొబైల్స్ కి నాణ్యతమైన సర్వీసింగ్ చేయించి ఇస్తామని తెలిపారు డివి మొబైల్%డ% జనరల్. ఆళ్లపల్లి మర్కోడు అన్ని గ్రామాలలో మొబైల్ కస్టమర్ల దగ్గర మంచి పేరు తెచ్చుకుంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో. జనగం కనకయ్య,మమత, ముంజాల వేణు, దీప్తి, దేవాన్ష్, సాగర్, అన్వేష్, సాగర్, వినయ్, రేసుల ఎల్లయ్య, గణేష్, పొదిల రాము, మన్యం సుబ్బారావు, వెంకన్న, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# 27వ డివిజన్ నందు గల పట్టణ ప్రకృతి వనం ను ధ్వంసం చేసిన కొంతమంది దుండగులు!





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 3):–27వ డివిజన్ నందు గల పట్టణ ప్రకృతి వనం ను ఈరోజు 12 గంటల 30 నిమిషాలు సమయంలో వ్యాపారస్తులు మరియు ఒక నాయకుడితో కుమ్మక్కై పట్టణ ప్రకృతి వనం పారి గోడను ధ్వంసం చేశారు కావునటువంటి వారిపై చర్య చేసుకోవాలని కమిషనర్ గారికి విన్నవించుకుంటున్న 27 వ డివిజన్ ప్రజలు కమిషనర్ గారు స్పందించి వారి యొక్క సమస్యను అతి త్వరగా పరిష్కరించవలసిందిగా మనవి చేసుకుంటున్నా ప్రజల యొక్క కాంక్షను తీర్చి ఇటువంటివి మరి ఎన్నడు కూడా జరగకుండా చూడవలసిందిగా మనవి

# కార్మికుల అనుమతితోనే చందా రికవరీ చేయాలి



మందమర్రి, నవంబర్ 03 (తెలంగాణ పత్రిక):– సింగరేణి యాజమాన్యం కార్మికుల అనుమతి లేకుండా వేతనాల నుండి యూనియన్ చందా పేరిట డబ్బులు ఎలా రికవరీ చేస్తారని, కార్మికుల అనుమతితోనే చందా రికవరీ చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి మంద నరసింహారావు ఆదివారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘానికి కొంతమంది కార్మికుల వారి అనుమతులు లేకుండా అక్టోబర్ నెల వేతనం నుండి ఒక్కొక్కరికి 500 రూపాయల చొప్పున టెంపుల్ రికవరీ కోడ్ 1835 పై వేతనాన్ని రికవరీ చేసినట్లుగా తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. కార్మికుని అనుమతితో అతని జీతం నుండి యూనియన్ చందా కొరకు 1875 యూనియన్ కోడ్ మీద రికవరీ చేయాలే తప్ప కార్మికుల అనుమతి లేకుండా టెంపుల్ కమిటీ కోడ్ 1835 పేరిట రికవరీ చేయడం యాజమాన్యానికి తగదన్నారు. కార్మికుల రికవరీకి సంబంధించిన ఆథరైజేషన్, స్టేట్మెంట్ తో సరిచూడకుండా, వేతనాల నుండి డబ్బులు రికవరీ చేయడం సరైన పద్ధతి కాదని, దీనికి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఎవరైతే ఆథరైజేషన్ రికవరీ కొరకు అనుమతించలేదో యాజమాన్యం పూర్తి తనిఖీ చేసుకొని, వారందరికీ ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి విషయాలలో పారిశ్రామిక సంబంధాలు దెబ్బతిని, ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యంపై ఉందని తెలిపారు.

# హబ్సిగూడ డివిజన్ విద్యుత్ వినియోగదారుల సదస్సు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్అక్టోబర్ 3 ( తెలంగాణ పత్రిక )హబ్సిగూడ డివిజన్ ఉప్పల్ సబ్ స్టేషన్ ఎస్సీ కార్యాలయం నందు ఘనంగా విద్యుత్ వినియోగదారుల సదస్సును ఏర్పాటు చేశారు, ఈ సమావేశంలో హబ్సిగూడ ఎస్సీ బ్రహ్మం మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలను వివరించినట్లయితే సమస్యలను పరిష్కార దిశగా ఆలోచిస్తామని అన్నారు, 11 మంది విద్యుత్తు వినియోగదారులు పలు విషయాలలో కంప్లైంట్ ఇచ్చేశారు, ఎస్ ఈ బ్రహ్మం ఆ సమస్యలను పరిష్కార దిశగా సమావేశంలో పాల్గొన్న ఏఈ డి ఈ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలనిఅన్నారు, క్లిష్టమైన సమస్యలను గవర్నమెంట్ కు అప్పీలు చేశాము ఆర్డర్ రాగానే పనిని మొదలు పెడతామని అన్నారు, నూతనంగా ఐదు సబ్ స్టేషన్లు ఏర్పాటు దిశగా ఆలోచిస్తున్నామని, జీరో బిల్లో ఉన్న 1,28,000 వినియోగదారులకు 1,10,000 మందికి 0 బిల్లు వర్తిస్తుందని మిగతా 18 వేల వినియోగదారుల విషయంలో క్లారిటీ తీసుకుంటామని అన్నారు, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ఏఈలను సంప్రదించాలని అన్నారు, కంట్రోల్ రూమ్ 9440813724, 9491039018 నెంబర్లను సంప్రదించవచ్చని అన్నారు, వచ్చే ఎండాకాలం వరకు విద్యుత్ సరఫరా లో ఎలాంటి



సమస్యలు లేకుండా ముందుకెళ్తున్నామని సమావేశంలో అన్నారు, ఈ సమావేశంలో హబ్సిగూడ డి ఈ సుబ్బారావు, ఏ డి ఈ ఉప్పల్ బాలకృష్ణ, ఏ డి ఈ హబ్సిగూడ దశరథ్ భగయత్ ఏ ఈ కిరణ్ కుమార్ రెడ్డి, ఏ ఈ ఉప్పల్ నిఖిల్, తో పాటు అన్ని ఏరియాలో ఏఈలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

# నూతన వధువు వరులను ఆశీర్వదించిన జర్నలిస్ట్లు





తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 03 : సూర్యాపేట జిల్లా కేంద్రం లో నకిరేకంటి లచ్చయ్య రేణుక నాగమణిల ప్రథమ పుత్రుడు రాజేష్ కుమార్ వెడ్స్ మనీషా వివాహావేడుకల్లో జర్నలిస్ట్ లు తెలంగాణ పత్రిక ఉమ్మడి నల్గొండ జిల్లా భ్యూరో మెరుగు భరత్, సూర్యాపేట జిల్లా ప్రతినిధి మామిడి శంకర్ లు ఆదివారం అంతటి విజయ్ పంక్షన్ హాల్ లో వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన వారి లో అమనగల్లు గ్రామ మాజీ తాజా సర్పంచ్ వల్లంపట్ల ప్రవీణ్, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు మెరుగు అనిల్, అశోక్ టీచర్, సుకుమార్,వినోద్ షాలెంరాజు సాగర్ తిమోతి, అరుణ్ యాపేతు, కనుకు సుందర్ సైదులు మహేష్ వేంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దోబీఘూట్ నిర్మాణంపైఅనాసక్తి..?

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణంలోని 9వవార్డులో చేపట్టిన ఆధునిక దోబీఘూట్ భవనాన్ని కమ్యూనిటీ భవన సముదాయంగా మార్పి డి చేయాలన్న రజకుల ఒత్తిడితో వివాదాస్పదంగా మారుతోంది. దీంతో దోభీఘూట్ నిర్మాణ పనులు కొంత కాలంగా నిలిచిపోయాయి. ఆధునిక దోబీఘూట్ నిర్వహణ భారంగా ఉండడంతో పాటు ఎవరి ఇళ్లవద్ద వారే దుస్తులను ఉతికించి, ఇస్త్రీకి మాత్రమే ఇస్తున్నారని, దీంతో సామూహిక దోబీఘూట్ అంతగా ఉపయోగం ఉండక పోవచ్చునని రజకులు అభిప్రాయపడుతున్నారూ.

# ఉచిత వైద్య శిబిరం

కొనరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 03: రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం మర్తన్నపేట గ్రామంలో ప్రేరణ స్వచ్ఛంద సంస్థ (ఎన్, జి,ఓ ) ఆధ్వర్యంలో విజయ హాస్పిటల్ సిరిసిల్ల వారి సహకారంతో మర్తన్నపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.వైద్యులు డాక్టర్ ఆంజనేయులు (ఎండి ) ,డా. స్వామి వైద్య సేవలు అందించడం జరిగింది ఈ శిబిరంలో దాదాపు 100 మందికి పైగా రోగులని పరీక్షించి వారికి తగిన సూచనలతో పాటు కావలసిన మందులను ఉచితంగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఎల్దండి సాయి కృష్ణ , వేణుగోపాల్, వెంగళ శ్రావన్ బూర సతీష్, నీలి సంతోష్,రాజురి శ్రీధర్, గ్రామ నాయకులు. వంశీ రావు,డా:శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నూతనంగా మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం(నవంబర్ 3) స్వచ్ఛమైన నీటిని ప్రజలకు సరసమైన ధరకే అందిస్తానని పేర్కొన్నారు పెళ్లిళ్లకు శుభకార్యాలకు వాటర్ సప్లై చేయడానికి గ్రామంలో ఇరువు గ్రామాలకు సప్లై చేస్తానని వాటర్ ప్లాంట్ యజమాని సంఘం కృష్ణ చెప్పడం జరిగింది ఈ ప్రారంభోత్సవానికి హాజరైన నేరేడుగుంట గ్రామ మాజీ సర్పంచ్ వీర్ మల్లప్ప మిద్దెల రాజిరెడ్డి గొల్ల శివరాజ్ సంఘం యాదగిరి మిద్దెల శ్రీధర్ రెడ్డి బంజే శంకరప్ప కుమ్మరి అశోక్ బత్తిని మైపాల్ కుమ్మరి దశరథ పాల్గొన్నారు



# సాంస్కృతిక సారదుల కళా ప్రదర్శన

బోయినిపల్లి, తెలంగాణ పత్రిక నవంబర్ 03. రాజన్న సిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలం మాన్వాడ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు. చెట్లు మానవజాతి మనుగడకు మూలం కావున ప్రాణవాయువును అందించే చెట్లను పెంచాలి. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి,బట్ట సంచులను వాడాలని,మన ఇంటి చుట్టూ వున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ,తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని,అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని , తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు



పాటల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు. కళాకారులు గడ్డం దేవయ్య పూడూరు సంజీవ్ అంతర్పుల ఝాన్సీ లావణ్య కిన్నెర శ్రీలత అనుముల శిరీష , గ్రామ ప్రజలు అధికారులు పాల్గొన్నారు

# పోడు భూముల వివాదంలో భార్యాభర్తల పై కత్తులతో దాడి

చంద్రుగొండ మండలం నవంబర్ 03 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బ తండా గ్రామంలో పోడుభూమి వివాదంలో భార్యాభర్తల పై కత్తులతో దాడి చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బానోత్ బాల్య, అతని భార్య బానోత్ లక్ష్మి ఇద్దరు పోడు భూమిలో కూలోళ్లతో కలిసి పత్తి తీస్తుండగా అదే గ్రామానికి చెందిన ప్రత్యర్థులు నలుగురు కారం, వేట గొడ్డలి కోత కత్తులతో వచ్చి భార్యాభర్తల పై విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచిన సంఘటన మండల పరిధిలో కలకలం రేపింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బానోతు బాల్య, అతని భార్య లక్ష్మి తనకున్న ఎకరం పోడు భూమిలో కూలోళ్ళతో కలిసి పత్తి తీస్తుండగా అదే గ్రామానికి చెందిన నలుగురు ఈ భూమి తమదే అంటూ వారిద్దరిపై కారం చల్లి వేట గొడ్డలి కోత కత్తితో విచక్షణ రహితంగా దాడి చేశారు.దీంతో భార్యాభర్తలు ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వారితోపాటు పత్తి తీయడానికి వచ్చిన కూలీలు ఈ సంఘటనను చూసి ఒక్కసారిగా భయభ్రాంతులకు గురై కేకలు వేయడంతో పక్క పొలాల్లో ఉన్న రైతులు, కూలీలు రావడంతో దాడి చేసిన వారు అక్కడి నుండి పారిపోయారని తెలిపారు. వెంటనే భార్యాభర్తలను ఆటోలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స



అందజేసి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా బాల్య పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం తరలించారు. ఇదే విషయంపై బాల్య కుమారుడు హనుమంతరావు స్థానిక పోలీస్ స్టేషన్లో తన తల్లిదండ్రులపై దాడి చేసిన నలుగురిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# సంఘ సభ్యులకు ఘన సన్మానం

రాయికల్ నవంబర్ 3(తెలంగాణ ప్రతిక): రాయికల్ పట్టణంలో గోప మండల శాఖ ఆధ్వర్యంలో రాయికల్ గౌడ సంఘం అధ్యక్షులు ఎన్నికైన ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు పొన్నం శ్రీకాంత్ గౌడ్ కోశాధికారి బండి ప్రవీణులతో పాటు 2024 డీఎస్సీ ద్వారా నియామకం కాబడిన ఉపాధ్యాయులు బూర్గుల శ్రీకాంత్ గౌడ్ , వెంకటేష్ గౌడ్ (వీరాపూర్), ల్యాబ్ టెక్నీషియన్ గుగ్గిళ్ల రాము గౌడ్ లను ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా గొప రాయికల్ మండల శాఖ అధ్యక్షులు బత్తినిరంజన్ మాట్లాడుతూ గౌడుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మరియు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని నెలకొల్పడానికి రాయికల్ గౌడ సంఘం అధ్యక్షులు ఏనుగందుల శ్రీనివాస్ కృషి చేయాలని సూచించారు.రాయికల్ గౌడ సంఘం అధ్యక్షులు ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడులు ఆర్థికంగా రాజకీయంగా ముందుండాలని సూచించారు. గోప జగిత్యాల జిల్లా శాఖ ఉపాధ్యక్షులు పొన్నం రమేష్ మాట్లాడుతూ గౌడ విద్యార్థులకు సరియైన దిశ నిర్దేశం చేయాలని, రాయికల్ మండలంలో గోపా యొక్క సభ్యత్వాన్ని పెంచాలని సూచించారు.గోప రాయికల్ మండల్



శాఖ ప్రతినెల సమావేశం కావడం పట్ల మండల శాఖను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పోతుగంటి సురేష్ కోశాధికారి గుగ్గిళ్ళ రాము గౌడ, ఉపాధ్యక్షులు పొన్నం శ్రీకాంత్, కోశాధికారి బండి ప్రవీణ్ గోప కార్యవర్గ సభ్యులు మోసరుపు శ్రీధర్ మోసరపు సంతోష్, కైరం సత్యం, పెగ్గర్ల నరసయ్య,సుధ వేణు శివకుమార్ కొత్తకొండ నందయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద యువతికి ప్రభుత్వ ఉద్యోగం...

జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్ 03 ఝరాసంగం మండల పరిధిలోని గంగాపూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబానికి చెందిన బైకడి విట్టల్, శాంతమ్మ ల కూతురు బైకడి స్వప్న కు మొగుడంపల్లి మండలం లోని గోపన్ పల్లి పాఠశాలలో ఎస్జీటీ గా ఉద్యోగం రావడం జరిగింది. శనివారం సంగారెడ్డి లోని కలెక్టర్ హాల్లో అడిషనల్



కలెక్టర్ చంద్రశేఖర్ చేతుల మీదుగా నియామక పత్రం తీసుకోవడం జరిగింది. పేద కుటుంబం లో పుట్టిన స్వప్నకు ఉద్యోగం రావడం పట్ల గ్రామ ప్రజలు బంధువులు ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేశారు.

# కార్మికుల సమస్యలు తీర్చాలంటూ వరంగల్ ఎంపీకి వినతి పత్రం

**- రాష్ట్ర బి ఎన్ ఆర్ కె ఎస్ నాయకులు**

ధర్మసాగర్ నవంబర్ 3 (తెలంగాణ పత్రిక) : వరంగల్ ఎం.పి కడియం కావ్యను శనివారం తమ నివాసంలో బిఎన్ఆర్ కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గి న్నారపు మహేందర్ ఆధ్వర్యంలో కార్మికులు కలసి కార్మికుల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కార్మిక సమస్యల పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ ప్రచార కార్యదర్శి నల్ల స్వామి జిల్లా ఉపాధ్యక్షులు గిన్నారపు రవి మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాల కార్మిక సంక్షేమ పథకాల అమలులో అవినీతి జరుగుతుందనే నెపంతో అవినీతి జరగకుండా ఉండడానికే ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెడుతున్నామని తప్పుడు ప్రచారం చేసి కార్మిక సంక్షేమానికి తీరని లోటు ప్రభుత్వం చేస్తుందని కార్మికుల శ్రమ ద్వారా వచ్చినటువంటి వేల కోట్ల రూపాయల సెస్సును గత ప్రభుత్వాలు కరోనా కష్టకాలంలో దుర్వినియోగం చేసిందని కార్మికుల ఆరోగ్య పరీక్షల పేరిట కార్మిక నిధులను దోపిడీ చేసి తప్పుడు లెక్కలు రాసి సుమారు 300 కోట్లు బోర్డులో నుండి దుర్వినియోగం చేశారని జరుగుతున్న అక్రమాలపై వెంటనే విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నామని కార్మికుల సంక్షేమ పథకాలు వెల్ఫేర్ బోర్డు ద్వారా మాత్రమే ప్రభుత్వం నిర్వహించాలని ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పొద్దని టెండర్లను రద్దు చేయాలని భవన నిర్మాణ రంగాల



కార్మిక సంక్షేమ పథకాలు కార్మిక వెల్ఫేర్ బోర్డు ద్వారా మాత్రమే ప్రభుత్వం నిర్వహించాలని కార్మిక ఆరోగ్య పరీక్షల పేరిట కార్మిక నిదులను దోపిడీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కార్మికుల బోర్డుకి కార్మికుడినే చైర్మన్ గా నియమించాలని యాక్సిడెంట్ డెత్ కి 10లక్షల రూపాయలు చనిపోయిన కుటుబానికి ఇవ్వాలని కోరడం జరిగింది. కార్మికుల సమస్యల పరిష్కారం తన వంతు కృషి చేస్తానని ఎంపీ మాట ఇవ్వడం జరిగింది. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం కాకుంటే ఈ నెల లో సమ్మె నిర్వహించనున్నట్టు భవనిర్మాణ కార్మిక నాయకులు తెలిపారు.

# గుర్తు తెలియని వ్యక్తినీ పెట్రోల్ పోసి దారుణ హత్య





నవంబర్ 03 (తెలంగాణ పత్రిక) చేగుంట : మెదక్ జిల్లాలో వరుసగా దారుణ హత్యలు పోలీసులకు సవాల్ గా మారాయి. తొమ్మిది రోజుల వ్యవధిలో రెండు హత్యలు ఒకే తరహా సంచలనం సృష్టిస్తున్నాయి చిన్న శంకరంపేట మండల కేంద్రంలో ఆదివారం స్థానిక పద్మనాభ స్వామి దేవాలయం వద్ద ఉన్న ఆర్టీసీ బస్టాండ్ లో గుర్తుతెలియని వ్యక్తిని దారుణంగా హత్య చేసి పెట్రోల్ పోసి దహనం చేశారు గుర్తుతెలియని దుండగులు. ఉదయం మృతదేహాన్ని అకాడ వెళ్తున ప్రజలు గమనించిన పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. అయితే గత 24వ తేదీన స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఇదే తరహాలో గుర్తుతెలియని వ్యక్తిని బండరాయితో కొట్టి హత్య చేసినారు, అనంతరం పెట్రోల్ పోసి దహనం చేశారు.. ఆ కేసులో ఇప్పటివరకు ఎవరిని అరెస్టు చేయనప్పటికీ ఆదివారం అదే తరహాలో మరో, గుర్తు తెలియని హత్య జరగడంపై స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులు హత్యకు గురవుతున్నట్టు స్థానికులు అనుమానిస్తున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. పది రోజుల క్రితం జరిగిన హత్య కేసులో కూడా మృతుడు ఎవరు అనేది తెలియలేదు. ఆదివారం హత్యకు గురైన మృతుడు కూడా ఎవరు అనేది తెలియలేదు. ఒకే తరహాలో హత్యలు జరగడంపై స్థానికులు భయంకరంగా ఆందోళనకు గురవుతున్నారు, సంఘటన స్థలానికి మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి, రామయంపేట సీ ఐ వెంకటరాజ గౌడ్, స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ చేరుకొని విచారణ చేపట్టారు క్లూస్ టీం ఆధారంగా వివరాలు సేకరిస్తున్నారు హత్య చేసిన వ్యక్తి ఎక్కడెక్కడ తిరగడమే విషయాన్ని డాగ్ స్క్వాడ్ ఆధారంగా హత్య జరిగిన పరిసర ప్రాంతాల్లో పరిశీలించారు అనంతరం మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత పది రోజుల క్రితం జరిగిన హత్యకు సంబంధించిన వ్యక్తి కూడా ఎవరు అనేది తెలియలేదని సీసీ ఫుటేజ్ ల ఆధారంగా ఆధారాలు సేకరిస్తున్నామని, గతంలో జరిగిన హత్య ఈ హత్య ఒకరే చేసినట్టుగా అనుమానం ఉన్నట్టు ఆయన తెలిపారు,

# టిటిడి బోర్డు మెంబర్ మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన శివకోటి యాదవ్

**- నర్సంపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ "శివకోటి యాదవ్, జనసేన నేతలు**

నర్సంపేట నవంబర్ 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)టిటిడి బోర్డు మెంబర్ గా నియామకమైన జనసేన ఉపాధ్యక్షులు బొంగునూరు మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నర్సంపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ "శివకోటి యాదవ్, జనసేన నేతలుజనసేన అధినేత,ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణకు చెందిన మహేందర్ రెడ్డి కి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులో మెంబర్ గా అవకాశం కల్పించడం తెలంగాణకు గర్వకారణం మరియు తెలంగాణ ప్రాంతంపై ఉన్న పవన్ కళ్యాణ్ ప్రేమకు నిదర్శనంశివ కోటి యాదవ్ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ గా నియమితులైన జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్ రెడ్డి ని నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జీ మేరుగు శివకోటి యాదవ్,తదితర నాయకులతో" హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు




తెలపడం జరిగింది. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ జనసేన తరఫున జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ నాయకులు గంగుల రంజిత్, బొబ్బ పృథ్వి రాజ్,రొడ్డ శ్రీకాంత్, గాండ్ల అరుణ్, పప్పు రాకేష్, చతరాశి రాజేష్ తదితరులు పాల్గొని మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

# శంషాబాద్ 8వ వార్డులో విద్యుత్ సమస్యల పరిష్కరించాలని ఎస్సికి వినతి పత్రం

**- ఎనిమిదో వార్డులో వోల్టేజ్ సమస్యను త్వరగా పరిష్కరించాలి.**

తెలంగాణ పత్రిక/ రంగారెడ్డి జిల్లా బ్యూరోశంషాబాద్ మున్సిపాలిటీలోని 8వ వార్డులో ప్రజలు తీవ్ర విద్యుత్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, ఆదివారం విద్యుత్ ఎస్ఈ, డిఈ, ఏఈ గారికి విద్యుత్ సమస్యల గురించి చర్చించిన యువ నాయకులు, ముఖ్యంగా తోకల మురళీకృష్ణ, పలు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. మురళీకృష్ణ మాట్లాడుతూ, వోల్టేజ్ తేడాల



కారణంగా రిఫ్రిజిరేటర్లు వంటి పరికరాలు దెబ్బతింటున్నాయని, విద్యుత్ తీగలు నివాసాలకు అతి దగ్గరగా ఉండటం వలన ప్రాణపాయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా, పోచమ్మ బస్తీలోని దస్తగిరి ఇంటి దగ్గర ఉన్న కరెంటు పోల్ విరిగిపోయి ఎప్పుడు పడుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని, ఇది ప్రమాదానికి దారితీయవచ్చు.అదే విధంగా, పోచమ్మ బస్తీ, సంజయ్ వాడ, మొయిన్ మల్ల, బృందావన్ టౌన్ షిప్ మరియు



ఇతర ప్రాంతాల్లో వోల్టేజ్ సమస్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. సంజయ్ వాడలో ఉన్న పురాతన విద్యుత్ వైర్లు లోవల్టేజ్ సమస్యలకు దారితీయవుతున్నాయి. అందుకే నూతన వైరింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.మురళీకృష్ణ ఎనిమిదో వార్డులో 10 కొత్త కరెంటు పోల్లు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా, శంషాబాద్ బస్ స్టాప్ నుండి ఓల్డ్ పీఎస్ వెళ్ళే రహదారిలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకర స్థితిలో ఉందని వివరించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ ట్రాన్స్ ఫార్మర్‌ను రహదారి నుండి పక్కకు మార్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈ విద్యుత్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని విద్యుత్ అధికారులను కోరడం జరిగింది.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా కరీంనగర్ డైరీ ప్రారంభోత్సవం



### - స్థంభంపెల్లి గ్రామంలో కరీంనగర్ పాల డైరీ ప్రారంభోత్సవం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 03)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం స్థంభంపెల్లి గ్రామంలో ఈ రోజు కరీంనగర్ పాల డైరీ కేంద్రం సౌజన్యంతో స్థంభంపెల్లి గ్రామానికి కరీంనగర్ డైరీ నుండి నిధులు మంజూరు చేసి గ్రామంలో పాల డైరీ బిల్డింగ్ నిర్మాణం చేసి ఈరోజు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,చేతుల మీదుగా మరియు డైరీ చైర్మన్ రాజేశ్వరరావు, చే ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎక్స్ డి సి ఎం ఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, డైరీ జిల్లా డైరెక్టర్ ముద్దుగంటి సంతు ప్రకాష్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, మరియు బోయినిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్, పాడి రైతులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామస్తులు, ఎక్స్ ఎం పి టి సి, ఎక్స్ సర్పంచ్, అన్ని కుల సంఘ నాయకులు పాల్గొనడం జరిగింది

# కటింగ్ అనే మాట వినిపించొద్దు...

### -పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.
### - వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే

సుల్తానాబాద్,నవంబర్-03 (తెలంగాణ పత్రిక):పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం,కందునూరిపల్లి, సుగ్లాంపల్లి గ్రామాలలో ఐకేపి, సింగిల్ విండో ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,ఎలాంటి వడ్ల కటింగ్ లు లేకుండా ధాన్యం కొనుగోలు చేపించే బాధ్యత తనదని అన్నారు. ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. సన్నవడ్లు వేసుకోమని చెప్పి రైతులను దివాలా తీయించింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని వివరించారు. అలాగే, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.5 వందల చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఎన్ని క్వింటాళ్ల సన్నవడ్లు అమ్మితే రైతులకు పరిమితి లేకుండా క్వింటాల్ కు రూ. 500 చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. నాణ్యమైన నిర్ణీత తేమతో కూడిన వడ్లను తీసుకువచ్చే బాధ్యత రైతులదని అన్నారు. సెంటర్లలో వడ్లను కాంట వేసిన అనంతరం రైతులు రసీదులు తీసుకొని నిరంధిగా వెళ్లవచ్చని పేర్కొన్నారు. సెంటర్ల ఇన్చార్జిలు ఎలాంటి తేడాలు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది లేదని స్పష్టం చేశారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ల పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు వల్ల గత సంవత్సర కాలంగా వడ్ల



కటింగ్ లకు స్థానం లేకుండా చేశామని తెలిపారు. ప్రజల ఆశీర్వాదం తమకు ఉన్నంతకాలం ఇదే పద్ధతిని కొనసాగిస్తామని అన్నారు. రైతులు యాసంగి పంటను అనురాధ కార్తె లో నార్లు వేసుకోవాలని రైతులకు సూచించారు, అలా వేసుకోవడం ద్వారా మార్చి ఏప్రిల్ నెలలో వచ్చే అకాల వర్షాల వల్ల రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని రైతులకు విజ్ఞప్తి చేస్తూ, డిసెంబర్ నెలలోనే నాట్లు వేసుకునే విధంగా నార్లు పోసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి - రాజమల్లు,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్, సాయిరి మహేందర్, పన్నాల రాములు, చిలుక సతీష్, వెగోలం అబ్బయ్య గౌడ్, రవి,సంతోష్ రావు, సంతోష్ రావు, సత్యం,



అమ్ముల రమేష్, శేఖర్,మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం...

పాలకుర్తి, నవంబర్03(తెలంగాణ పత్రిక): అక్టోబర్ 30న మరణించిన వావిలాల గ్రామం రెడ్డిమల్ల శారద కుటుంబ సభ్యులకి హైదరాబాద్ వాస్తవ్యులు బొండాడ ఇంజనీరింగ్ లిమిటెడ్ వ్యవస్థాపకులు రాఘవేంద్ర రావు 1,25,000 రూపాయలు అందిచడం జరిగింది.తను ఉద్యోగం చేస్తున్న యజమాని దృష్టికి ఇటీవల మరణించిన రెడ్డిమల్ల శారద కుటుంబ స్థితిగతులు, పిల్లల గురించి చెప్పి వారి యజమాని ద్వారా 1,25,000 సహాయం అందజేశారు .గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు.



## జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మత్తు పనులు

చేర్యాల, నవంబర్ 03, (తెలంగాణ పత్రిక): ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని పోతిరెడ్డిపల్లి, పెదరాజుపేట గ్రామాల మధ్య ఉన్న మట్టి రోడ్డును మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మట్టి రోడ్డు గుంతలు గుంతలుగా ఉండడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని అన్నారు. ప్రజల సౌకర్యార్థం ఫౌండేషన్ తరపున ఈ మరమ్మత్తు పనులు చేపట్టినట్లు వారు తెలిపారు.



## గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే....

తొగుట, నవంబర్ 03, (తెలంగాణ పత్రిక): తొగుట మండలంలోని వెంకట్రావుపేటకు చెందిన బిఆర్ఎస్ యూత్ లీడర్ పిట్ల వెంకటేష్ ఆదివారం నూతన గృహప్రవేశ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే గృహప్రవేశ సంబరాల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, తగరం అశోక్, నాయకులు వేల్పుల స్వామి, బండారు స్వామి గౌడ్, పిట్ల వెంకటయ్య, పాత్కుల బాలేష్, ఈదుగళ్ల పర్శరాములు, నర్సింహారెడ్డి, ఎంగలి నరేందర్, అజాం, ప్రభాకర్ రెడ్డి, బెజ్జనమైన శ్రీనివాస్, ఎర్రోళ్ల చంద్రం, సుతారి రాంబాబు, బాలేష్, షాదుల్, పోచయ్య, మహేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## కురుమల రాజ్యాధికారానికి మల్కాజ్గిరి ఎంపి ఈటెల రాజేందర్ హామీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 3 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ కురుమ సంఘం నూతనంగా ఎన్నికైన కమిటీ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి గొంగడి ,రుమాలు ,శాలువాలతో సత్కరించి దీపావళి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమల రాజ్యాధికారానికి కృషిచెస్తానని హామీఇచ్చారు విధ్యా అభివృద్ధి గురించి అదేవిధంగా పార్టీ పోస్టులలో రాజకీయముగా ప్రాధాన్యత కల్పిస్తానని కురుమలకుహామీ ఇచ్చారు.ఈ కార్యక్రమములో బిజెపి రాష్ట్ర నాయకులు గొరిగె కృష్ణ, కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గొరిగె మల్లేష్ కురుమ మల్కాజగిరి పార్లమెంట్ బీజేవైఎం ఇంచార్జ్ రెవెల్లి రాజు కురుమ వెలుగు గుట్ట దేవస్థానం చైర్మన్ జన్ని రఘు కురుమ, డైరెక్టర్ సోము జంగయ్య కురుమ,ప్రెసిడెంట్వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర కార్యదార్శి , యూత్ ప్రెసిడెంట్ ల ను శాలవతో సత్కరించారు.అధ్యక్షులు చిందం వెంకటేశ్ కురుమ. వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ , ఉపాధ్యక్షులు గొరిగె మహేష్ కురుమ, నర్రి మహేందర్ కురుమ, కొల్లు ఐలయ్య కురుమ బట్కిరి బీరప్పకురుమ ,మోటే నరసింహ కురుమ,గొరిగె ఐలయ్య కురుమ,గొరిగె నర్సిమ



కురుమ,గొరిగే వెంకటేష్ కురుమఉప్పల్ కురుమ యువత కమిటి అధ్యక్షులు ముత్యంగారి రాకేష్ కురుమ. ప్రధాన కార్యదర్శి కరికే మహేష్ కురుమ మరాటి శ్రీనివాస్ కురుమ , పాట రాజశ్రీ మహేష్ కురుమ ,ఎర్ర మహేందర్ కురుమ లు పాల్గొన్నారు.

## చిన్న జీయర్ స్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి,నవంబర్03 (తెలంగాణ పత్రిక)బీవేద గురువు, ఉపదేశకుడు, శ్రీవైష్ణవ ప్రముఖుడు శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి జన్మదినం సందర్భంగా ముంచింతలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని వారికీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వారి ఆశీస్సులు తీసుకున్న మాజీ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.



## నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే

### - మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

నస్పూర్, నవంబర్ 3, తెలంగాణ పత్రిక: మంచిర్యాల నియోజకవర్గం లోని నస్పూర్ మున్సిపాలిటీ లో క్రిష్ణ కాలనీ కి చెందిన గంగిపల్లి కుమారస్వామి అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా వెనకబడిన కుటుంబానికి చెందినవాడు కావడం వల్ల తన ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న చిందం మల్లేష్, ఆడపు శ్యామల, రాగిడి రాజు, ఎండి రహీం లు ఆరోగ్య ఖర్చుల నిమిత్తం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు కు తెలియజేయడంతో స్పందించిన ఎమ్మెల్యే సుమారు లక్ష రూపాయల "ఎల్. ఓ. సి" ని వారి కుటుంబ సభ్యులకు అందజేసిన అనంతరం తన నివాసంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు అండగా నిలిస్తుందని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్



రావు అన్నారు. ఎల్. ఒ. సి తీసుకున్న గంగిపల్లి కుమారస్వామి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్లపై వడ్లు ఆరబెట్టరాదు :సిఐ మహేందర్ రెడ్డి

### -వడ్లకుప్పలతో వాహనదారులకు ఇబ్బందులు

పాలకుర్తి నవంబర్ 3 తెలంగాణ పత్రిక జనగామ జిల్లా పాలకుర్తి మండలం కేంద్రం నుండి వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్ల పైన రైతులు వడ్లు ఆరబెట్టడం వల్ల వాహనదారులకు ప్రమాదాలు జరుగుతాయని తక్షణమే రోడ్లపై ఆరబెట్టిన వడ్ల కుప్పలను తొలగించాలని రైతులను సిఐ మహేందర్ రెడ్డి ఆదేశించడం జరిగింది. వడ్ల కుప్పలు ఇంకెక్కడైనా ఆరబెట్టాలని రైతులకు తెలుపగా, రైతులు కూడా సానుకూలంగా స్పందించి వడ్ల కుప్పలను తొలగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మహేందర్ రెడ్డి తో పాటు పోలీస్ కానిస్టేబుల్స్ కూడా పాల్గొన్నారు.



## శ్రీ శ్రీనివాస ఆటోమొబైల్ షాప్'ను సందర్శించి శుభాకాంక్షలు తెలియజేసిన డా.జిల్లెల చిన్నారెడ్డి

తెలంగాణ పత్రిక నవంబర్ 3 పెబ్బేరు పట్టణ కేంద్రంలో శ్రీ శ్రీనివాస ఆటోమొబైల్ కార్ స్పేర్ పార్ట్స్ ను సందర్శించి నిర్వాహకులు పాతపల్లి చంద్రశేఖర్'ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి అభినందించడం జరిగింది. రాజకీయాలతో పాటు వ్యాపారంగంలో విజయవంతంగా ముందుకు నడవాలని ఆకాంక్షింస్తున్న అన్ని అభినందించారు, ఇట్టి కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, మాజీ పెబ్బేర్ మార్కెట్ యార్డు చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, రాంపురం సహదేవుడు, మాజీ ఎంపిటిసి సభ్యులు మన్యం, తోమాలపల్లి కృపాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్ సుగురు రాజశేఖర్ గౌడ్, వెంకటరత్నం నాయుడు, రాజు నాయక్, మార్కెట్ డైరెక్టర్ కృష్ణయ్య, విజయ్ గౌడ్,దేవన్న గౌడ్ తిప్పాయిపల్లి ఎల్లస్వామి నాయుడు, నవీన్ కుమార్ గౌడ్, బొట్టు



శ్రీను ,పి అనిల్ నరేష్ జక్కుల సురేష్, ఆనంద్ సాగర్ శ్రీకాంత్ దిశేందర్, టి శివ, హైదరాబాద్ మోటార్స్ హుస్సేన్ బిసన్న రాఘవేంద్ర, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మెస్ చార్జీలు పెంచడంపట్ల సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన విద్యార్థులు





గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 03, (తెలంగాణ పత్రిక): విద్యార్థులకు మెస్ చార్జీలను పెంచిన సందర్భంగా గజ్వేల్ లోని బాలికల ఎడ్యుకేషన్ హబ్ లో ఆదివారం విద్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్లేకార్డులతో సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు.

## మానవ సేవే మాధవ సేవ.. నెర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా ఐ క్యాంప్ ఉచిత హెూమియో శిబిరం,




మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 3( తెలంగాణ పత్రిక)నెర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ చైర్మన్ నెర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజసేవ ను అలవర్చుకోవాలి, నా తండ్రి, బాలయ్య చెల్లెలు భాగ్యలక్ష్మి ల పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి పలు కాలనీలలో అనేక మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేసి కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నాం , ఉప్పల్ నియోజకవర్గం లో ఉచిత కంటి శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాం, ముఖ్యంగా వికలాంగులకు వీల్ చైర్లను వృద్ధులకు వితంతువులకు చీరల పంపిణీ, బీసీ ఎస్టీ హాస్టల్ లో మా ట్రస్టు ద్వారా సహాయం అందిస్తున్నాం, సమాజానికి ఏ విధంగానైనా మా వంతు సహాయం అందించడానికి నేర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ ఏర్పాటు చేశామ్ ప్రార్థించే పెదవుల కన్నా సేవ చేసే చేతులే మిన్న పదిమందికి సేవ చేయడంలోనే మన జీవితానికి సార్థకత లభిస్తుంది జనం కోసం జీవిద్దాం ప్రజాసేవకే అంకితం అవుదాం మనల్ని మర్చిపోకుండా ఉండేందుకే మానవ సేవలో నిమగ్నమవుదాం అనే మాటని ఆదర్శంగా తీసుకొని ఈ కార్యక్రమాలను చేస్తున్నాం అని ట్రస్ట్ చైర్మన్ నేర్ధం భాస్కర్ గౌడ్ అన్నారు ,ఆదివారం ఉదయం 10:30 గంటలకు నెర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా ఐ ఉచిత హెూమియో క్యాంపును ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదర్శనగర్ లోని నోవా కల్యాణ మండపం లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి నెర్ధం బాలయ్య, భాగ్యలక్ష్మిల ఫోటోలకు పూలమాలలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, చిలక నగర్ టిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ నెర్ధం ప్రసాద్ నెర్ధం రాజు తదితరులు పాల్గొనగా డాక్టర్ ఎంఎస్ రాజు డాక్టర్ నేర్ధం మనుషా గౌడ్ లు వచ్చిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షతోపాటు ఆరోగ్య సమస్యలను తెలుసుకొని వారికి అవసరమైన మందులను హెూమియోపతి ఔషధాలను కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు,

## ఇచ్చోడ సిఐ ఔదార్యం...

### - తల్లి దూరమైన పసి బాబు పాల కోసం ఆవు దూడ అందజేత



తెలంగాణ దినపత్రిక నవంబర్ 3 ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ పరిధిలోని తల మడుగు మండలం పల్లి బి గ్రామానికి చెందిన మేస్రం రేణుకా అనే ఆదివాసి గర్భిణీ మహిళ ఇటీవల బాబుకు జన్మనిచ్చి అనారోగ్యం తో మృతి చెందడం తో బాబు పాలకోసం, పోషణ కోసం ఇబ్బందులు తెలుసుకున్న ఇచ్చోడ సిఐ భీమేష్ పసి బాబు తండ్రి మెస్రం మారుతి ని ఇచ్చోడ గోశాల కు శనివారం పిలిపించి బాబు పాల కోసం..పోషణ కోసం ఆవు దూడ ను అందజేశారు.సిఐ గారు చేసిన ఈ సహాయానికి మారుతి సిఐ గారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇచ్చోడ గోశాల నిర్వాహకులు ఐద రాజేష్ తది తరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రికార్డ్ స్థాయిలో దూసుకుపోతున్న బిజెపి

### - డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట నవంబర్ 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట నియోజకవర్గం లో రాష్ట్ర పార్టీ ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేసుకొని సభ్యత్వంలో రికార్డ్ స్థాయిలో దూసుకుపోతున్న బిజెపి సెప్టెంబర్ 2 వ తేదీ నుంచి తలపెట్టిన బీజేపీ(బి జె పి) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని 22500 సభ్యత్వలతో విజయవంతం చేస్తున్నారని బిజెపి పార్టీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... దేశంలోనే నెంబర్వన్ స్థానంలో ఉన్న బీజేపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేస్తూ.మోడీ నాయకత్వం దేశానికి అవసరమని ప్రజలు గుర్తించారని, అందుకే మూడోసారి ప్రధానిగా అవకాశం ఇచ్చారన్నారు.10 సంవత్సరాల క్రితం అభివృద్ధిలో, మౌలిక వసతుల కల్పనలో 70 ఏళ్ళ పాలించిన కాంగ్రెస్ విఫలమైందని, ఉచిత బియ్యం, ఉచిత గ్యాస్, ముద్ర రుణాల వంటి సంక్షేమ పథకాలను బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. బీజేపీలో సభ్యునిగా చేరడం ప్రతి ఒక్కరికి గౌరవమన్నారు. సభ్యత్వ నమోదులో జిల్లాలోనే నర్సంపేట నియోజకవర్గం మొదటి స్థానంలో నిలుస్తుందన్న నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీలో సభ్యత్వం కొత్త కార్యక్రమం కాదని అన్నారు యువతను అత్యధికంగా సభ్యత్వంలో భాగస్వామ్యం చేశామన్నారు. తెలంగాణలో 2028లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు క్రియాశీల సభ్యత్వం నర్సంపేట నియోజకవర్గం నుండి 145 మంది క్రియాశీల సభ్యత్వం పొందారు అని అన్నారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి అహర్నిశలు కష్టపడి పని చేసిన మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు మరియు వివిధ మోర్చాల నాయకులకు, మహిళా మోర్చ సోదరీమణులకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు..రానున్న గ్రామపంచాయతీ ఎలక్షన్లో 100కు 100% ప్రతి గ్రామము నుండి సర్పంచ్ అభ్యర్థులు మరియు పోటీ బరిలో నిలబడతారని అన్నారు ఈసారి గ్రామపంచాయతీ ఎలక్షన్ లో అత్యధిక శాతం యువతకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామన్నారు.ఇట్టి కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు భానోత్ వీరన్న, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి,17వ వార్డు కౌన్సిలర్ గోల్యా నాయక్, దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు నేదురు రాజేందర్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కొంపెల్లి రాజేందర్,గూడూరు సందీప్, వరంగల్ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చ జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు,



నర్సంపేట మండల ప్రధాన కార్యదర్శి తాళ్ళపెల్లి రాము, కొనుకటీ నవీన్, తౌటం నిశాంత్,వరంగల్ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత, నర్సంపేట పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మార్త సంధ్యారాణి,సీనియర్ నాయకులు పొదిళ్ల రామచందర్ మరియు బిజెపి కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందాలి

### - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవంబర్ 3 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా స్టాపర్ వంద శాతం గర్భిణీల నమోదు చేయాలి ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరగాలిలి లలో మందులు అందుబాటులో ఉండాలి టీం ఎప్పటికప్పుడు టెస్ట్ లను చేయాలివైద్య శాఖ కు సంబందించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూఆదివారం మెదక్ జిల్లా మనోరా బాద్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి సమయపాలన పాటించాలని, అన్ని సబ్ సెంటర్ , జిల్లా ఆసుపత్రిలో ప్రజల కు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు రోజుకి రెండు ల వైద్య అధికారులతో, ఆశలతో గర్భిణీ నమోదు తదితర అంశాల లో మెరుగైన సేవలు అందేలా సమీక్షించాలని అన్నారు.అలాగే వైద్య అధికారులు సబ్ సెంటర్ సిబ్బంది తో రివ్యూ చేసుకోవాలన్నారు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు అంగన్వాడీ,ప్రభుత్వ పాఠశాల లో 1 సంవత్సరం నుండి 15 సంవత్సరాలు గల విద్యార్థులన టీం క్షుణ్ణంగా పరిశీలించి... వారి ఆరోగ్య పరిస్థితుల



పైన నివేదిక సమర్పించాలన్నారు ప్రభుత్వ ఆసుపత్రి లోనే సాధారణ ప్రసవాలు జరగాలని....ప్రయివేట్ ఆసుపత్రి లో అధిక సంఖ్య లో సి సెక్షన్ లు జరుగుతున్నాయని... దీని మీద వైద్య శాఖ అధికారులు దృష్టి పెట్టాలన్నారు ప్రైవేట్ గైనకాలజిస్ట్ డాక్టర్స్ , సిబ్బంది కి ప్రసూతి సేవలపై ఇచ్చి సాధారణ ప్రసవాలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు సబ్ సెంటర్ , పి హెచ్ సి లా వారీగా



వైద్య సేవలు మెరుగు పడాలన్నారు వచ్చే నెల 5 వ తేదీ వరకు వంద శాతం ఎన్సిడి స్క్రీనింగ్ సేవలు పూర్తి చేయ్యాలన్నారు ఆర్ బి ఎస్ కే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ అమలు చేయాలన్నారు ప్రతి పీహెచ్సీలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# సుల్తానాబాద్లో ఎస్జిఎఫ్ జిల్లా స్థాయి ఖోఖో పోటీలు

### - గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం.

సుల్తానాబాద్,నవంబర్–03 (తెలంగాణ పత్రిక) : పెద్దపల్లి జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ ఖో ఖో క్రీడా పోటీలు ఆదివారం సుల్తానాబాద్ సేయింట్ మేరీస్ పాఠశాలలో ఉత్సాహంగా జరిగాయి. జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ అండర్ 17 బాల బాలికల ఖో ఖో పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు,ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ తదితరులు క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు,ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. సుల్తానాబాద్ పట్టణం క్రీడలకు పుట్టినిల్లు అని, గెల్లు మధుకర్ ఖో ఖో క్రీడలో అంతర్జాతీయస్థాయిలో పాల్గొని మన సుల్తానాబాద్ కు మంచి పేరు తీసుకొచ్చాడని, విద్యార్థులు క్రీడల పై దృష్టి సారించి జిల్లాకు పలు పథకాలు సాధించాలని సూచించారు.మన రాష్ట్రంలో క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని అన్నారు.17 సంవత్సరాల బాలుర విభాగంలో మంథని మొదటి బహుమతి సాధించగా, సుల్తానాబాద్



రెండవ బహుమతి సాధించారు. బాలికల విభాగంలో సుల్తానాబాద్ మొదటి బహుమతి సాధించగా పెద్దపల్లి రెండవ బహుమతి సాధించారు. పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పేట అధ్యక్షులు సురేందర్, కార్యదర్శి దాసరి రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ శౌరెడ్డి, అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధూకర్, జోన్ కార్యదర్శులు మాధురి,ఫిజికల్ డైరెక్టర్స్ దాసరి ప్రసాద్, షఫీ,ప్రణయ్, సంధ్య,మాధవి, ఇక్బాల్,ఆజ్జు, ప్రవీణ్,రాకేష్, భాస్కర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# యువత రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయం..

### - మన ఉగాది సిండికేట్ ఆధ్వర్యంలో 5వ సారి రక్తదాన శిబిరం..

### -ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర,చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 3. తెలంగాణ పత్రికదోమకొండ మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ మందిరంలో మన ఉగాది సిండికేట్ ఆధ్వర్యంలో 5వ సారి రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుండి రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్న నిర్వాహకులు బలే సురేందర్ మ్యాక నాగరాజులను సన్మానించడం జరిగింది.వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఇప్పటివరకు లేవని మానవత్వంతో రక్తదాతలు ముందుకు వచ్చినప్పుడే ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడవచ్చునని అన్నారు,దేశంలోనే తల సేమియా చిన్నారులకు అత్యధిక యూనిట్ల రక్తాన్ని అందజేసిన ఘనత కామారెడ్డి జిల్లాకే దక్కడం




జరిగిందని,అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావలసిన రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని అన్నారు.రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతలకు అభినందనలు తెలియజేసి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు జమీల్ అహ్మద్, మన ఉగాది సిండికేట్ సభ్యులు,ప్రభుత్వ వైద్యశాల రక్తనిధి కేంద్రం టెక్నీషియన్లు అమర్,నూర్ సింగ్,పోశెట్టిలు పాల్గొనడం జరిగింది.



## ఉమ్మడి పాలమూరు జిల్లా కబడ్డీ టోర్నమెంట్‌లో పుల్గర్ చర్ల గ్రామ జట్టుకు ద్వితీయ బహుమతి




తెలంగాణ పత్రిక నవంబర్ 3 వీపనగండ్ల మండల కేంద్రంలో ముంత మల్లయ్య ఆద్వర్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ దీపావళి మరియు గంగమ్మ జాతర సందర్భంగా నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్లో వీపనగండ్ల మండలం పుల్గర్ చర్లకు గ్రామ జట్టు ద్వితీయ బహుమతి వచ్చింది ఈ సందర్భంగా కబడ్డీ జట్టు కెప్టెన్ సుభాన్ మాట్లాడుతు ఈ విజయం మా కబడ్డీ జట్టుకు అకింతం అన్నారు ఈ విజయానీ గ్రామస్థులు క్రీడాకారులకు అభినందనలు తలియజేశారు.

## జంగా రాఘవ రెడ్డి గారి కుమార్తె వివాహ వేడుకలు నూతన వధూవరులను ఆశీర్వాదించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 3 ( తెలంగాణ పత్రిక)కాజిపేట్ మండలం మడికొండ సత్యసాయి కన్వెన్షన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ గ్రోయర్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి కుమార్తె వివాహా నికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్బంగా నూతన వధూవరులైన డాక్టర్ నికితా రెడ్డి– డాక్టర్ అవినాష్ రెడ్డి లను ఆశీర్వాదించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 3 ( తెలంగాణ పత్రిక)కార్తీక మాసం సందర్భంగా ఆదివారం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఆశీర్వచన చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, మహేష్ గౌడ్ భూపాల్ రెడ్డి ,విట్టల్ యాదవ్ తదితరులు.

# పండించిన పంటకు మద్దతు ధర లేదు

### -మాజి మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



నంగునూరు, నవంబర్ 3 (తెలంగాణ పత్రిక):రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు కనీస మద్దతు ధర దక్కడం లేదని సిద్దిపేట శాసనసభ్యులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కేంద్రానికి వడ్లు తెచ్చి నెల రోజుల అవుతున్నా కొనేటోళ్ళు లేరు, కనీసం పట్టించుకొనే నాథుడు లేదని రైతులు తమ గోడును వెళ్ళ బోసుకున్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతు బందు వచ్చింది. వడ్లు కొనుగోలు కేంద్రానికి తేగానే అమ్ముడు పోతుండే అని రైతులు వాపోయారు. అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ ..కేసీఆర్ హయాంలో వడ్లు కల్లాలకు రాకముందే గోనే సంచులు పంపించి, మిల్లర్లతో మాట్లాడి, ధ్యాన్యాన్ని తరలించేందుకు లారీలను ఏర్పాటు చేసి రైతుల నుంచి వడ్లు కొనుగోలు చేశామన్నారు. రేవంత్ సర్కార్ నెల రోజులైనా వడ్లు కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. కోతులు, పందికొక్కులు వడ్లను నాశనం చేస్తున్నాయి, రైతులంతా ఇంటికి వెళ్లకుండా కళ్లాల వద్ద కాపలా ఉండాల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు. ఎన్నికలప్పుడు రేవంత్ రెడ్డి రైతుల మద్దతు కోరాడు. కానీ ఇప్పుడు వడ్లకు కనీస మద్దతు ధర ఇవ్వడం లేదన్నారు. జగిత్యాల, మహబూబాబాద్, సూర్యాపేట, రాజన్నసిరిసిల్ల జిల్లాలలో రైతులంతా రోడ్కెక్కి ధర్నాలు చేస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులను రోడ్డుపై పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఓట్లు కావాలి కానీ, రైతుల వడ్లు కొనవా రేవంత్‌రెడ్డి అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ఒక్క రోజైనా వడ్ల కొనుగోలుపై సమీక్ష చేపట్టానావా? అంటూ ముఖ్యమంత్రిని నిలదీశారు.ఓట్లప్పుడు ఊరురా తిరిగిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఎందుకు రైతుల దగ్గరికి వెళ్లడం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల బాధలు, కష్టాలు తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు జరుగుతున్నదీ లేనిది అటు ముఖ్యమంత్రి గానీ, మంత్రులు గానీ ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదన్నారు.కేసీఆర్ రైతుబందు రెండు సార్లు ఇస్తే.. మూడుసార్లు ఇవ్వాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేసిండు, కానీ ఆయన ముఖ్యమంత్రి అయ్యాక ఒక్కసారి కూడా రైతుబందు ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో మొక్కజొన్నలు కొనే దిక్కు లేదని, కొనుగోలు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయలేదన్నారు. రూ.7,521లకు కొనుగోలు చేయాల్సిన పత్తిని రైతులు కేవలం రూ.5000లకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఉందన్నారు. వడ్లను రూ.1,800లకే అమ్ముకోవాల్సిన పరిస్థితులు దాపురించాయన్నారు. రైతులు పంట పండించుకునేందుకు కష్టపడాలి, పండించిన పంటను అమ్ముకునేందుకు కూడా కష్టపడాలా ? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇంకా 22 లక్షల మందికి రుణమాఫీ కాలేదని చెప్పారు. వంద కారణాలు చూపించి చాలా మందికి రుణమాఫీ చేయలేదన్నారు. కరోనా మహమ్మారి సమయంలో కూడా కేసీఆర్ రైతు బందు డబ్బులు రైతుల ఖాతాల్లో వేశారని గుర్తు చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో సోయాబీన్ కొనుగోలు చేసిన ప్రభుత్వం రెండు నెలలైనా డబ్బులు ఇవ్వలేదని, దీంతో చాలా మంది రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని వాపోయారు. వాన కాలంలో సిద్దిపేట జిల్లాలో 3.60 లక్షల ఎకరాల్లో వరి సాగు అయ్యిందని చెప్పారు. తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండుతాయి కానీ ఇప్పటి వరకు అధికారులు వెయ్యి మెట్రిక్ టన్నుల వడ్లు కూడా కొనుగోలు చేయలేదని చెప్పారు. కేసీఆర్ హయాంలో మంత్రులు, ఎమ్మెల్యేల జీతాలు ఆపి మరీ.. రైతులకు రైతుబందు డబ్బులు వేశారన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 11 విడతలుగా రూ. 72,815కోట్లు రైతు బందు డబ్బులు వేశారన్నారు.



రైతులకు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు ఇచ్చే సోయి ప్రభుత్వానికి లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు కొనుగోలు కేంద్రాల్లోకి వెళ్లి వడ్ల కొనుగోలు తీరును పరిశీలించాలని డిమాండ్ చేశారు. రైతులకు మద్ధతు ధరతో పాటు రూ.500ల బోనస్ ఇవ్వాలన్నారు. లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు చేపట్టి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. హరీశ్ రావు వెంట జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, దువ్వల మల్లయ్య, అనగోని లింగం గౌడ్, కోల రమేశ్ గౌడ్, బిక్షపతి నాయక్ తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

### - 5న జరిగే మండల మహాసభను జయప్రదం చేయండి



కొండపాక, నవంబర్ 03, (తెలంగాణ పత్రిక):ఉమ్మడి కొండపాక మండలంలోని దుద్దెడ గ్రామంలోని ముదిరాజ్ భవనంలో జరిగే మండల సిపిఎం 4వ మహాసభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నర్సయ్య పిలుపునిచ్చారు. ఆదివారం రోజున సిపిఎం పార్టీ మండల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్ నర్సయ్య మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ రిటైల్ ధరలను నిత్యవసర సరుకుల ధరలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో ప్రజలు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో అనేక ఇబ్బందులు పడుతున్నా, పాలన గాలికి వదిలేసి విదేశీ పర్యటనలు విద్వేష ప్రసంగాలతో ప్రజలను రెచ్చగొట్టి పాలన కొనసాగిస్తున్నారని వారు విమర్శించారు.అంతర్జాతీయ మార్కెట్లో ధరలు తగ్గినప్పటికీ మన దేశంలో మాత్రం పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గియకుండా ఆయిల్ కంపెనీలకు కోట్లాది రూపాయలు లాభాలు చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వ వ్యవహరిస్తుందని మండిపడ్డారు.కార్మిక, కర్షకుల సమస్యలను గాలికి వదిలేసి రైతాంగానికి గిట్టు బటు ధరలేదు.కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వటం లేదన్నారు.4లేబరు కోడ్లు తెచ్చి కార్మికుల హక్కులను కాలరాసి రోడ్డున వేస్తున్నారని వెంటనే లేబరు కోడ్లను రద్దు చేయాలన్నారు. నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరిగి ఆకాశం అంటుతున్న వాటి ఊసే ఎత్తకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగుతుందని దీనితో పేద మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజా సమస్యలను పట్టించుకోకుండా పరిపాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ మాసభలో భవిష్యత్తు విధానాలపై చర్చించే పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. పేదలపై భారాలు మోపుతూ కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో అనేక హామీలు ఇచ్చి అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు రైతులకు ఇప్పటివరకు రైతుబంధు వేయలేదని ఎన్నికలలో హామీ ఇచ్చినట్లుగా అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగపతి నాగరాజు, నర్ర ప్రతాపరెడ్డి, కిష్టయ్య, కొమురయ్య, శ్రీనివాస్, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# 2002-2003పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రాయికల్ నవంబర్ 3(తెలంగాణ ప్రతిక): ప్రగతి హై స్కూల్ 2002-03 లో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని పట్టణంలోని ఆర్.ఆర్ ఏసి కన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాలే శేఖర్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో ఆపద సమయంలో తోటి స్నేహితులకు సహకారాన్ని అందించాలని సూచించారు.అనంతరం ఉపాధ్యాయులు,విద్యార్థులు గత స్మృతులను స్మరించుకున్నారు.. ఈ సందర్భంగా ఎక్కడెక్కడోస్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలునెమరు వేసుకున్నారు. 21 సంవత్సరాల తర్వాతకలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొనివారి జీవన, స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో ఆనందంగా గడిపారు.అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానించారు.



## తన్నీరు హరీష్ రావు ని కలిసిన తెలంగాణ పత్రిక చిన్నకోడూరు మండల జర్నలిస్ట్

చిన్నకోడూర్. తెలంగాణ పత్రిక. నవంబర్. 3సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల.తెలంగాణ పత్రిక జర్నలిస్ట్ జంగాపల్లి స్వామి ముదిరాజ్ టిఆర్ఎస్ పార్టీ సిద్దిపేట్ క్యాంప్ ఆఫీసులో తన్నీరు హరీష్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసిన చిన్నకోడూరు మండల జర్నలిస్ట్.ఈ సందర్భంగా హరీష్ రావు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాజంలో విలేకరుల పాత్ర అమోఘమని హరీష్ రావు సందర్భంగా మాట్లాడారు నిజాలను నిర్భయంగా. నాలుగు గోడల మధ్యలో ఉన్న విషయాలను సమాజానికి తెలియపరచడమే విలేకరుల పాత్ర అని హరీష్ రావు ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో తెలంగాణ పత్రిక చిన్నకోడూరు మండల జర్నలిస్ట్.



జంగాపల్లి స్వామి ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, భోగి రామచంద్రం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## న్యూ అంబేద్కర్ నగర్లో పెండింగ్లో ఉన్న రోడ్లను 20 లక్షల వ్యయంతో శంకుస్థాపన

### - ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక )న్యూ అంబేద్కర్ నగర్లో ఇప్పటివరకు భూగర్భ డ్రైనేజీలు పూర్తిగా కొత్తవి ఏర్పాటు చేయడం జరిగింది అలాగే మంచినీటి సమస్యలు పరిష్కరించడానికి కొత్త పైప్ లైన్లు వేయడం జరిగింది అలాగే దాదాపు అన్ని వీధుల్లో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయడం జరిగింది. మిగిలిన రెండు వీధుల్లో సిమెంట్ రోడ్డు పనులు చాలాకాలంగా పెండింగ్లో ఉన్నాయి. పెండింగ్ రోడ్లను ఆదివారం సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో సిమెంటు రోడ్లు నిర్మాణ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేకర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ మిట్టల్ యాదవ్ భూపాల్ రెడ్డి బుచ్చన్న గౌడ్ రామకృష్ణ అశోక్ గణేష్ మంగోల్ శివ రామచందర్ మారయ్య పాండు నాయక్ రాజేష్ శివ రవి మహేష్ అశోక్ ఆశన్న దానం వినయ్ హరిప్రసాద్ కాలనీవాసులు అంజి షర్ఫుద్దీన్ సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు



### ఫ్యాషన్ బ్రిలియెన్స్‌తో

# ప్రగ్యా జైస్వాల్

నటి ప్రగ్యా జైస్వాల్ చలనచిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేస్తోంది మరియు ఆమె స్టైల్ సెన్స్ ఆమెకు పెరుగుతున్న కీర్తిని జోడిస్తుంది. ప్రతి ప్రదర్శనతో, ఆమె తన ప్రతిభను నటనలోనే కాకుండా ఫ్యాషన్‌లో కూడా ప్రదర్శిస్తుంది. ఆమె ఇటీవలి ఫోటోలు ఆమె బోల్డ్ మరియు సొగసైన ఎంపికలను చూపుతాయి, సాంప్రదాయ మరియు ఆధునిక శైలులను మిళితం చేయడంలో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తాయి. వర్క్ ఫ్రంట్‌లో, ప్రగ్యా అద్భుతమైన ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉంది. ఆమె ఇటీవల ముదస్సర్ అజీజ్ దర్శకత్వం వహించిన "ఖేల్ ఖేల్ మే" చిత్రంలో నైనా తన్వర్ పాత్రను పోషించింది. ఈ చిత్రంలో అక్షయ్ కుమార్, అమ్మీ విర్క్ మరియు వాణి కపూర్ వంటి ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. సిరీస్ ఫిల్మ్స్ మరియు వాకావో ఫిల్మ్స్ ద్వారా విడుదలైన ఈ చిత్రం పరిశ్రమలో ప్రగ్యా పేరు ప్రతిష్టలు పెరగడానికి దోహదపడింది. తన తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో, ప్రగ్యా ప్రకాశవంతమైన ఎరుపు రంగు దుస్తులలో ఆమె ఫ్యాషన్ సెన్సిబిలిటీని ఖచ్చితంగా హైలైట్ చేస్తుంది.

"ఇందులో కొంచెం, కొంచెం" అనే శీర్షిక, ఆమె శైలి పట్ల ఉల్లాసభరితమైన విధానాన్ని సూచిస్తుంది. ఈ సరళత, ఆమె రంగు ఎంపికతో కలిపి, ఫోటో యొక్క సొగసైన నేపథ్యానికి వ్యతిరేకంగా అందమైన వ్యత్యాసాన్ని సృష్టిస్తుంది. ఆమె దుస్తులు మరియు సెట్టింగ్ కలయిక ఆమె దయ మరియు ఆధునికతను నొక్కి చెబుతుంది. అభిమానులు ఆమె స్టైల్‌ని మెచ్చుకుంటూ, ప్రశంసల వర్షం కురిపించారు.

# పింక్ బ్యూటీలో శామా మెరుపు మురిపం..

బాలీవుడ్ హాట్ బ్యూటీ శామా సికిందర్ ఇన్‌న్ స్టా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. నిత్యం డిజైనర్ దుస్తుల్లో శామా సెగలు నె ట్టింట చర్చకొస్తుంటాయి. ఎలివేషన్ లో తనదైన మార్క్ తప్పనిసరి ఎన్నోసార్లు ప్రూవ్ చేసింది. హీటెక్కించే ఘాటు ఫోజులతోకుర్రకారుని అలరించడం అమ్మడి ప్రత్యేకత. డిజైనర్ దుస్తులేసినా.. సంప్రదాయ దుస్తులైనా షామా అందానికి కుర్రాళ్లంతా ఫిదా అవ్వాల్సిందే. మార్కెట్ లో పోటీని తట్టుకుని నిలవాలంటే? ఆ మాత్రం తప్పదంటూ ముందుకు సాగిపోతుంది. సినిమా ఛాన్సులు తగ్గినా ఇంకా మీడియాలో ఫాంలో కనిపిస్తుందంటే? కారణం ఈ రకమైన ఎలి వేషన్లు అనడంలో ఎలాంటి సందేహం లేదు. తాజాగా అమ్మడు గులాబీ వర్ణం టైట్ ఫిట్ దుస్తుల్లో సెగలు పుట్టిస్తోన్న వైనానికి ఫిదా అవ్వాల్సిందే. పింక్ దుస్తులపై మ్యాచింగ్ యాక్సరసీస్..అమ్మడి అలంకరణ ప్రతీది శామిని మరింత అందంగా తీర్చిదిద్దాయి. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఈ ఫోటో పై ఇంట్రెస్టింగ్ కామెంట్ కూడా వదిలింది. మీరు నన్ను చూస్తున్నారా? లేదా? నేనుమీ ద్వారా చూస్తున్నానా! అ ంట చమత్కరించింది. మరి ఎవరు ఎవరి ద్వారా చూస్తున్నారా? కు ర్రాళ్లంతా కామెంట్ బాక్స్‌లో చెప్పాల్సిన సమయం వచ్చేసింది. ఎ లాంటి కామెంట్లు వస్తాయో చూద్దాం. కానీ శామా అందానికి కుర్రాళ్లం తా ఫిదా అవుతున్నారు. తమదైన శైలిలో ప్రపోజల్స్ గుప్పిస్తున్నారు. ఇక షామా కెరీర్ సంగతి చూస్తే ప్రేమ్ అగాన్ సినిమాతో బాలీవుడ్ లోఎంట్రీ ఇచ్చింది.ఆతర్వాత -మన్..ది డెడ్లీ పార్ట్..బస్తీ..దూమ్ ధడాకా..కాంట్రాక్ట్ ..సెక్సాహెూలిక్ లాంటి సినిమాల్లో నటించింది.





### కైపెక్కిస్తున్న

# కీర్తి సురేష్..

తెలుగులో నేను శైలజతో హీరోయిన్ గా పరిచయమైన ఈ భామ.. తొలి తోనే ప్రేక్షకులకు దగ్గరయింది. ఆతర్వాత వరుసగా తెలుగులో అవకాశాలు అందుకుంది. బ్యాక్ టు బ్యాక్ కుర్రహీరోల సరసన లు చేసింది. తెలుగులో తక్కువ సమయంలో క్రేజ్ తెచ్చుకున్న భామల్లో కీర్తిసురేష్ ఒకరు. కీర్తి సురేష్..తెలుగు, తమిళం భాషలలో వరుస లు చేస్తూ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టింది. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంటుంది. తెలుగులో నేను శైలజ తో హీరోయిన్ గా పరిచయమైన ఈ భామ.. తొలి తోనే ప్రేక్షకులకు దగ్గరయింది. ఆతర్వాత వరుసగా తెలుగులో అవకాశాలు అందుకుంది.

బ్యాక్ టు బ్యాక్ కుర్రహీరోల సరసన లు చేసింది. అలాగే మహానటి తో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయింది. అలాగే ఇప్పుడు స్టార్ హీరోల ల్లోనూ నటిస్తుంది. తెలుగు, తమిళ్ తో పాటు హిందీలోనూ చేస్తోంది. ఇప్పటివరకు హిందీలో ఆమె నటించిన ఫస్ట్ మూవీ విడుదల కాలేదు. కానీ ఇప్పటికే అక్కడ అవకాశాలు దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తుంది. కీర్తి ఫస్ట్ బాలీవుడ్ మూవీ ఇప్పుడు షూటింగ్ జరుపుకుంటుంది. కీర్తి రెమ్యునరేషన్ కూడా భారీగా అందుకుంటుంది. ఇదిలా ఉంటే ఈ ఆమధ్య కీర్తి తన అందాలతో ఆకట్టుకుంటుంది. బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇవ్వ నున్న ఈ భామ తన అందాలతో కుర్రాళ్ళ మతి పోగొడుతోంది. అయితే ఈ అమ్మడికి అప్పుడే బాలీవుడ్ నీళ్లు పడ్డాయి అని కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. హిందీలో ఆఫర్స్ కోసమే కీర్తి అందాలు ఆరబోస్తుంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు...

# రూ.2000 కోట్ల కలెక్షన్స్.. 'కంగువా'పై నిర్మాత ధీమా




తాను నిర్మించిన కొత్త సినిమా 'కంగువా' పై కేఈ జ్ఞానవేల్ ధీమా వ్యక్తం చేశారు.

బాక్సాఫీసు వద్ద ఆ చిత్రం రూ. 2000 కోట్ల వసూళ్లు చేస్తుందన్న నమ్మకంతో ఉన్నారు. ఆ మూవీ డైరెక్టర్ శివతో కలిసి యూట్యూబ్ ఛానల్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. 'కంగువా.. రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరుతుందా?' అనే ప్రశ్నకు నిర్మాత బదిలిస్తూ రూ. 2000 కోట్లని పేర్కొన్నారు. ''ఈ సినిమాలో సూర్య.. రెండు పాత్రల్లో కనిపిస్తారు. ఒకటి కంగువ కాగా మరొకటి ఫ్రాన్సిస్. పవర్‌ఫుల్ కంగువ క్యారెక్టర్ స్క్రీన్ ప్రెజెన్స్ 2 గంటలు (గతం). ఫన్ పంచే ఫ్రాన్సిస్ రోల్ 25 నిమిషాలు ఉంటుంది (వర్తమానం). రెండింటిలోనూ సూర్య మునుపెన్నడూ చూడని విధంగా ఉంటారు. ప్రమాదవశాత్తూ ఓ రోప్ కెమెరా అత్యంత వేగంతో సూర్య భుజాన్ని ఢీ కొట్టింది. నొప్పి తట్టుకోలేక కిందపడి పోయారు. నడవడానికీ ఆయనకు శక్తి చాల్లేదు. అలాంటి స్థితిలోనూ 'షాట్ ఓకేనా? రీటేక్ చేద్దామా?' అని అడిగారు. పనిపట్ల ఆయన ఎంత అంకితభావంతో ఉంటారో దాన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు" అని శివ అన్నారు.


### మెగాస్టార్ 'విశ్వంభర' సినిమాకు

# ఓటీటీ సమస్య..?





ప్రస్తుతం సినిమాలకు థియేట్రికల్ హక్కుల బిజినెస్‌తో సమానంగా జరుగుతుంది ఓటీటీ వ్యాపారం. ఓ సినిమా నిర్మాణంలో ఖర్చుపెట్టిన వ్యయంలో దాదాపు అరవై శాతం పైగా ఓటీటీ హక్కుల రూపంలో వస్తుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అయితే ఇది ఆ సినిమాలో నటీనటులు, దర్శకుడు ఇతర అంశాలపై ఆధారపడి ఉంటుంది. చిన్న సినిమాల ఓటీటీ హక్కులు తీసుకోవడంలో కాస్త బెట్టు చేసినా ఓటీటీ సంస్థలు ముఖ్యంగా అగ్రతారలు నటించే సినిమాల హక్కులు కొనడంలో పోటీ పడుతుంటాయి. అయితే ఇప్పుడు అగ్రతారల విషయంలో కూడా హక్కులను కొనే ధర విషయంలో ఓటీటీ సంస్థలు అచితూచి అడుగులేస్తున్నాయట. ఇప్పుడు విశ్వంభర ఓటీటీ హక్కుల విషయంలో నిర్మాతలు కోట్ చేసిన అమౌంట్‌ను ఇవ్వడానికి ఓటీటీ సంస్థలు ఆలోచనలో పడ్డారని తెలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా వశిష్ట మల్లిడి దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. సినిమా నిర్మాణ వ్యయం పెరగడంతో విశ్వంభర హక్కుల కోసం పోటీపడుతున్న ఓటీటీ సంస్థలకు నిర్మాతలు అత్యధిక అమౌంట్‌ను కోట్ చేశారు. అయితే నిర్మాతలు ఆశిస్తున్న దానిలో సగం ధరకే ఓటీటీ సంస్థలు విశ్వంభర హక్కులు తీసుకోవడా నికి మొగ్గు చూపు తున్నారని సమాచారం.

## మోడ్రన్ ట్రెండీ లుక్‌లో.. కృతి శెట్టి



కృతి శెట్టి దక్షిణ భారత చిత్ర పరిశ్రమలో ప్రముఖ నటి. నాని, నాగార్జున, నాగ చైతన్య వంటి ప్రముఖులతో కలిసి పని చేసింది. ఆమె బలమైన ప్రదర్శనలకు ప్రసిద్ధి చెందిన కృతి తన ఫ్యాషన్ ఎంపికల కోసం కూడా దృష్టిని ఆకర్షిస్తుంది. ఇటీవల, ఆమె తన ప్రత్యేకమైన శైలిని ప్రదర్శిస్తూ తన మోడ్రన్ మరియు ట్రెండీ లుక్‌లతో వార్తల్లో నిలిచింది. ఆమె రాబోయే చిత్రం 'వా వాతియారే' అభిమానులలో ఉత్కంఠను రేకెత్తిస్తోంది. నలన్ కుమారసామి దర్శకత్వం వహించిన ఈ భారతీయ తమిళ-భాష యాక్షన్ కామెడీలో కార్తీతో పాటు కృతి ప్రధాన పాత్రలో నటించారు. ఈ చిత్రం హాస్యం మరియు యాక్షన్‌ను మిళితం చేస్తుంది, ఆమె కెరీర్ చుట్టూ ఉన్న అంచనాలను పెంచుతుంది.

# రాశీ ఖన్నా దుమారం



టాలీవుడ్ టు బాలీవుడ్ రాశీఖన్నా జర్నీ గురించి తెలిసినదే. ఇక్కడ అడపాదడపా అవకాశాలు అందుకుంటున్న రాశీ ఇటీవల హిందీ చిత్రసీమపైనా గురి పెట్టింది. అక్కడ షాహిద్ లాంటి స్టార్ సరసన నటించింది. పెద్ద తెర, ఓటీటీ రెండు చోట్లా అవకాశాలు అందుకుంటూ కెరీర్ ని బ్యాలెన్స్ చేస్తోంది. మరోవైపు తమిళంలోను ఈ బ్యూటీ నటిస్తోంది. హిందీలో వరుసగా ప్రయోగాలు చేస్తోంది ఈ బ్యూటీ. ప్రస్తుతం ట్వల్త్ ఫెయిల్ నటుడు విక్రాంత్ మాస్సేతో కలిసి మరో ప్రయోగాత్మక చిత్రంలో నటిస్తోంది. ఇది నిజ ఘటనల ఆధారంగా రూపొందుతోంది.గుజరాత్ అల్లర్లు, గోద్రాలో సబర్మతి ట్రెయిన్ దహనం నేపథ్యంలో రూపొందుతున్న సబర్మతి రిపోర్ట్ తన కెరీర్ లో పెద్ద మలుపునిస్తుందని రాశీ భావిస్తోంది. గోద్రా సంఘటన, గుజరాత్ అల్లర్ల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. గతంలో 12th ఫెయిల్ ఆఫీసర్ మనోజ్ శర్మగా నటించిన విక్రాంత్ మాస్సే ది సబర్మతి రిపోర్ట్‌లో హిందీ జర్నలిస్ట్‌గా నటిస్తున్నాడు. విక్రాంత్- రాశితో పాటు, జవాన్ నటుడు రిద్ధి డోగ్రా కూడా ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించబోతున్నారు. లండన్ లో రాశీ రియల్ క్వీన్ ని తలపిస్తోందంటూ అభిమానులు ఈ లుక్ కి కాంప్లిమెంట్లు ఇస్తున్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State.
Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# ఎంబిబిఎస్ సాధించిన వీపానగండ్ల మండల విద్యార్థి దయ్యపు వికాస్



తెలంగాణ పత్రిక నవంబర్ 3 వీపనగండ్ల మండల విద్యార్థికి ఎంబిబిఎస్'లో సీట్ పొంది వికారాబాద్ మెడికల్ కాలేజీలో ప్రవేశం పొందిన దయ్యపు రాధాకృష్ణ,రాధాల కుమారుడు దయ్యపు వికాస్ ను ఆదివారం నాడు కీ.శే.దయ్యపు అయ్యన్న కుటుంబ సభ్యులు శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. తమ కుటుంబ సభ్యులలో మొదటి సారిగా వైద్యవిద్యకు వికాస్ ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు.వైద్యవిద్యను విజయవంతగా పూర్తి చేసుకోని పేదప్రజలకు వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని అన్నారు.

# ఎమ్మెల్సీగా ఆశీర్వదించండి అండగా ఉంటా

**- రాజకీయాలకతీతంగా సేవకుడిగా పని చేస్తా**

**- మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి**

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా.నరేందర్ రెడ్డి**



సుల్తానాబాద్,నవంబర్-03 (తెలంగాణ పత్రిక): రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే రాజకీయాలకు అతీతంగా సేవకుడిగా పనిచేస్తానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో ఆదివారం ప్రైవేట్ లెక్చరర్స్ తో పాటు, ప్రైవేట్ ఉద్యోగులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న నిరుద్యోగ సమస్యలను రూపుమాపాతానని, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తానని అన్నారు. పట్టభద్రుల అభ్యున్నతే నా ఎజెండాగా ముందుకు పోతానని, ప్రైవేట్ ఉపాధ్యాయులకు కనీస గౌరవ వేతనం అందేలా కృషి చేస్తానన్నారు. నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పనతో పాటు విద్యారంగ అభివృద్ధికి పట్టబద్ధుల సంక్షేమానికి కృషి చేస్తానని స్కాలర్షిప్ బకాయిల విడుదలకు ప్రభుత్వంతో మాట్లాడి ఇప్పిస్తానన్నారు. గతంలో ఎమ్మెల్సీ పదవి కేవలం రాజకీయాలకే వాడుకున్నారే తప్ప పట్టభద్రులకు ఒరిగిందేమీ లేదన్నారు. పనికి తగ్గ వేతనం తో పాటు హెల్త్ కార్డులు, మినిమం బేసిక్ శాలరీ అమలుకు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అండగా నిలిచి ఆశీర్వదించండి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చినట్లే పట్టభద్రుల సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రైవేట్ లెక్చరర్స్ ఉద్యోగులు నరేందర్ రెడ్డి కి మద్దతు పలికారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి మునిందర్, తానిపర్తి తిరుపతిరావు, జిల్లా ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేముల కిరణ్, కాసర్ల మధుసూదన్ రెడ్డి, కందుల సునీల్, ముత్యం నరేష్, మద్దెల రామకృష్ణ, ఎంబడి దేవేందర్, అంజి, సంతోష్, తదితరులున్నారు

# కోతుల బెడద తప్పేది ఎప్పుడో

సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) నవంబర్ 3 సారంగాపూర్ మండలంలోని పెంబట్ల,కోనపూర్,పోచంపేట గ్రామాల్లో కోతులు విపరీతమై గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను బెదిరిస్తూ గాయపరుస్తూ హడలెత్తిస్తున్నాయి. రైతులు జనాలు కూలీలు రోజువారీ పనుల్లోకి వెళ్లాలంటే భయం భయంగా వెళుతున్నారు. కోతులు పిల్లలపై, పెద్దల పై, వృద్ధుల పై దాడి చేస్తూ గాయపరుస్తున్నాయి. వీటి గాయాలకు గురైన ప్రజలు మూడు రోజులకు ఒకసారి టీకాలు తీసుకోవడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల చుట్టూ తిరుగుతూ భుజాల నొప్పులతో వాపులతో బాధపడుతున్నారు.గ్రామాల్లో సాధారణ ప్రజలు కిరాణా సామాన్లు ఉప్పు, పప్పు కొనుక్కోవడానికి వెళ్లాలన్న కూడా భయపడుతూ వెళు_న్నారు. రైతుల పైన కోతులు దాడులు చేస్తున్నాయి. చివరికి ఇండ్లల్లో చొరబడి అన్నం కూరలు తింటున్నాయని అడ్డు బోయిన ఇంటి యజమానుల మీద దాడులు చేస్తున్నాయని, కోతుల విద్వంసం



దాడుల నుంచి పంటలను, ప్రజలను, కాపాడాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బ్రాహ్మణ సేవా సంఘ సమైఖ్య ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన మంత్రి శ్రీధర్ బాబు,మందముల పరమేశ్వర్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక )బ్రాహ్మణ సేవా సంఘ సమైఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం- కార్తీక వన సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి శ్రీధర్ బాబు,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. మల్లాపూర్ లోని వీఎన్ఆర్ గార్డెన్ లో బ్రాహ్మణ సేవా సంఘ సమైఖ్య ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం- కార్తీక వన సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి శ్రీధర్ బాబు,పరమేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు.కార్యక్రమంలో కృష్ణ రెడ్డి,రాఘవ రెడ్డి,కాప్రా సాయి గౌడ్,మామిడ్ల రాజి రెడ్డి,సంతోష్ రెడ్డి , నెమలి అనిల్,బెల్లం శ్రీనివాస్,మహేష్ యాదవ్,కిట్టు,నూతులకంటి రాజు నెమలి సునీల్ రెడ్డి అమర్ సత్యం , రాజు గౌడ్ ,ఆటోమొబైల్ రాజు , జమీలా బేగం , కిషోర్ , శ్రావణి , రేవంత్ ,లీలావతి పాల్గొన్నారు

# సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలందరూ సహకరించాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 3. తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆదివారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించరు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామిని సుదర్శన్ నేత హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కులగనన కుటుంబ సర్వే కు ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి టౌన్ వైస్ ప్రెసిడెంట్ గా సామల బాలనర్సయ్యను, కామారెడ్డి టౌన్ ప్రధాన కార్యదర్శిగా అల్వాల గోపాల్, పట్టణ కార్యదర్శిగా కొండం చంద్రమౌళి, పట్టణ సహాయ కార్యదర్శిగా వెలగొండ దినేష్ ను నియమించడం జరిగిందన్నారు.కామారెడ్డి పట్టణంలోని ప్రతి వార్డుకు ఇన్చార్జిలను నియమించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చింతల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెర రాజయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు మంజుల, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజేందర్,



కామారెడ్డి టౌన్ అధ్యక్షులు నర్సింహులు, ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇన్చార్జి శ్రవణ్ కుమార్ గౌడ్, యూత్ ఇన్చార్జి అఖిల్ రావు, కామారెడ్డి టౌన్ బీసీ నాయకులు సామల బాల నరసయ్య, కొండం చంద్రమౌళి, యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

# చదువుల తల్లి ఒడిలో "25"ఏళ్లకు కలిశాం..

**- ఆలేరు హై స్కూల్లో ఆత్మీయ సమ్మేళనం..**

(తెలంగాణపత్రి) నెల్లికుదురునవంబర్ 3: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ఆలేరు హైస్కూల్లో 1998-99 బ్యాచ్ 10వ,తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా నాటి విద్యార్థులు చదువులమ్మ ఒడిలో 25 ఏళ్లకు కలిసాం.. ఎవరెవరు ఎక్కడ ఉన్నారు. ఏమేం చేస్తున్నారు. పిల్లలు చదువుతున్నారా-ఉద్యోగం చేస్తున్నారా? వివాహాలయ్యాయా?ఆర్థికంగా ఎలా ఉన్నారు? అంటూ కుశల ప్రశ్నలు వేసుకున్నారు. అపూర్వ సమ్మేళన వేళ.. కుటుంబాల బిజీ లైఫ్ పక్కన పెట్టి..నాటిస్మృతులు మళ్లీ గుర్తు చేసుకొని మురిసి పోయారు.ఆటపాటల ఆనందహేళలో మునిగిపోయారు. కొన్ని సంవత్సరాలకు సరిపడా ఎనర్జీని మూట కట్టుకున్నామని సంతోషించారు. అంతకు మునుపు తమకు చదువు చెప్పిన గురువులు లింగయ్య, సోమ నరసయ్య, హరి సింగ్,శేఖర్,రమేష్,షణ్ముఖ సార్లకు పాదాభివందనం చేసి ఘన



సన్మానం చేశారు.అందరూ కలిసి రుచికర సమ్మిళిత భోజనం చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎండి షరీఫ్, జగదీష్, సుధాకర్,శ్రీనివాస్, సంపత్,జయ, స్వప్న,సుమలత లతో పాటు మరో 28 మంది పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి...

**- అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్..**

**- బాస్కెట్ బాల్, వుషూ పోటీలను ప్రారంభించిన అడిషనల్ జిల్లా జడ్జ్**

కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 3( తెలంగాణ పత్రిక) క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని సత్తుపల్లి అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్ అన్నారు.కేసముద్రం స్టేషన్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహిస్తున్న ఎస్జీఎఫ్ 68వ,రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్, సెయింట్ జాన్స్ హైస్కూల్ లో నిర్వహిస్తున్న వుషూ పోటీలలో భాగంగా ఆదివారం ఆయా పాఠశాలల్లో నిర్వహించిన బాస్కెట్ బాల్,వూషూ పోటీలకు సత్తుపల్లి అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీజే శ్రీనివాస్ మాట్లాడుతూ.. క్రీడలు శారీరక వికాసంతో పాటు మానసికోల్లాసానికి దోహదపడతాయని అన్నారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని,ఎంతోమంది విద్యార్థులు క్రీడలలో రాణించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినట్లు ఏ డీజే



మారగాని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా పోటీల నిర్వహకులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు,బండారు నరేందర్, రావుల మురళి, కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, చెడుపల్లి ఐలయ్య, నాగనబోయిన వెంకటేశ్వర్లు,ముదిగిరి సదయ్య, సింగారపు ఉపేందర్ తో పాటు పలువురు యువకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి మల్లన్న ఆలయంలో భక్తుల రద్దీ

కొమురవెల్లి, నవంబర్ 03, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లాలో ఉన్న ప్రముఖ శైవక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం కావడంతో భక్తుల సందడి నెలకొంది. పట్నాలు, బోనాలు సమర్పించి స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి ఆలయ ప్రాంగణం గంగిరేగు చెట్టు వద్ద కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు, కార్తీక మాసం మొదటి ఆదివారం కావడంతో సిద్దిపేట జిల్లాలో ఉన్న ప్రముఖ శైవక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం మల్లన్న నామస్మరణతో మారుమ్రోగింది. ఆలయంలో ఉదయం నుండి స్వామివారికి అభిషేకాలు, అర్చనలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు. మహా మండపంలో కల్యాణం, ఓడిబియ్యం పోసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు, ఆలయ ప్రాగణం గంగిరేగు చెట్టు వద్ద పంచవర్ణాలతో యాదవ పూజారులు పట్నాలు రచించి, మట్టి పాత్రలో బోనం నైవేద్యంగా సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన ఉన్న ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించి పట్టువస్త్రాలు, ఒడిబియ్యం పోసి



మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు కార్తీక మాసం శివునికి అత్యంత ప్రీతికరమైనది. కోరిన కోర్కెలు తీర్చే విధంగా శివాలయలలో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకుంటారు భక్తులు. అలాగే దేవాదాయ శాఖ ఆదేశానుసారం కార్తీక మాసం పురస్కరించుకుని ఆలయంలో సాయంత్రం సమయాన కార్తీక దీపాలు వెలిగించే భక్తులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రమీదలు, నూనె, ఒత్తులు అందచేస్తామని తెలిపారు. అలాగే స్వామివారి ప్రసాదాన్ని అందిస్తున్నట్లు ఆలయ ప్రధానార్చకులు మహాదేవుని మల్లికార్జున్ తెలిపారు.కొమురవెల్లి మల్లన్న ఆలయంలో భక్తుల రద్దీ

# మందమర్రి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచిల పంపిణీ

మందమర్రి టౌన్ నవంబర్ 3 (తెలంగాణ పత్రిక) మందమర్రి పట్టణం లో ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఆఫ్ మందమర్రి క్లబ్ పాత బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థమై 12 సిమెంట్ బెంచీలు, దానిలో 9 సిమెంట్ బెంచీలు పాత బస్టాండ్ లో మిగిలినవి 3 సిమెంట్ బెంచీలు మున్సిపల్ ఆఫీసు ఎదురుగా ఉన్న బస్టాండ్ లో వేయడం జరిగినది. డిస్ట్రిక్ట్ చైర్మన్ సొతుకు సుదర్శన్. మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం సిమెంట్ బెంచీలు వేసినందుకు గాను ప్రయాణికులందరూ సంతోషం వ్యక్తం లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 210 దేశాల్లో సేవలు చేస్తున్నారని కొనియాడారు. వికలాంగులకి కృత్రిమ అవయాలు పంపిణీ చేస్తున్నారు. దీనిలో డిస్టిక్ ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ లయన్ కౌట్ల అనిత. ప్రెసిడెంట్ .లయన్ కొక్కుల మధు. సెక్రటరీ.లయన్ సోతుకు రత్న జానకి , లయన్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ పెండ్యాల గౌతం చారి. లయన్ కొక్కుల కేదారి , లయన్ మొగల్ రమేష్ , ఎం.డి నిజాం , నోముల



ఉపేందర్ గౌడ్, ఎండి హాఫీస్, చంద్రయ్య, జక్కుల శేఖర్, ఉదయ్ రాజ్, కొమురయ్య, ఎండి సుకర్, రమేష్ మాన్కు పాల్గొనడం జరిగింది.

# రైతులతో కలిసి మార్కెట్ అభివృద్ధి చేస్తా

## -వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి.



పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్–03 (తెలంగాణ పత్రిక) : కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు తో పాటు డైరెక్టర్లు పదవి బాధ్యతలు స్వీకరించారు. పదవి బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గాన్ని పలువురు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, నాపై నమ్మకంతో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా నియమించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని మార్కెట్ పాలకవర్గంతో, రైతులతో కలిసి పనిచేసి మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# ధాన్యం సేకరణ వేగంగా చేపట్టాలి...

## - పలు కొనుగోలు కేంద్రాల్లో దాన్యం సేకరణను ప్రారంభించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## - రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు

## - హాజరైన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

ఎల్లారెడ్డిపేట , ముస్తాబాద్ , గంభీరావుపేట సిరిసిల్ల జిల్లా ప్రతినిధి , తెలంగాణ పత్రిక నవంబర్ 03:జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ వేగంగా చేపట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం పదిర, ముస్తాబాద్ మండలం చికోడు చిప్పలపల్లి, గూడెం, నామాపూర్, గంభీరావుపేట మండలం గోరింటాల, జగదాంబ తండా, రాజేశ్వర్ నగర్, దమ్మన్నపేట, గజసింగవరం లోని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం వచ్చిన ధాన్యం సేకరణను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లా లో రైతులు పండించిన ధాన్యం సేకరణకు ఇప్పటికే 222 కొనుగులు కేంద్రాలు ప్రారంభించామని వెల్లడించారు. ధాన్యం రాకను గమనిస్తూ మరిన్ని కేంద్రాలు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం సరిగా ఉన్న ధాన్యం సేకరణ మొదలు



పెట్టాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు రూ. 2320, సాధారణ రకానికి క్వింటాలుకు రూ. 2300 ఉందని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, ఆయా మండలాల తహసీల్దార్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# డైట్,కాస్మోటిక్స్ చార్జీల పెంపు నిర్ణయం విప్లవాత్మకం

## - దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక ప్రతినిధి,నవంబర్03 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రంలో డైట్,కాస్మోటిక్ చార్జీల పెంపుతో రాష్ట్ర వ్యాప్తంగా 7 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్రంలో ఆర్థిక సమస్యలున్నా ఒకే సారి 40 శాతం పెంచుతూ సీఎం నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయమని తెలిపారు.గత ప్రభుత్వంలో ఏండ్ల తరబడి విద్యార్థులు చాలీచాలని మెస్ చార్జీలతో పౌష్టికాహారం అందక అనారోగ్య బారిన పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచడం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందుతుందన్నారు.డైట్, కాస్మోటిక్ ఛార్జీల పెంపు పట్ల ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా తీర్చి దిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు.

# ఎమ్మెల్యే ఫోటో కనబడకుండా ప్లాస్టర్

జగిత్యాల పట్టణం నవంబర్ 3 (తెలంగాణ పత్రిక) ఒకే పార్టీలో ఉండడంతో రోజులు గడిస్తే విభేదాలు తొలగిపోతాయని అధిష్టానం భావిస్తుంటే వాస్తవ పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా తయారయ్యాయి. ఎమ్మెల్యే సంజయ్ చేరికను జీవన్ రెడ్డి వర్గం ఇంకా యాక్సెప్ట్ చేయడం లేదు. ఈ నేపథ్యంలో అధికారిక కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాల్లో ఎవరికి వారే అన్నట్లుగా పరిస్థితి తయారయింది. దీంతో గ్రూప్ రాజకీయాల కారణంగా క్యాడర్ రెండు వర్గాలుగా మారింది.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఆదివారం జగిత్యాలలో జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే ఈ సమావేశంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ పార్టీలో విభేదాలకు అద్దం పడుతుంది. స్టేజి వెనకాల ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో స్థానిక నాయకుడు అయిన ఎమ్మెల్యే సంజయ్ ఫోటో ప్రోటోకాల్ ఫోటోల పక్కన చిన్నగా ఏర్పాటు చేశారు. అయితే తర్వాత కొద్దిసేపటికే ఫ్లెక్సీలో ఎమ్మెల్యే సంజయ్ ఫేస్ కనిపించకుండా రెడ్ కలర్ ప్లాస్టర్ అంటించారు. అయితే సమావేశానికి గంట ముందే ప్లాస్టర్ అంటించడం పై సంజయ్ వర్గంలోని కొందరు నాయకుల మండిపడుతున్నారు. ఇష్టం లేనప్పుడు ఫ్లెక్సీలో ఫోటో పెట్టడం ఎందుకు ఆ తర్వాత ప్లాస్టర్ అంటించడం ఎందుకని చర్చించుకుంటున్నారు. అయితే జీవన్ రెడ్డి వర్గీయులు వాదన మరో



రకంగా ఉంది. సంజయ్ కుమార్ పార్టీలో చేరలేదని తానే స్వయంగా చెప్పడంతో ఇది కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి మీటింగ్ కాబట్టి ప్లాస్టర్ అంటివేషం అన్నట్టు మాట్లాడడం కోసమెరుపు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన అమూల్యను అభినందించిన కుటుంబ సభ్యులు, స్నేహితులు

కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 3( తెలంగాణ పత్రిక) కేసముద్రం మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన బోడ వీరస్వామి (లెక్చరర్ ) –అరుణ దంపతుల కుమార్తె అమూల్య నీట్ పరీక్ష రాసి ప్రభుత్వ కోటాలో మహబూబ్ నగర్ జిఎంసి మెడికల్ కాలేజ్ లో ఎంబిబిస్ సీటు సాధించిన సందర్భంగా బోడ లాక్య నాయక్–జూని కుటుంబ సభ్యులు, స్నేహితులు అమూల్యకు శుభాకాంక్షలు తెలిపి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా శనివారం అమూల్యను శాలువతో సత్కరించి, మిఠాయి తినిపించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అత్యుత్తమ వైద్య విద్య సీట్ను పట్టుదలతో సీటు సంపాదించడం ఎంతో గర్వకారణమని, అమూల్యను ఆదర్శంగా తీసుకొని కుటుంబంలో చదువుతున్న వారు మరింత ముందుకు సాగాలని సూచించారు. పట్టుదలతో చదివి మంచి ఉత్తీర్ణత సాధించి ఉత్తమ డాక్టర్గా రాణించి కుటుంబానికి మంచి పేరు తీసుకురావలన్నారు. కోర్సును పూర్తిచేసి డాక్టర్ను పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. అలాగే హైద్రాబాద్ లో నివసిస్తున్న పెద్దనాన్న బాబాయ్ లు బోడ వీరన్న, బోడ బిక్షం



ఫోన్ లో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బోడ వీరభద్రం (లెక్చరర్) బోడ శ్రీను, బోడ శ్రీను, బోడ వెంకన్న (కానిస్టేబుల్), బోడ నరేష్, బోడ ప్రశాంత్, భూక్య సురేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట నవంబర్ 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట మండలం బొజ్జ్యా నాయక్ తండా గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ నర్సంపేట మండల ఉపాధ్యక్షులు బట్టు మదన్ గారి కుమారుడి మొదటి పుట్టిన రోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి , నర్సంపేట మండల అధ్యక్షులు గంగడి మహేందర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాము , చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్ , యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ,యువ మోర్చ జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు , ఖానాపురం మండల నాయకులు రాధారపు అశోక్ , చెన్నారావుపేట మండల యువ మోర్చ అధ్యక్షులు కొనుకటీ నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు..



# నూతన వధూవరులను ఆశీర్వదించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 3( తెలంగాణ పత్రిక) ఆదివారం కేసముద్రం మండలం ఉప్పర పల్లి గ్రామంలోని ఎలబోయిన ఉమా–శ్రీనివాస్ ల కూతురు సాయి భార్గవి–పెళ్లి కుమారుడు శివకుమార్ ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ సభ్యులు రవి,పబ్బతి ప్రశాంత్ గౌడ్,మెట్టు రవీందర్,చాగంటి రాము,పబ్బతి సారంగం,చాగంటి శ్రీను, ముదురుకోల సందీప్ పలుస రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ రంగాల కార్మికులు ఏకం ఐ మన సంక్షేమ మండలిని సంక్షేమ పథకాలను కాపాడుకోవాలి



## - కమల ఐలన్న

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 3. తెలంగాణ పత్రికకామారెడ్డి జిల్లా పట్టణ కేంద్రంలోని ఆదివారం సెంట్రింగ్ అన్ యూనియన్ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కమల ఐలన్న అధ్యక్ష భావన నిర్మాణ రంగాల కార్మికులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్ మాట్లాడుతూ కమల ఐలన్న నాయకత్వంలో గత 25 సంవత్సరాల నుండి కార్మికుల సమస్యల పైన ఉద్యమాలు చేస్తూ కార్మికులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పైన ఉద్యమాలు చేస్తూ పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు వ్యవస్థాపక అధ్యక్షులు కమల ఐలన్న మాట్లాడుతూ కార్మికులు అందరూ ఏకం కావాలి అని మనకు తెలియకుండా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రైవేట్ కంపెనీలోకి అప్పగించడం జరుగుతుందని దానికి మేము అడ్డుకున్నామని కానీ రాబోయే రోజుల్లో మేము విచ్చలవిడిగా ఉంటే మన సంక్షేమ పథకాలు ప్రైవేటు కంపెనీలకు అప్పగిస్తారని కార్మికులు అందరూ ఏకమై ఉండాలని కార్మిక సంఘానికి బలపరచాలని అనవసర పథకాల తెచ్చి 2600 కోట్ల రూపాయలు వృధా చేయడం జరిగిందని సిఎస్సి హెల్త్ క్యాంప్ కార్మికులకు రక్త పరీక్షలు పేరుపైన ఐఐటి డెవలప్మెంట్ స్కిల్ డెవలప్మెంట్ చెబుతూ మన సంక్షేమ పథకాల కొరకు ఉన్న డబ్బులను వృధా చెయ్యడం జరుగుతుందని అదేవిధంగా సంక్షేమ మండలి లో అనర్హులు వ్యక్తులు సభ్యత్వాలు తీసుకోవడం జరిగిందని నిజమైన కార్మికులకు సభ్యత్వాలు లేవని చాలా మట్టుకు కార్మికులకు సంక్షేమ పథకాల గురించి తెలియక పోవడం వలన సభ్యత్వాలు తీసుకోవడం లేదు అని తెలపడం జరిగింది 9 రంగాల కార్మికులు ఏకం కావాలని కామారెడ్డి జిల్లా అడక్ కమిటీ నియమించడం జరిగింది. అడక్ కమిటీ కన్వీనర్ గా పయ్యావుల శ్రీను ని కో కన్వీనర్లుగా ప్రత్తిడి బ్రహ్మారెడ్డి, అబ్దుల్ రజాక్, పిట్ల రాజు, తన్నీరు చిరంజీవి, అల్లూరి, మొహమ్మద్ షాదూల్, మొహమ్మద్ సజ్జాద్,గొర్రె రాములు, రాములు, రవి, శ్రీకాంత్, నారాయణ, ప్రవీణ్, లింగం,ని నియమించడం జరిగింది. వీరి ఆధ్వర్యంలో ఈనెల 18 సోమవారం నాడు జిల్లా నాలుగవ మహాసభ నిర్వహించడం జరుగుతుందని ఇందులో జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు మరి కార్మికుల సమస్యల పైన కూడా తీర్మానం చేయడం జరుగుతుందని తెలిపారు ఈ సమావేశములో వివిధ మండలాల కార్మికులు కార్మిక నాయకులు పాల్గొనడం జరిగింది.

# యువత చెడు వ్యసనాలను వీడి సేవా దృక్పథం వైపు అడుగు వేసినప్పుడే సత్ఫలితాలతో పాటు ఉన్నత లక్షలకు చేరుకోగలుగుతారు

తెలంగాణ దినపత్రిక నవంబర్ 3 ఆదివారం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బెస్ట్ ఫ్రెండ్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా పదివేల 46మందికి రక్తదానం చేసి యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో యాంగ్ ఇండియా సేవా పురస్కర్ నేషనల్ అవార్డు అందుకున్న బెస్ట్ ఫ్రెండ్ సొసైటీ అధ్యక్షులు అబ్దుల్ అజిజ్ తో పాటు టీం సభ్యులు....సాబీర్ ఉస్సేన్, శ్రీకాంత్, అసిఫ్, వాగ్మారే ధమ్మా, మహేందర్.లను ..మాజీ మంత్రివర్యులు జోగు రామన్న శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు... అనంతరం జోగు రామన్న గారు మాట్లాడుతూ పాశ్చత్య సంస్కృతి కి అలవాటు పడుతూ చెడు వ్యసనాలకు బానిసౌతూ యువత నిర్దేశించుకున్న లక్ష్యాలకు దూరమవుతుండటం బాధాకరమన్నారు.. యువత వారి లక్ష్యాలను దిశా నిర్దేశం కల్పించుకొని సేవా కార్యక్రమాలతో ముందుకుపోయినపుడే ఉన్నత లక్ష్యాలను చేరుకోగలుగుతారని అన్నారు.. గత 13 ఏళ్లుగా బెస్ట్ వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానంతో పాటుఅన్నదాన కార్యక్రమాలు, మూగజీవాలకు చేయుత, అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తూ ముందుకు పోవడం జరుగుతుందన్నారు..ఇలా . యువత సేవా



కార్యక్రమాలకు ఎల్లవేళలా అండగా ఉంటు ప్రోత్సహిస్తూ ఉంటామని అన్నారు.. ఈ కార్యక్రమంలో రోకండ్ల రమేష్, మెట్టు ప్రలాద్,సాజితుద్దీన్, సేవ్వా జేగదీష్,అప్కామ్ గంగయ్య, పద్రు, సిరాజ్, తదితరులు పాల్గొన్నారు..

## ఆశీర్వదించండి..అండగా ఉంటా

**- ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ**

బాన్సువాడ ఆర్ సి నవంబర్ 03 తెలంగాణ పత్రికకామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్న ప్రసన్న హరికృష్ణ బాన్సువాడ పట్టణములోని తారాచంద్ ఫంక్షన్ హాల్ లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఒక విద్యావేత్తగా ఒక యువకునిగా 19 సంవత్సరాల అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఇంకా ఉద్యోగ జీవితం ఉన్న తన ఉద్యోగానికి రాజీనామా చేసి చట్ట సభల్లో నిరుద్యోగ ఉద్యోగ ఉపాధ్యాయ గొంతుకగా తన వాణి వినిపిస్తానని తెలిపారు.ఒక విద్యావేత్త చట్టసభల్లో ఉంటే విధ్యా చట్టాలను తయారు చేయొచ్చు అని,ప్రభుత్వానికి నిరుద్యోగులకు వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.కోచింగ్ సెంటర్ల ద్వారా ఎంతో మంది విద్యార్థులకు కోచింగ్ ఇప్పించి వారు ఉద్యోగాలు సాధించేలా కృషి చేశామన్నారు.తాను గెలిస్తే ప్రతి మండల కేంద్రములో ఒక లైబ్రరీ ఏర్పాటు చేసి,నిరుద్యోగులకు బాసటగా నిలుస్తానని ఆయన తెలిపారు.తాను అక్షరాన్ని నమ్ముకున్న వ్యక్తిని అని,అక్షరం ద్వారా సమాజం మార్చవచ్చని, అక్షరం ద్వారా వ్యక్తి జీవితంలో మార్పు సాధించవచ్చని పేర్కొన్నారు.శాసన మండలి పవిత్రమైనదని,రాజకీయ నిరుద్యోగులకు ఆవాసం కాకూడదని విద్యావేత్తలకు, సామాజిక వేత్తలకు, వివిధ రంగాల నిష్ణాతులైన వ్యక్తులకు నిలయంగా ఉండాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియ చివరి తేది ఈ నెల 6 వరకు ఉన్నందున దయచేసి పట్టభద్రులందరు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.ఇంకా 20 శాతం మంది మాత్రమే నమోదు చేసుకున్నందున ఇంకా చివరి తేది పెంచేలా ఎలక్షన్ కమిషన్ ను కోరుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టభద్రులు ప్రసన్న హరికృష్ణ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పాన్ గల్ మండల 8వ మహాసభలను విజయవంతం చేయండి సిపిఎం


తెలంగాణ పత్రిక: పానుగల్ మండలం ప్రతినిధి పాన్ గల్ మండల కేంద్రంలోని ఈ నెల 4 కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో సిపిఎం 8వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం పాన్ గల్ మండల కార్యదర్శి బాలయ్య నాయక్ తెలిపారు. పాన్ గల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పాన్ గల్ 8వ మండల మహాసభలను. నేడు సోమవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని కేయన్ఆర్ ఫంక్షన్ హాల్ లో మహా సభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలో, గత కార్యక్రమాలను సమీక్షించుకొని, భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకొని, నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలకు మండలంలోని సిపిఎం పార్టీ నాయకులు హాజరు కావాలని కోరారు.

## తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తా

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక )తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు మల్లాపూర్ డివిజన్ పరిధిలోని తిరుమల మిలీనియం ఫేస్ 2 నీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించారు.అక్కడ నెలకొన్న ప్రధాన సమస్యలు రోడ్డు స్ట్రీట్ లైట్స్ డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.ఇండస్ట్రియల్ వారితో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తిరుమల మిలీనియం ఫేస్ 2 సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 5 న హైదరాబాదులో జరుగు ఆటో కార్మికుల మహాధర్నాకు కదలిరండి



**- సూర్యాపేట జిల్లా ఆటో కార్మికుల సంఘం అధ్యక్షులు కుర్రి సైదులు**

తెలంగాణ పత్రిక సూర్యాపేట నవంబర్ 03 : ఆటో కార్మికుల సమస్యలపై నవంబర్ 5 న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద రాష్ట్రవ్యాప్తంగా జరుగు ఆటో కార్మికుల మహా ధర్నా కు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆటో కార్మికులు కదలిరావాలని జిల్లా ఆటో కార్మికుల యూనియన్ అధ్యక్షులు కుర్రీ సైదులు తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మొదటగా మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టడంతో ఆటోలపై జీవనోపాధి పొందుతున్న లక్షలమంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు జీవనోపాధికి 12 వేలు ఇస్తామని 9 నెలలు గడుస్తున్న ఇంతవరకు అమలు చేయలేదన్నారు. మన హక్కులు సాధించుకొనుటకు జరుగు మహాధర్నాని విజయవంత ము చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారన్న అధ్యక్షతన ఈ మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి షేక్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు ఖుషి వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

# పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది

**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



తెలంగాణ పత్రిక అక్టోబర్ 3,(ములుగు జిల్లా ప్రతినిధి) ములుగు జిల్లా కేంద్రము లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలిక హాస్టల్ ను, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతొ కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ 16సంవత్సరాల తర్వాత పాఠశాల, వసతి గృహాలలో ఉండే విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని, ఏడు సంవత్సరాల తర్వాత పిల్లలకు అందించే డైట్ చార్జీలను కూడా 40% పెంచడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి లభిస్తుందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో పేదింటి బిడ్డలు వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించే వారి దృష్టిలో ఉంచుకొనిడైట్చార్జీలనుకాస్మోటిక్చార్జీలనుపెంచడంజరిగిందని,విద్యార్థులకుమంచివిద్యనుఅందించాలని ఉద్దేశంతో ఇంటర్నేషనల్ స్థాయి లో ఒకే చోట అందరి విద్యార్థులకు విద్యను అందించే దిశగా ప్రభుత్వం కార్యచరణ రూపొందిస్తుందని పేర్కొన్నారు.ప్రతి కుటుంబంలో విద్యావేత్తలు ఉంటే కుటుంబం, గ్రామం, సమాజం అభివృద్ధి బాటలో ముందుకెళ్తుందని తెలిపారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు జీవితంలో ఉన్నత ఆశయాలను వారి కుటుంబ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుకునే లక్ష్యంతో ముందుకెళ్లాలని అన్నారు. వసతి గృహాలలో ఉండే విద్యార్థులు అనేక విజయాలను సాధిస్తూ ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను చేదించాలని మంత్రి సీతక్క , స్థానిక మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ మేము వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించామని విద్యార్థులకు గుర్తు చేశారు. వసతి గృహాలలో ఉండి విద్యను అభ్యసించే వారికి ఎన్నో అపోహలు ఉంటాయని కేవలం పేదవారు మాత్రమే వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసిస్తారు కావచ్చు అని ఒక అనుమానంతో ఉంటారని కానీ నిజానికి వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించే విద్యార్థులకు ఎన్నో విషయాలు అర్థం చేసుకునే స్థాయి ఉంటుందని దాదాపు 500 మంది విద్యార్థులతో కలిసి ఉండటం వారితో వారి కుటుంబ పరిస్థితులను వారి యొక్క గ్రామాల పరిస్థితిలను చర్చించుకోవడం పట్ల సమాజంపై అవగాహన కూడా పెరుగుతుందని ప్రతి విద్యార్థి దశలో వసతి గృహంలో ఉన్న రోజులు మరుపురాని రోజులుగా ఉంటాయని పేర్కొన్నారు.పెరిగిన డైట్ చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లకు, హాస్టల్ సిబ్బందికి ఉందని గుర్తు చేసారు.మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్.మాట్లాడుతూ తాను కూడా వసతి గృహాలలో ఉంటూవిద్యనుఅభ్యసించానని, వసతి గృహాలలో ఉండే సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవిత ఆశయాలను నెరవేర్చుకోవడం కోసం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. స్థానిక మంత్రి ధనసరి అనసూయ సీతక్క అసెంబ్లీ సమావేశాలలో విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని మెస్ చార్జీలను కాస్మోటిక్ చార్జీలను పెంచాలని మాట్లాడడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల వారి యొక్క విద్య సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని చార్జీలను పెంచడం జరిగిందని తెలిపారు.వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించే విద్యార్థులు జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని , వసతి గృహాలలో ఉండే విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత లక్ష్యాలను కూడా సాధిస్తున్నారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందుకెళ్లాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థినీలు స్నానం చేయడానికి వేడి



నీటి సౌకర్యం లేదని మంత్రి, ఎంపీ దృష్టి కి తీసుకెళ్లగా త్వరలో జిల్లా లోని వసతి గృహాల్లో వేడి నీటి సరఫరా చేయడం కొరకు సోలార్ వాటర్ సిస్టమ్ ను ఏర్పాటు చేయడానికి ఎం పి, ఎం ఎల్ ఏ నిధుల ద్వారా సమకూరుస్తమని మంత్రి, ఎం పి విద్యార్థినీ లకు హామీ ఇచ్చారు.విద్యార్థినులతో కలసి మంత్రి, ఎంపి, కలక్టర్ మధ్యహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ప్రిన్సిపాల్ నర్మదా, తహసిల్దార్ విజయ భాస్కర్, ఎం పి డి ఓ రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం మాలల మహా పాదయాత్ర, ర్యాలీ

**- తెలంగాణ రాష్ట్ర మాలల అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- ఆదివారం రోజునగూడూరు మండల కేంద్రంలో, స్థానిక తహసీల్దారు కార్యాలయం నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు, జాతీయ రహదారిపై ర్యాలీగా బస్టాండ్ సమీపం లోని చౌరస్తా వరకు కొనసాగింది. మాలల మహాపాదయాత్రకు తరలివచ్చిన మాలల మహానాడు నాయకులను, గూడూరు మండల మాల మహానాడు నాయకులు పుష్పాలతో, వారిపై వెదజల్లుతూ ఘనంగా మద్దతిస్తూ, స్వాగతించారు. తదనంతరం మాలల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ, ఎస్సీ కులాల వర్గీకరణ వద్దు,కలిసి ఉంటేనే ముద్దు అనే నినాదంతోనే ఈ పాదయాత్రను, భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు. 38 రోజులు వెయ్యి కిలోమీటర్లు 16 జిల్లాలు 35 నియోజకవర్గాలు, గత నెల అక్టోబర్ 25, 2024 నుండి డిసెంబరు 1, 2024 వరకు, పాదయాత్ర ముగుస్తుందని అన్నారు. రాజకీయ పార్టీ నాయకుల కనుసన్నల్లో, ఎమ్మార్పీఎస్ ముసుగు లో మందకృష్ణ మాదిగ ఒక పథకం ప్రకారం, వారి స్వలాభం కోసం ఎస్సీ కులాలలో కుమ్ములాటలకు తెర తీశారని ఎద్దేవ చేశారు. ఆగస్టు ఒకటి 2024 ప్రజాస్వామ్యానికి చీకటి రోజు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఏడుగురు జడ్జీల ధర్మాసనం 6-1 మెజారిటీతో, ఎస్సీ/ ఎస్టీ వర్గీకరణ రాష్ట్రాల పరిధిలో చేసుకోవచ్చని ఇచ్చిన, గైడెన్స్ తో అంబేద్కర్ ఆశయాలపై ఒక గొడ్డలిపెట్టుగా మారింది. రాజ్యాంగ మౌలిక సూత్రాలను దెబ్బకొట్టేలా న్యాయవ్యవస్థలు కూడా రాజకీయ ప్రభావితం కావడం దురదృష్టకరం. మనువాద వారసులు దళితుల్ని విభజించి వారిని రాజ్యాధికారం నుండి దూరం చేయడం వల్ల అగ్ర కులాల ఆధిపత్యాన్ని కొనసాగించవచ్చునని, దళితులు కేవలం ఓటు బ్యాంకుగా చూసే కుట్రలకు తెరలేపారు. ఈ రాష్ట్రం లో మాలల జనాభా తక్కువ అని ఒక అసంబద్ధ, అశాస్త్రీయమైన లెక్కలు చూపిస్తూ రాజకీయ పార్టీలను, ప్రభుత్వాలను బ్లాక్ మెయిల్ చేస్తూ ఒక వర్గం పనికట్టుకొని సమాజాన్ని తప్పుదారి పట్టిస్తుంది. నిజానికి ఇప్పటివరకు మాల అనుబంధ కులాల జనాభాను వదిలి కేవలం మాలల జనాభాను తక్కువగా చూపించి ప్రచారం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణలో మాలల జనాభా ఎంత? మాదిగల జనాభా ఎంత? వాటి ఉపకులాల అనుబంధ కులాల జనాభా ఎంత? వారి స్థితిగతులు ఏంటి? అని జాతీయ మాల మహానాడు ప్రశ్నిస్తుంది. కలిసికట్టుగా ఉన్న ఎస్సీలను విడదీసి, రాజకీయంగా అనగదొక్కాలనే కుట్రలో భాగమే ఈ ఎస్సీకులాల వర్గీకరణ అని మాలల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు మానుకోవాలని, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం, ఈ మాలల మహా పాదయాత్రను కొనసాగిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. ఎస్సీలంతా ఒక తాటిపైకి వచ్చి, కలిసికట్టుగా ఉండటానికి ముకుమ్మడిగా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పాదయాత్రలో మాల మహానాడు రాష్ట్ర, జిల్లాల, మండలాల, గ్రామాల నాయకులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# డిఎస్సి నూతన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న తక్కల్లపల్లి రవీందర్ రావు

– నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ డీసీసీ అధికార ప్రతినిధి

నర్సంపేట నవంబర్ 3( తెలంగాణ పత్రిక ప్రతినిధినర్సంపేట నియోజకవర్గంఖానాపూర్ మండల్అశోకనగర్ గ్రామ%శీ%లో డి ఎస్ సి 2024 గ్రామానికి చెందిన యువకులు యువతులు స్కూల్ అసిస్టెంట్ గా జగటి సంపత్, జాడి నరేష్, ఎస్ జి టీ లుగా సి%శీ%గరబోయిన శృతి, జాడి రాధా, నిరటి మాధవి, నిరటి కిరణ్, ఎల్డి విజయ్ రాపోలు మురళీరాఘవేంద్ర పోస్టింగ్ లు పొందినవారిని సన్మానించిన తక్కలపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ.. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనకు కట్టుబడి వచ్చిన ఆరు నెలల్లోనే ఉద్యోగాలు కల్పించడం జరిగిందని అలాగే అశోక్ నగర్ గ్రామంలో ఇంతకుముందు ఏన్నా%శీ%డు లేని రీతిలో 8 మందికి ఒకేసారి రావడం అందుకు నిదర్శనమని మరియు ఆర్మీ%ఎ% పోలీస్ విభాగాలలో అశోక్ నగర్ గ్రామం నుంచి 75 మంది ఉండడం గొప్ప విషయంఅని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులుఎల్డి శ్రీనివాస్ గౌడ్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపని %ఎ%ి సెల్ మండల అధ్యక్షులు జాడి అచ్యుత



అయోధ్యనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్నా, మాజీ వార్డ్ మె%శీ%బార్ పొనుగోటి ప్రవీణ్, గ్రామ ఉపాధ్యక్షులు బండి సంజీవ కర్ర రాజేందర్ ఈసం నరసయ్య బుర్ర మురళి %ఎ%ి సెల్ గ్రామ అధ్యక్షులు జాడి వెంకటేష్ యూత్ అధ్యక్షులు కుస మునిధర్ బీసీ సెల్ అధ్యక్షులు ,కదూర్ సారయ్య బొంపెల్లి అనిల్, రసాల రమేష్ ఇరుప లక్ష్మణ్ బుదిగే కొమురయ్య కదూర్ సమ్మయ వజ్ర శ్రావణ్ వేంపల్లి సాయి గట్టి రవి ఓడపెల్లి రాజు అలకుంట రాజు గోనెల మురళి బుదిగే రాజు పట్టం సతీష్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సర్వసాధారణం



ఆత్రం సుగుణక్కఉట్నూర్ నవంబర్ 03:తెలంగాణ పత్రిక ఉట్నూర్ ఐటిడిఏ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తూ పదవి విరమణ పొందిన రాథోడ్ భీమ్ రావు కు మండల కేంద్రంలో సన్మాన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క హాజరై రాథోడ్ భీమ్ రావు దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ ఐటీడీఏలో ప్రభుత్వపరంగా వచ్చిన నిధులను సక్రమంగా వినియోగిస్తూ ఏజెన్సీ ప్రాంతాల్లోని మారుమూల గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించడంతోపాటు, భవన నిర్మాణాలు చేపట్టడంలో రాథోడ్ భీమ్ రావు కృషి చేశారని తెలిపారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సర్వసాధారణమని శేష జీవితం ఆనందంగా గడపాలని, అవసరమైన సమయంలో ఆదివాసి గిరిజనులకు తన వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు.

## తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక )తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు మల్లాపూర్ డివిజన్ పరిధిలోని తిరుమల మిలీనియం ఫేస్ 2 నీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించారు. అక్కడ నెలకొన్న ప్రధాన సమస్యలు రోడ్డు స్ట్రీట్ లైట్స్ డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఇండస్ట్రియల్ వారితో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తిరుమల మిలీనియం ఫేస్ 2 సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట పట్టణ పర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ -సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 03 : సూర్యాపేట పట్టణ పర్టి లైజర్స్, పెస్టిసైడ్స్%ಡ% సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యూ హొటల్ లో 2024-26 వరకు 2 సంవత్సరములకు గాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పోతు భాస్కర్, ఉప్పల ఆనంద్ అధ్యక్షులుగా మొరిశెట్టి యోగి ప్రధాన కార్యదర్శిగా శ్రీకాకొళ్ళ పు రామకృష్ణ కోశాధికారిగా ఉప్పల రమేష్ తో పాటు మిగతా సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ పర్టి లైజర్స్ పెస్టిసైడ్స్ %ಡ% సీడ్స్ డీలర్లు పబ్బా ప్రకాష్ మిరియాల రామమూర్తి ఉప్పల ప్రవీణ్ ,ఉప్పల శ్రవణ్ కుమార్ ఉప్పల రవి, బద్దం వెంకటరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,మాడుగుల రుక్మాధర్, మంచి కంటి రామమూర్తి, కర్నాటి నారాయణరావు,మిర్యాల నాగరాజు తదితర డీలర్లు పాల్గొన్నారు.

## ఖమ్మం నందు పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి పువ్వాడ కుమార్!!

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 3):- బల్లేపల్లి 3వ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ గారు ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి మృతికి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు. వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. వారి మరణం తీరని లోటని తన ప్రగాఢసానుభూతి తెలియజేసారు పుట్టకోట 15వ డివిజన్ నందు దుండేటి సత్యనారాయణ రెడ్డి భార్య సులోచన ఇటీవల మరణించగా వారి దశదిన కర్మకు హాజరయ్యారు సిపిఐ నాయకులు జానీమియా గారి తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు 3వ డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ బిసి నాయకుడు పురం వెంకన్న ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు,టేకులపల్లి ఆంధ్ర బ్యాంకు సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రా రెడ్డి,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,పార్టీ ప్రచార కార్యదర్శి షకీనా,నాయకులు షేక్ ఉస్మాన్,కాట్రాల శ్రీరాములు,రవి,సత్యవర్ధన్ రెడ్డి,దినేష్,సద్దాం,నెమలి కిషోర్,అనిల్,ప్రాన్సిస్ పాల్గొన్నారు.



## మానవత్వాన్ని చాటుతున్న యువత





### - ప్రమాదాలు జరగకుండా గండిపడిన రోడ్డుని మట్టితో చదును చేసిన యూత్

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్,03)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో గ్రామ మూల వాగు దగ్గర మరియు సాయిబాబా గుడి దగ్గర పెద్ద కయ్య(గండి ) పడటం వలన ఈ రహదారి వెంబడి ప్రయాణించే ప్రయాణికులకు ప్రమాదం జరిగేలా ఈ రోడ్డు వుంది కాబట్టి , జేసీబీ,ట్రాక్టర్ సహాయంతో తమ స్వంత ఖర్చులతో గల్ఫ్ కార్మికుల అధ్యక్షులు గంగిపెల్లి రాజశేఖర్,మట్టిని పోసి కయ్యలను పూడ్చి మానవత్వాన్ని చాటుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమం లో పోతర్ల కుమార్,గంగిపెల్లి స్వామి కుమార్,నల్లగొండ ప్రదీప్,వాసం శ్రావణ్ , మహేష్, రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ...



ఎల్లారెడ్డి పేట, తెలంగాణ పత్రిక నవంబర్ 03:రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటమండల కేంద్రంలోని ఐదుగురు లబ్ధిదారులకు మంజూరు అయిన సీఎం సహాయనిధి చెక్కుల డబ్బులు71,500 రూపాయల కు సంభందించి న చేక్కులను బి ఆర్ ఎస్ నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట టౌన్ అధ్యక్షులు ఎడ్ల సందీప్ ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి ,



ఎల్లారెడ్డిపేట ఎంపీటీసీ ఎలగందుల అనసూర్య నర్సింలు, సొసైటీ డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహారెడ్డి, మీసం రాజం, పందిర్ల పరుశురాం గౌడ్, బాధ రమేష్, గంట బాలా గౌడ్, డాక్టర్ నల్లనాగుల శ్రీనివాస్, అజీముద్దీన్, దేవేందర్, గుండాడి వెంకన్న ,చందనం శివరామకృష్ణ, శ్రీకాంత్ , పవన్ ,బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల సంస్కృతికి ప్రతీక దండారీ సంబరాలు

**- జాటోత్ దవిత్ కుమార్**
**- గిరిజన ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి**
**- రాథోడ్ రమేష్ బీజేపీ మండల అధ్యక్షులు**
**- గుస్సాడి దండారీ ఉత్సవాల్లో పాల్గొని తమవంతు కానుకలను సమర్పించి ప్రత్యేక ఆశీర్వాదాలు అందుకున్న అభ్యుదయ సేవా ఫౌండేషన్ సభ్యులు**



ఆసిఫాబాద్ లింగాపూర్ నవంబర్ 03:తెలంగాణ పత్రిక లింగాపూర్ (మాన్కు పటేల్ గొండుగుడా)ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు గొప్పవని, ఈ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఎంతైనా ఉందని అభ్యుదయ సేవా ఫౌండేషన్ గౌరవ సభ్యులు జాటోత్ దవిత్ కుమార్ అన్నారు. అదివారం లింగాపూర్ మండలంలోని మాన్కు పటేల్ గూడ గ్రామాల్లో గుస్సాడీ దండారి ఉత్సవాల్లో పాల్గొని, ఎత్మాసూర్ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పటేల్, మహజనులు పెద్దల ఆశీర్వాదాలు అందుకోవడం జరిగింది. గుస్సాడి దండారి కళా బృందానికి, పంచులకు తమవంతు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా గౌరవ సభ్యులు రాథోడ్ యువరాజ్ టీచర్, రాథోడ్ రమేష్ బీజేపీ మండల అధ్యక్షులు, రాథోడ్ నరేష్, జాధవ్ సుశీల్, దవనె విశ్వకాంత్, జాధవ్ మారుతీ, జాధవ్ నవీన్, పవార్ ఉద్దల్, జాటోత్ దవిత్ కుమార్ హెల్పింగ్ హ్యాండ్స్ ద్వారా చిన్ని కానుకలను సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవని వారు పేర్కొన్నారు. ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాలను ముందుతరాలకు అందించే భాద్యత ముఖ్యంగా నేటి సమాజ పెద్దలు, యవతరంపై ఉందన్నారు. యువత సామాజిక సేవలో ముందుకు రావాలని లింగాపూర్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు రాథోడ్ రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ మేశ్రం బాది పటేల్, దేవారీలు, మహాజన పెద్దలు, గ్రామ యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట పట్టణ పర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ -సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 03 : సూర్యాపేట పట్టణ పర్టి లైజర్స్, పెస్టిసైడ్స్%ಡ% సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యూ హొటల్ లో 2024-26 వరకు 2 సంవత్సరములకు గాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పోతు భాస్కర్, ఉప్పల ఆనంద్ అధ్యక్షులుగా మొరిశెట్టి యోగి ప్రధాన కార్యదర్శిగా శ్రీకాకొళ్ళ పు రామకృష్ణ కోశాధికారిగా ఉప్పల రమేష్ తో పాటు మిగతా సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ పర్టి లైజర్స్ పెస్టిసైడ్స్ %ಡ% సీడ్స్ డీలర్లు పబ్బా ప్రకాష్ మిరియాల రామమూర్తి ఉప్పల ప్రవీణ్ ,ఉప్పల శ్రవణ్ కుమార్ ఉప్పల రవి, బద్దం వెంకటరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,మాడుగుల రుక్మాధర్, మంచి కంటి రామమూర్తి, కర్నాటి నారాయణరావు,మిర్యాల నాగరాజు తదితర డీలర్లు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం హర్షనీయం...



### - నిధి మోక్షిత్ ఫౌండేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు...

(తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా నవంబర్ 3)వైరాలో మోక్షిత నిధి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ రామోజీ ఉప్పలా చారి జన్మదినం వేడుక సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అ తిథిగా వైరా సబ్ ఇన్స్పెక్టర్ వంశీ కృష్ణ భాగ్యరాజ్ విచ్చేసి అందరికి ఆదర్శవంతంగా రక్త దానం చాలా సంతోషమని ఉన్నారు ఈ సందర్భంగా శ్రీరామోజీ ఉప్పలా చారీ మాట్లాడుతూ పరిసర ప్రాంత యువత కు ట్రైనింగ్ ఇస్తూ నిరుద్యోగ నిర్మూలనలో ఎంతో ప్రముఖమైన పాత్ర పోషిస్తున్నానని అన్నారు అదే విధముగా ఎంతో మంది పేద నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని కొనియాడారు ఈ కార్యక్రమంలో మరొక విశిష్ట అతిథిగా ప్రముఖ డా,కూరపాటి ,ప్రదీప్ పాల్గొని ఇలాంటి రక్త దాన కార్యక్రమాలు చేయడం ఎంతో మంది తలసేమియా చిన్నారి జీవితాలను కాపాడటంలో చారీ జన్మదిన సందర్భంగా ముందుకు రావడం ఎంతో హర్షనీయం అని పేర్కొన్నారు చారీ చేస్తున్న సంఘ సేవా మరియు సాఫ్ట్వేర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా నిరుపేద యువత కు ఉద్యోగ అవకాశాలు వచ్చేలా చేయడం యువత కు చారీ ఒక వరం అని అన్నారు ఈ మెగా రక్త దాన శిభిరానికి భారీ సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. వారితో పాటు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొని,చారీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు భోజనం, కార్యక్రమాలు చేపట్టారు

# మాస్టిన్ కులస్తుల హక్కుల కోసం ఉద్యమానికి సిద్ధం కావాలి

**- ప్రభుత్వాలు మాస్టిన్ కులస్తులను గుర్తించకపోవడం బాధాకరం..**
**- మాస్టిన్ కులస్తుల హక్కులను కాల రాస్తున్నారని ఆవేదన..**
**- మాస్టిన్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ నాగిళ్ల నరసయ్య..**
**- రామంచలో ఘనంగా మాస్టిన్ హక్కుల పోరాట సమితి ప్రథమ సదస్సు..**



చిగురుమామిడి,నవంబర్ 03(తెలంగాణ పత్రిక):మాస్టన్ కులస్తుల హక్కుల సాధన కోసం ఉద్యమానికి ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని తెలంగాణ మాస్టిన్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ నాగిళ్ల నరసయ్య పిలుపునిచ్చారు.ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో మాస్టిన్ హక్కుల పోరాట సమితి ప్రథమ సదస్సును పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ మాస్టిన్ కులస్తుల హక్కులను కాలరాస్తున్నారని,తమ హక్కులను తమకు దక్కకుండా చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎవ్వరు ఎస్సీ ఉపకులాలను పట్టించుకున్న పాపాన పోలేదని,ఇప్పటికైనా తమ ఉప కులాలను గుర్తించి తమకు రావలసిన హక్కులను నిధులను,సదుపాయాలను ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఎస్సీ ఉపకులాలకు అన్యాయం జరగకుండా ఉండాలంటే ఏబిసిడి వర్గీకరణలో తమ కులాన్ని ఏ లో గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ స్వరాష్ట్ర కోసం ఉద్యమించిన తమ మరోసారి తమ హక్కుల సాధన కోసం ఉద్యమం ప్రారంభించేందుకు సన్నద్ధమవుతున్నామని అన్నారు.78సంవత్సరాల భారతదేశంలో మాస్టిన్ కులాన్ని గుర్తించకపోవడం బాధాకరంగా ఉందన్నారు.ఏ విధమైన అభివృద్ధికి నోచుకోలేక దీన స్థితిలో జీవిస్తున్నామని,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో తమ కులాన్ని గుర్తించి తమకు రావలసిన అటువంటి హక్కులను మాకు ఇప్పియ్యవలసిందిగా డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ తమ మాస్టిన్ కులాన్ని గుర్తించి సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కోరారు.భూమిలేని పేదలను గుర్తించి 5ఎకరాల భూమిని ప్రభుత్వం ఇవ్వాలని,ఒక ట్రాక్టర్ ను సబ్సిడీలో ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దర్శనం శంకర్,మాస్టిన్ హక్కుల రాష్ట్ర నాయకులు బుద్ధుల రమేష్, నాగిళ్ల కిష్టయ్య,దర్శనం సంపత్, సిద్దిపేట జిల్లా నాయకులు దర్శనాల సారయ్య,నాగిళ్ల పెంటయ్య,నాగిళ్ల నాగరాజు, రామంచ మాస్టిన్ కాలనీవాసులు 200మంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం-ఏ ఈ రమేష్



దమ్మపేట మండలం, నవంబర్ 3, (తెలంగాణ పత్రిక) మండల పరిధిలోని నాయుడుపేట, లింగాలపల్లి సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటలకు వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని ఏఈ రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. 33 కేవి లింగాలపల్లి ఫీడర్ పై మరమ్మత్తులు ఉన్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అయన తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించగలరని కోరారు.

## ధర్మ సమాజ్ పార్టీ మహా సమ్మేళనానికి హాజరైన నాగార్జున మహారాజ్



తుంగతుర్తి : నవంబరు 3. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి:ఆదివారం రోజున హైదరాబాదులోని ఆదిబట్లలో జరుగుతున్న ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల (మొదటి ప్లీనరీ) మహా సమ్మేళనానికి నాగారం మండలం నుండి ధర్మ సమాజ్ పార్టీ ముఖ్య నాయకులు బయలుదేరడం జరిగింది. ఈకార్యక్రమంలో నాగారం మండల కన్వీనర్ చిప్పలపల్లి నాగార్జున మహారాజ్, కో కన్వీనర్ లు పేరాల పెద్ద శ్రీనివాస్ ,పేరాల వీరేష్ , చిప్పలపల్లి అనుదీప్ ,మందుల సైదులు మండల నాయకులు పేరాల ఈశ్వర్ ,అర్జున్ ,నరేష్, వెంకటేష్ ,దానయ్య ,దిలీప్, వీరస్వామి ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన డాక్టర్ కంభంపాటి పుల్లారావు



నర్సంపేట నవంబర్ 3( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన ఇంగోలి నాగేశ్వర్ రావు తల్లి ఇంగోలి రాధ ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందగా విషయం తెలిసి వారి ఇంటికి వెళ్ళి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి వెంట భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కునమళ్ళ పృథ్వీరాజ్, వనపర్తి మల్లయ్య , జూలూరి మనీష్ , శేఖర్ , రాజమల్లు, రవి , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గజ్వేల్ లో నేడు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 03, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ లో సోమవారం పత్తి సిసిఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, సెక్రెటరీ జాన్ వెస్లీ తెలిపారు. ఉదయం 9 గంటలకు జగదేవ్ పూర్ మండలం గొల్లపల్లి రోడ్ లో శ్రీనివాస కాటన్ ఇండస్ట్రీ, గజ్వేల్ లోని పిడ్చెడ్ రోడ్ లో గల ఈశ్వర సాయి కాటన్ ఇండస్ట్రీ, రామాంజనేయ కాటన్ ఇండస్ట్రీలో మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇట్టి అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు.

# రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది









**- రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క**

తెలంగాణ పత్రిక అక్టోబర్ 3,(ములుగు జిల్లా ప్రతినిధి )ములుగు జిల్లా లో ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాటు పూర్తి.రైతులకు అందుబాటులోకి రానున్న ధాన్యం గోదాములు.రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనీరాష్ట్రపంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.ఆదివారం ములుగు జిల్లా కేంద్రము లోని పాల్ సబ్ పల్లి రోడ్డు లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 1000 ఎంటి గోదాంను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., పిఎస్ సి ఎస్ చైర్మన్ సత్తి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతొకలసిరాష్ట్రపంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి వడ్ల గింజలను ప్రభుత్వంకొనుగోలుచేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. ములుగు ప్రాంతంలో చాలా మంది రైతులు ఎక్కువ ధాన్యాన్ని పండించడం జరుగుతుందని , పండించిన పంటను దృష్టిలో ఉంచుకొని ములుగు ప్రాంతంలో ఎక్కువ సంఖ్యలోగోదాంలుఏర్పాటుచేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రైస్ మిల్లర్లు, పిఎసిఎస్ కేంద్రాలు సమన్వయంతో రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి రైతులకు మేలు చేసే విధంగా చూడాలని అన్నారు. ములుగు ప్రాంతంలో ధాన్యం రావడానికి కొంత ఆలస్యం అవుతున్నప్పటికీ అధికారులు పకడ్బందీ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని,సూచించారు.రాబోయే రోజుల్లో ములుగు ప్రాంతంలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏకకాలంలో ప్రారంభించడం జరుగుతుందని , త్వరలోనే రైతులకు అందుబాటులోకి వస్తాయనితెలిపారు.అదేవిధంగా ఎక్కడైతే గోదాం నిర్మాణం అవసరం ఉంటుందో రైతులు జిల్లాకలెక్టర్.కుతెలియజేయాలని పేర్కొన్నారు. ములుగు ప్రాంతంలో ఉపాధి హామీ పథకం పనులలో భాగంగా రైతులకు ఉపయోగపడే పనులను చేసే దిశగా చూడాలని, చెక్ డ్యాం ల నిర్మాణం వంటి పనులు చేయాలని అన్నారు.వీటి కోసం దాదాపు రాష్ట్రం వ్యాప్తంగా 1370 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. ఐటీడీఏ నుంచి 50 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని, పంచాయతీ రాజ్ విభాగం నుంచి సీసీ రోడ్స్ నిర్మాణం వంటి పనులు గుర్తించడం జరిగిందని తెలిపారు.ఉపాధి హామీ పనులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపెట్టాలని , గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలకు పని దినాలు కల్పించడంతోపాటు , పనులుఅందరికీఉపయోగపడే విధంగా ఉండే విధంగా చూసుకోవాలని, చేసే ప్రతి పని అందరికీ ఉపయోగకరంగా ఉండాలని, పనుల విషయంలో నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కూలీల జీవన ప్రమాణాలను పెంపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు చేపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డి సి ఓ సర్దార్ సింగ్, పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మెన్ రాజు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు బాదం ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు,

# విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

**- పేదలను ప్రభుత్వ విద్యకు దూరం చేసిన కేసీఆర్**
**- కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్న సీఎం రేవంత్ రెడ్డి**
**- డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుతో 7,65,700 మంది విద్యార్థులకు ప్రయోజనం**
**- డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి**





గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 3, (తెలంగాణ పత్రిక):ప్రభుత్వ విద్యారంగాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేయగా, గురుకుల, ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు కనీసం కాస్మోటిక్ చార్జీలు కేసీఆర్ పెంచలేదని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి, గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తో కలిసి గజ్వేల్ లోని బాలికల హాస్టల్లో (హబ్) రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసి మాట్లాడుతూ కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ విద్యను తీర్చిదిద్దుతో సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవడంతో పేద విద్యార్థుల నుండి హర్షం వ్యక్తం అవుతున్నట్లు స్పష్టం చేశారు. కాగా డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుతో ఆదివారం గజ్వేల్ లోని బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆయన పాలాభిషేకం చేయడంతో పాటు కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతానికి భిన్నంగా డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పటికే 50 వేల పైగా ఉద్యోగాలు భర్తీ చేయగా, జీర్ణించుకోలేని కేటీఆర్, హరీష్ రావు తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వ రెసిడెన్షియల్, సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న 7,65, 700 ప్రయోజనం కలిగిందని, ఈ జీవో విడుదల చేయడంతో పాటు వెంటనే వర్తింపజేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇవ్వడంతో పేద విద్యార్థుల నుండి సంతోషం వ్యక్తం అవుతున్నట్లు తెలిపారు. కాగా డైట్, కాస్మోటిక్ ఛార్జీల పెంపు 7వ తరగతి వరకు రూ 950 నుండి రూ.1330కి పెంచినట్లు తెలిపారు. అలాగే 8 నుంచి 10వ తరగతి వరకు రూ.1100 నుంచి రూ.1540కు, ఇంటర్ నుంచి పీజీ వరకు డైట్ ఛార్జీలను రూ 1,500 నుంచి రూ.2,100కు పెంచినట్లు స్పష్టం చేశారు. దీంతో పాటు 3 నుంచి 7వ తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ.55గా ఉన్న కాస్మోటిక్ ఛార్జీలను రూ.175కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం నిర్ణయం తీసుకుందని అన్నారు. 8 నుంచి 10వ తరగతి వరకు కాస్మోటిక్ ఛార్జీలలను రూ.75 నుంచి రూ.275కి పెంచారు. వేద విద్యార్థుల తరుపున ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ వార్డెన్స్ లక్ష్మి స్వప్న జగదేపూర్ మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఏఎంసి డైరెక్టర్ నర్సింహారెడ్డి వహీద్ యాదయ్య మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు ఎంసెట్ రాజు నాయకులు సికిందర్ రెడ్డి నక్క రాములు జహీర్ సుభాష్ చంద్రబోస్ నగునూరి సత్యనారాయణ శివారెడ్డి అజ్గర్ రమేష్ గౌడ్ శివులు కొడకల బాలు డప్పు గణేష్ దయ్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు కండువా కప్పి ఆహ్వానం



**- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి**

దుబ్బాకప్రతినిధి,నవంబర్,03(తెలంగాణ పత్రిక): రాయపోల్ మండలం రామరం గ్రామానికి చెందిన బీజేపీ,బిఆర్ఎస్,నాయకులు, కార్యకర్తలు సుమారుగా 50 మంది కార్యకర్తలతో కలిసి బీజేపీ,బిఆర్ఎస్ పార్టి లకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక లో ఓడిపోయిన,నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని,ప్రజలకు ఆరు గ్యారంటీ లు అందించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య,మండల అధ్యక్షుడు తప్పెట సుధాకర్,మరియు రామారం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఓటు హక్కును వినియోగించు కోవాలి



**- రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో గ్రామాన్ని అభివృద్ధి చేసే నాయకున్ని ఎన్నుకోవాలి**

వీర్నపల్లి(తెలంగాణ పత్రిక, 03)రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలక్షన్ లను దృష్టిలో పెట్టుకొని యువత సమర్థవంతమైన నాయకున్ని ఎన్నుకోవటానికి యువత బలంగా ఆలోచన చేస్తుంది కాబట్టి కొత్తగా ఓటు వేసే వాళ్లు మంచి నాయకుడికి ఓటేసి గెలిపించుకోని మన గ్రామన్ని అభివృద్ధి పరచుకోవాలి ఓటు హక్కు లేని వాళ్ళు కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకొని మంచి సమర్థవంతమైన నాయకుడిన్ని గెలిపించుకోవడానికి వినియోగించుకోవాలి మన వీర్నపల్లి మండలాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలని పరమాల మల్లేశం యాదవ్ తెలిపారు

# ఘనంగా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ జన్మదిన వేడుకలు



చిగురుమామిడి,నవంబర్03 (తెలంగాణ పత్రిక):చిగురుమామిడి మండల కేంద్రంలో ఆదివారం రోజున మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్,బిసి సంక్షేమా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ 53వ,జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గీకురు రవీందర్ ని శాలువాలతో సత్కరించారు.బర్త్ డే కేకు వితరణ అనంతరం స్వీట్లు పంచి పెట్టారు.పెద్ద ఎత్తున బానా సంచా కాల్చారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు,మిత్రులు, శ్రేయోభిలాషులు గీకురు రవీందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు తినిపించారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, సింగిల్ విండో డైరెక్టర్ తాళ్లపల్లి తిరుపతి,యం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు బెజ్జంకి అంజయ్య,చిగురుమామిడి మండల బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్,ఇందుర్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గట్టు శ్రీనివాస్,నాయకులు గందె రమేష్,పిట్టల శ్రీకాంత్, చెల్పూరి విష్ణుమా చారి,గట్టు ప్రశాంత్,పెసరి శ్రీనివాస్, గుజ్జుల రాజు,కాశరాజు నాగరాజు,చిట్టెల కృష్ణ,అన్న సమ్మయ్య,నిలిగొండ దశరథం, నిలుగొండ తిరుపతి,కూన తిరుపతి,గట్టు రంజిత్,దైవల శ్రీకాంత్,కూన సురేష్,నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్చరీ క్రీడలో అగ్రభాగాన మనమే నిలవాలి

**- విద్యాభ్యాసంతో పాటు క్రీడలు భాగం కావాలి**

**- అధ్యక్షులుగా టి రాజు కృషితో విలువిద్యకు మరింత గుర్తింపు వస్తుంది**

**- ఒలంపిక్ క్రీడల్లో మనవాళ్లు నైపుణ్యం చూపాలి**

**- డాక్టర్ యాదవ రెడ్డి మెదక్ ఎమ్మెల్సీ**

**- సంపన్నులకే పరిమితమైన అర్చరిని గ్రామీణ ప్రాంతాలకు తీసుకువెళ్తాం**

**- గజ్వేల్ లో విలువిద్య శిక్షణా కేంద్రం ఏర్పాటు**

**- టి రాజు, నూతనంగా ఎంపికైన రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు**

**- గజ్వేల్ లో ప్రజాసంఘాల ఘన సన్మానం**







గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 03, (తెలంగాణ పత్రిక):ఆర్చరీ క్రీడ భారతదేశ పూర్వీకులకు సంబంధించినదని సనాతనంగా వస్తున్న ఈ క్రీడ నైపుణ్యాన్ని భావితరాలకు అందించడంలో కృషి జరగాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. సంపన్నులకే పరిమితమైన అర్చరి క్రీడను గ్రామీణ ప్రాంతాలకు తీసుకువెళ్లి నైపుణ్యం పెంచి అంతర్జాతీయ స్థాయిలో, ఒలంపిక్ క్రీడల్లో తమ వాళ్ళు అగ్రభాగాన నిలిచినట్లు కృషి జరగాలని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎంపికైన టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రముఖ న్యాయవాది టి రాజుకు గజ్వేల్ లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పాతూరు సుధాకర్ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి తదితరులు పాల్గొని ప్రసంగించారు. సంపన్న వర్గాలకే పరిమితమైన ఆర్చరీ క్రీడ రాష్ట్ర స్థాయి అధ్యక్ష బాధ్యతలు తలకొక్కుల రాజుకు దక్కడం శుభపరిణామమని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పాతూరు సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రధాన క్రీడలలో ఆర్చరీ క్రీడ ఒకటి కాగా, పట్టణ ప్రాంతాలకే పరిమితమైన ఈ క్రీడను గ్రామీణ స్థాయికి విస్తరింప చేయాలని ఆకాంక్షించారు. ప్రాచీన యుగ%శీ%లో అత్యంత ప్రాధాన్యత కలిగిన విలువిద్య క్రీడ కాలక్రమేనా అంతరించిపోగా, ఈ క్రీడకు సాంకేతికత జోడించడంతో రాజవంశీకులు, ఉన్నత వర్గాలు, ధనికులు, సంపన్న వర్గాలకు పరిమితమైందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విలువిద్య నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఎందరో ఉన్నారని వారికి సరి అయిన ప్రోత్సాహం ఆర్థిక స్తోమత లేక వారి ప్రతిభ మరుగున పడిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే విస్తృత సామాజిక సేవలు, ప్రజా కళలు పోషిస్తున్న రాజుకు ఈ ఉన్నత పదవి దక్కడం హర్షనీయమని, ఆయన నేతృత్వంలో గ్రామీణ ప్రాంతాలకు ఈ క్రీడ విస్తరిస్తుందనే నమ్మకం ఉన్నట్లు పేర్కొన్నారు. ఆర్చరీ క్రీడపై ఆసక్తి ఉన్న టి రాజు ఆ క్రీడను విస్తరించడానికి పట్టుదలతో ఉన్నత పదవి సాధించగా, గ్రామీణ ప్రాంత ఆర్చరీ క్రీడాకారులకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని ఆశించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందని ద్రాక్షగా ఉన్న న్యాయాన్ని హైకోర్టు అడ్వకేట్ గా తన సలహాలతో బడుగులదరి చేర్చినట్లు కొనియాడారు. గ్రామీణ ప్రాంతాలకు ఆర్చరీ క్రీడను విస్తరిస్తాంఆర్చరీ రాష్ట్ర క్రీడాభిమానులు తనపై ఉంచిన బాధ్యతకు మరింత ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఈ క్రీడను గ్రామీణ ప్రాంతాలకు తీసుకువెళ్లడానికి శాయశక్తుల కృషి చేస్తానని రాష్ట్ర ఆశ్చర్య అసోసియేషన్ చైర్మన్ టి రాజు పేర్కొన్నారు. గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తూ గజ్వేల్ లో మొట్టమొదటగా ఆర్చరీ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రపంచ స్థాయిలో ఆర్చరీ క్రీడకు అత్యంత ప్రాధాన్యత ఉండగా, ఒలింపిక్ క్రీడల్లో దీపిక కుమారి, లింభారాం వంటి క్రీడాకారులు ప్రతిభ చాటుతూ దేశానికి మంచి పేరు తెస్తున్నట్లు తెలిపారు. టీవైఆర్ ఫౌండేషన్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు విస్తృతం చేయగా, రాష్ట్ర ఆర్చరీ అధ్యక్ష పదవి దక్కడం మరింత బాధ్యత పెంచిందని పేర్కొన్నారు. విద్యలో క్రీడలు భాగం కావాలని, తద్వారా ఉన్నత చదువులు, ఉద్యోగాల్లో క్రీడా రిజర్వేషన్ దక్కించుకోవచ్చని క్రీడాకారులకు వారి తల్లిదండ్రులకు సూచించారు. గజ్వేల్ ప్రాంత క్రీడాకారులు, నిరుద్యోగులు, విద్యార్థులు ఈ అద్భుత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గేయ రచయిత మాస్టార్జి తాను రచించిన పాట చదివి వినిపించగా, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయోద్దీన్, కౌన్సిలర్లు వంటేరు గోపాల్ రెడ్డి, ఉప్పల మెట్టయ్య గుప్త, భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, బొగ్గుల చందు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ గుప్త, ఐఎంఏ నాయకులు డాక్టర్ లింగం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాండరి, పద్మశాలి సంఘ అధ్యక్షులు రాజారాం, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయ సంఘ నేత సత్యనారాయణ, పద్మశాలి యువజన విభాగం అధ్యక్షులు ప్రేంకుమార్, నిర్వాహకులు రమణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వస్త్ర వ్యాపారులు జర భద్రం..

**- దిలార్ పూర్ కలీం బట్టల దుకాణం కు బట్టలు ఉద్దెర ఇచ్చావో డబ్బులు అడుగుతే తాటతీస్తాడు**

గంగాధర తెలంగాణ పత్రిక నవంబర్ 3గంగాధర మండలం గర్శకుర్తి గ్రామనికి చెందిన గర్శకుర్తి చేనేత కార్మికునీ ఆలస్యంగా చెప్పిన ఆవేదన నిర్మల్ జిల్లా దిలార్ పూర్ మండలం లోని కలీం బట్టల దుకాణం యజమాని,కి , గర్శకుర్తి గ్రామ ని చెందిన చేనేత కార్మికుడు చిరు వ్యాపారి చేనేత వస్త్రం లు గత మూడు సంవత్సరాల క్రితం ఉద్దెర కలీం కు ఇచ్చాడు తిరిగి డబ్బులు షాప్ కు వెళ్లిన ప్రతిసారి రేపు మాపు అంటూ మూడు సంవత్సరాల నుంచి జరుపుతున్నాడు , మంగళవారం రోజున డబ్బులు ఇవ్వ లేకుంటే నేనిచ్చిన వస్త్రములు నావి నాకు వాపస్ ఇవ్వండి బ్రతిమాలిన డబ్బులు ఇవ్వలేదు నన్ను డబ్బులు అడుగుతావా అని తిడుతూ బట్టలు యజమాని కలీం మరియు వారి కుమారుడు కలిసి తలపై ఇనుప రాడు తో రక్తం కారే తట్టు కొట్టారు తల తిరిగి కింద పడిపోతే కనికరం లేకుండా పది నిమిషంలో నీవు వచ్చిన దారి వెళ్లకుంటే నీ వెకిల్ పై పెట్రోల్ పోసి అగ్గిపుల్లతో అంటూ పెడతాం అని బెదిరించారు చేసేది ఏమీ లేక, ముక్కులో నుంచి రక్తం కారుతుండగా దిలార్ పూర్ పోలీస్ స్టేషను కు వెళ్లి అప్లికేషన్ ఇచ్చాడు దానికి ఎస్ఐ వెంటనే స్పందించి కలీం మరియు వారి కుమారుడు పైన కేసు ఫైల్ చేయడం జరిగింది , వస్త్ర వ్యాపారులు ఎవరైనా కలీం బట్టల దుకాణం యజమానికి ఉద్దెర బట్టలు ఇస్తే మీకు కూడా ఇలాగే అన్యాయం జరుగుతుంది దయచేసి ఎవరు కూడా ఇతనికి ఉద్దెర ఇవ్వకండి అని తోటి చేనేత కార్మికుడు ఆవేదన వ్యక్తం చేశారు

# కాలభైరవ ఆలయంలో కార్తీక మాస రెండవ రోజు ఆకాశదీపాలంకరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 3 తెలంగాణ పత్రికఉప్పల్ భగయత్ హెచ్ఎండిఏ లేఅవుట్ నందు ఓం శ్రీ స్వయంభు కాలభైరవ స్వామి దేవస్థానం లో కార్తీక మాసం రెండవ రోజు ఆకాశదీపాలంకరణను ఆదివారం సాయంత్రం ఆకాశ దీపారాధన పలువురు భక్తుల మధ్య ఆలయ అర్చకులు పూజలు చేసి దీపాలంకరణ చేశారు, అనంతరం ఆలయ అర్చకులు ఆలయ కమిటీ బృందం పాల్గొన్నారు

# ఎఫ్ జీ ఎఫ్ అండర్- 14 బాలికల కబడ్డీ పోటీలలో గెలుపొందిన శ్రీరంగాపూర్ బాలికల

తెలంగాణ పత్రిక నవంబర్ 3 శ్రీరంగపూర్ మండలం జట్టు పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్ జి ఎఫ్ అండర్ -14 బాలికల కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. కబడ్డీ పోటీలలో ఉమ్మడి మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన పాఠశాలల నుండి బాలికలు మరియు బాలురు కబడ్డీ పోటీలలో పాల్గొనడం జరిగింది. బడ్డీ పోటీలలో శ్రీరంగాపురం నుండి బాలికల జట్టు మరియు బాలుర జట్టు రెండు టీంలు రజిత టీమ్ చాలా చక్కటి ప్రదర్శన ప్రతిభను ప్రదర్శించి. ఎఫ్ జి ఎఫ్ అండర్ -14 కబడ్డీ పోటీలలో మొదటి ప్రైజ్ గెలుపొందడం జరిగింది. టీమ్'లకు కోచ్ సి.ప్రవీణ్ కుమార్ యాదవ్ శిక్షణ ఇవ్వడం జరిగింది. గెలుపొందిన టీమ్'కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీం లీడర్ రజిత టీమ్'కు మొదటి బహుమతి ప్రధానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కబడ్డీ కోచ్ ప్రవీణ్ కుమార్ యాదవ్, టీమ్ లీడర్ రజిత,మానస, బిందు



దీపిక శ్రీవాణి, నిషిక,నందిని, శృతి, స్నేహలత, అనూష, ప్రత్యూష, కల్పన మరియు బాలుర టీంతదితరులు పాల్గొన్నారు.

# కుల గణన తో మహిళలకు మేలు..

**- మహిళా కాంగ్రెస్-కవిత.**



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి నవంబర్ 3 కాంగ్రెస్ ఆధ్వర్యంలోని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈనెల 6 నుంచి చేపట్టే కుల గణన సబ్బండ కులాల తో పాటు, బీసీ మహిళలకు మేలు చేకూరుతుందని మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ఒర్రె కవిత హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ..దేశంలో మునుపు ఎక్కడ జరగని కులగణన రాష్ట్రంలో జరపడం ఇచ్చిన మాటను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. కులగణనతో బీసీ మహిళలకు విద్యా ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లు పెరగనున్నట్లు తెలిపారు. దీంతో బీసీ మహిళలు ఆర్థికంగా బలోపేతమవుతారని ఇది మహిళలకు వరం అన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించాలి

**- వ్యవసాయ సలహాదారు పోచారం.**



తెలంగాణ పత్రిక పోతంగల్ నవంబర్03: పోతంగల్ మండలంలోని జల్లపల్లి ఫారంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రన్ని వ్యవసాయ శాఖ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు కలిసి ఆదివారం ప్రారంబించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని,ప్రభుత్వం నిర్ణయించిన మద్దత్తు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ మాజీ జిల్లా కోప్షన్ మెంబర్ సిరాజుద్దీన్ మాజీ మండల కోఆప్షన్ మెంబర్ ఇస్మాయిల్ ఏంఏ. హకీమ్ జైరామ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్పందించిన డిపిఓ... తొలగించిన చెత్త బండ్లు









సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 03 (తెలంగాణ పత్రిక): జిల్లాలోని గ్రామ పంచాయతీల పనితీరు మేడిపండును పోలినట్టుగా ఉందని తెలుపుతూ "చెత్తబండ్లు... చెత్త పాలేనా.?" అని తెలంగాణ పత్రికలో శనివారం ప్రచురించిన విషయం విధితమే. కాగా ప్రచురించిన కథనంపై జిల్లా పంచాయతీ అధికారి బి.దేవకీదేవి స్పందించారు. కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసి చెత్త బండ్లను వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిద్దిపేట రూరల్ మండలం పెద్దలింగారెడ్డిపల్లి గ్రామంలో చెత్తలో పారేసిన చెత్త బండితో పాటు చెరువు కట్టపై ఉంచిన మరో రెండు చెత్త బండ్లను తొలగించారు. ఇదిలా ఉండగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలో ఇదే పరిస్థితి దాపురించింది. ప్రత్యేక అధికారులు ఉన్నప్పటికీ నామమాత్రంగా విధులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంచాయతీ కార్యదర్శులు ఎం చేయాలి.. ఎం చేస్తున్నారని సమీక్షించి తెలుసుకోవాలనే బాధ్యత విస్మరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల అభివృద్ధికోసం ప్రత్యేక చొరవ తీసుకుని పని చేయాల్సిన కార్యదర్శులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కానీ ఏమాత్రం అధికారుల పర్యవేక్షణకు గ్రామాలు నోచుకోవడం లేదు. గ్రామాలను ప్రగతి పథంలో నడిపించేందుకు జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే మరి.

## కాంగ్రెస్‌లో దశాబ్దాల పోరాటం మాది

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**



జగిత్యాల పట్టణం నవంబర్03(తెలంగాణ పత్రిక) జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ..'దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీలో ఉండి పోరాటం చేశాం. ఇవాళ తినబోయే ముందు వేరే వాళ్లు వచ్చి కంచం లాక్కున్నట్టుంది మా పరిస్థితి. విప్ లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్ జగిత్యాల కాంగ్రెస్ నాయకులకు ఆత్మస్థైర్యం కల్పించే విధంగా అండగా ఉండాలి. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుని ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుకుందాం. కుల గణన ద్వారా వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుంది. నవంబర్ నెల చివరి వరకు సర్వే రిపోర్ట్ వస్తే డిసెంబర్ నెలలో ఎన్నికల నిర్వహణకు ప్రణాళిక చేసుకోవచ్చు. తద్వారా జనవరి నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుకునే అవకాశం ఉంది అంటూ కామెంట్స్ చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రణవ్ చిత్రపటాలకు పాలాభిషేకం



హుజురాబాద్ నవంబర్ 3 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట గాంధీ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ బ్లాక్- బి అధ్యక్షులు మలుగూరి సదయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక వసతి గృహాలు, రెసిడెన్స్ స్కూల్లో, బీసీ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, మైనార్టీ గురుకుల పాఠశాలలో పిల్లలకు మూడవ తరగతి నుండి పీజీ విద్యార్థుల వరకు మెస్ చార్జీలు పెంచినందున, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రణవ్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మదన్ రావు, ఫిషర్మెన్ నాయకులు పింగిలి రాకేష్ మరియు బండి మల్లేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొడగంటి రవీందర్, సతీష్ రెడ్డి, బుర్ర కుమార్ గౌడ్, దుగ్గల భాస్కర్, ఇమ్రాన్, తిరుపతి శ్రీనివాస్, గుల్లి జపానియా, దొడ్డే సదానందం, తోట సప్న,బుడిగే శ్రీకాంత్, మరియు సుమన్, చంచల శ్రీనివాస్, పందిళ్ళ శంకర్, మైస సాంబయ్య దాదాపు 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ మాస్టీన్ హక్కుల పోరాట సమితి కమిటీ ఎన్నిక



తుంగతుర్తి : నవంబర్ 3 ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి : మద్దిరాల మండలంలో నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది మండల కేంద్రం మద్దిరాలలో ఆదివారం జిల్లా అధ్యక్షులు దర్శనం రాములు ఆధ్వర్యంలో మాస్టీన్ హక్కుల పోరాట సమితి మండల కమిటీని ఎన్నుకున్నారు మండల అధ్యక్షులుగా నాగెల్లి నగేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది మండల ఉపాధ్యక్షులుగా బత్తిని ప్రభాకర్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎబిసిడి వర్గీకరణ రాష్ట్రాలే చేసుకోవచ్చు అని తీర్పు ఇవ్వడం మన అందరికీ తెలిసిన విషయమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అన్ని రాష్ట్రాల కంటే ముందు తెలంగాణ రాష్ట్రంలో ఏబిసిడి వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చాడు కానీ ఇంతవరకు వర్గీకరణ చేయకుండానే వేలాది ఉద్యోగాలు ఇచ్చి మాదిగలను మాదిగ ఉపకులాలను మోసం చేశాడు వర్గీకరణ చేసిన తర్వాత ఉద్యోగాలు ఇచ్చి ఉంటే మాదిగ మాదిగ ఉపకులాల కు మేలు జరిగేది అని ఆయన అన్నారు ఎస్సీలలో 59 ఉప కులాలు ఉండగా అందులో మాస్టీన్ కులము ఒకటి కనుక మాకు కూడా ప్రత్యేక రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో చర్చించి అమలు చేయాలని మాస్టీన్ హక్కుల పోరాట సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో నాగేల్లి రాములు జిల్లా కోశాధికారి బత్తిని సతీష్ జిల్లా కన్వీనర్ గౌరవ అధ్యక్షులు నాగెల్లి పెదరాములు బత్తిని రమేష్ మండల ప్రధాన కార్యదర్శి పొన్నాల రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగలి బ్రహ్మయ్య సిద్దయ్య సంజీవ నవీను ప్రవీణు మహేష్ తదితరులు పాల్గొన్నారు

## నాలుగవ తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి



మంచిర్యాల నవంబర్ 03 (తెలంగాణ పత్రిక):- నాలుగవ తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గీట్ల సుమీత్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణంలో తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం సమస్యలపై మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కు ఆయన నివాసంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గీట్ల సుమీత్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు ఉద్యోగుల సమస్యలు వివరించడం జరిగిందని, అదేవిధంగా పట్టణంలోని కాలేజీ రోడ్లో యూనియన్ స్థలం గురించి వారి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేగా సానుకూలంగా స్పందించి, న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి గోవర్ధన్, కోశాధికారి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మన్మథ్ స్వామి పుణ్యక్షేత్రానికి పాదయాత్ర



తెలంగాణ పత్రికపోతంగల్ నవంబర్ 03: కార్తీక మాసం సందర్భంగా మహారాష్ట్రలోని శ్రీ కపిల్ ధార్ మన్మథ్ స్వామి పుణ్యక్షేత్రానికి సిద్దిలింగప్ప, సంతోష్ మహారాజ్ ల అధ్వర్యంలో మండలంలోని సుంకిని గ్రామం నుండీ భక్తులు ఆదివారం మహా పాదయాత్రగా బయలుదేరారు. బోధన్ పట్టణంలోని శ్రీ ఏకచక్రేశ్వర ఆలయం నుండి ప్రారంభమై నాగన్ పల్లి, సాలుర క్యాంప్, సాలుర, ఖాజాపూర్,హుంస్స కొల్లూరు గ్రామాల మీదుగా సుంకీని చేరుకొని,ఈ పాదయాత్ర మహారాష్ట్ర లోని బీడ్ జిల్లాలోని మన్మథ్ స్వామి వరకూ 13 రోజుల పాటు 330కి.మీ.లు ఈ పాదయాత్రలో కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 03, (తెలంగాణ పత్రిక ): గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 1992-93 సంవత్సరం పదో తరగతి విద్యార్థులు అప్పటి ఉపాధ్యాయులుతో కలిసి పాత తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ విద్యా సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రస్తుతం తమ వృత్తులు ఇతర వివరాలను అడిగి తెలుసు తెలుసుకుని ఆత్మీయతను పంచుకున్నారు.

## భూ విలువల సవరణపై వెనకడుగు..?



నల్లగొండ : ప్రభుత్వం భూముల విలువల సవరణపై తీసుకున్న నిర్ణయం నుంచి వెనకడుగు వేసింది. ఉమ్మడి జిల్లాలోని 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో వారం రోజుల పాటు భూ విలువల సవరణపై క్షేత్రస్థాయి అధ్యయనం చేసిన అ?ధికారులు ఇచ్చిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వం సున్నితంగా తిరస్కరించింది. అంతేగాక లోపాలను సవరించాలని, ప్రజలపై భారం పడకుండా తిరిగి అధ్యయనం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీనిపై ఈనెల 10న నల్లగొండలో సమీక్షా సమావేశం నిర్వహించాలని, నూతన మార్గదర్శకాలపై అధికారులకు అవగాహన కల్పించాలని ఆదేశించింది. అయితే ఈ సమావేశం వాయిదా పడింది. దీంతో భూముల విలువల సవరణపై ప్రభుత్వం పునరాలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. మండలాలు, పట్టణాలు, నియోజకవర్గాలు, జిల్లా కేంద్రాలు సహా మార్కెట్ విలువలను అధికారులు ఇష్టానుసారంగా పెంచడంతో ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందన్న భావనతో ప్రభుత్వం డైలమాలో పడినట్టు సమాచారం. కొత్తగా చేపట్టే అధ్యయనానికి నూతన మార్గదర్శకాలు విడుదల చేయాల్సి ఉంది. గతంలో విడుదల చేసిన మార్గదర్శకాలతో సబ్ రిజిస్ట్రార్లు, తహసీల్దార్లు సంయుక్తంగా క్షేత్రస్థాయి అధ్యయనం చేశారు. భూముల విలువలను ఇష్టారాజ్యంగా ఎక్కువగా చూపించడంతో సమస్య మొదటికొచ్చింది. ఆస్తుల కొనుగోలుదారులపై తీవ్ర భారం పడేలా 60శాతానికి పైగా మార్కెట్ విలువ పెంపునకు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీంతో ఆస్తుల కొనుగోలుదారులపై స్టాంఫ్ డ్యూటీ భారం భారీగా పడే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ఆలోచనలో పడింది. భూముల రిజిస్ట్రేషన్ల విలువలు పెంపు శాస్త్రీయబద్ధంగా లేక పోవడం, మార్కెట్ విలువల, రిజిస్ట్రేషన్ విలువ మధ్య భారీగా వ్యత్యాసం ఉండటంతో ప్రజల నుంచి విమర్శలు రాకముందే శాస్త్రీయ పద్ధతిలో భూ విలువల సవరణ చేయాలని ప్రభుత్వం తిరిగి ఆదేశించింది. అయితే అందుకు నూతన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేయలేదు. భూముల విలువల సవరణ జాప్యానికి పలు కారణాలు కనిపిస్తున్నాయి. స్టాంపులు, రిజిస్ట్రేషన్‌శాఖతో పాటు రెవెన్యూ శాఖలో సైతం ఈ నెలలో బదిలీల ప్రక్రియ కొనసాగుతోంది. పెంచిన భూ విలువలు అమలులోకి తీసుకురావాలని తొలుత భావించిన ప్రభుత్వం, విలువల సవరణ శాస్త్రీయబద్ధంగా లేదనే కారణంతో దీన్ని వాయిదా వేసి మళ్లీ అధ్యయనం చేయాలని ఆదేశించింది. సమీక్షా సమావేశాన్ని సైతం నిలిపివేయడంతో భూముల సవరణపై ప్రభుత్వం అయోమయంలో పడినట్టు తెలుస్తోంది. మొదటి నుంచి ప్రభుత్వం ఆస్తుల కొనుగోలుదారులపై భారం తక్కువగా ఉండేలా ముందుకు సాగాలనే అభిప్రాయంతో ఉంది.

## 21 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. అక్టోబర్ 03. పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కలయిక మధుర జ్ఞాపకాలతో ఆనంద పరవశం అయ్యింది . ఆదివారం రాజన్న సిరిసిల్ల చందుర్తి మండలం మల్యాల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒక్కచోట చేరారు. విద్యార్థులు ఆ పాఠశాలలో సరదాగా సందడి చేశారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ బాగోగులు తెలుసుకున్నారు.చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఉబ్బి తబ్బియ్యారు. అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. అందరూ కలిసి విందు భోజనాలు ఆరగించారు. గ్రూప్ ఫొటోలు దిగి కొంగొత్త జ్ఞాపకాలు పథిలం చేసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో అప్పటి ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు సాదించిన గ్రంథాలయ విద్యార్థులను సన్మానించిన లైబ్రేరియన్ రాజు




దుబ్బాక ప్రతినిధి,నవంబర్03(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండల కేంద్ర లైబ్రరీలో చదివిన విద్యార్థులు ఇటీవలే వెలువడిన డీఎస్సీ ఫలితాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ విభాగంలో ఎస్జిటి సాధించిన ఆస అనిల్ కుమార్,స్కూల్ అసిస్టెంట్ గా 3వ ర్యాంకు సాధించిన తేలు రేణుక ను ఆదివారం దుబ్బాక లైబ్రరీయన్ రాజు సన్మానించారు.ఈ సందర్భంగా లైబ్రరీ విద్యార్థులు మాట్లాడుతూ దుబ్బాక లైబ్రరీలో అనునిత్యం లైబ్రరీ కోసం పాటుపడిన గ్రంథాలయం ఉపాధ్యాయులు రాజుకి కృతజ్ఞతలు తెలిపారు.అతి తక్కువ సమయంలో లైబ్రరీలో వసతులు కల్పించడానికి చొరవ తీసుకొని ఇబ్బంది లేకుండా అన్ని రకాల వసతులని కల్పించడం జరిగిందని తాము ఉద్యోగాలు సాధించడంలో లైబ్రరీ సార్ కృషి ఉందని పాఠకులు చెప్పడం జరిగింది. దుబ్బాక లైబ్రరీని వినియోగించుకొని మరింత ఉన్నత శిఖరాలలో ఉండాలని పాఠకులు తమ అనుభవాలను పంచుకోవడం జరిగింది. పాఠకులుమాట్లాడుతూ దుబ్బాక లైబ్రరీ కృషికి నాయకులు,అధికారులు చొరవ తీసుకొని గ్రంథాలయ భవనం మరుగుదొడ్లు,ఇతర సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కీసర స్వామి, నరేష్, శేఖర్, మరొటి స్వామి, శ్రావణి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా కోరల్లో ప్రభుత్వ స్థలం

గుత్తి,: గుత్తికి చెందిన ఇద్దరు నాయకులు రూ.కోటి విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించారు. సర్వే నంబర్ 643లో సుమారు ఎకరన్నర ప్రభుత్వ స్థలం ఉండగా ఆ స్థలంపై మాజీ ప్రజాప్రతినిధి కుమారుడు, మాజీ కౌన్సిలర్ భర్త కన్నువేశారు. పథకం ప్రకారం ఆ స్థలంలో ఉన్న తాటిచెట్ల కొట్టేశారు. తర్వాత స్థలాన్ని విక్రయానికి అనుకూలంగా చదును చేయించారు. ఇది లచ్చానిపల్లి జగనన్నకాలనీ సమీపంలోని కావడం గమనార్హం. సదరు నాయకులు పదేళ్ల నుంచి ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఆక్రమించి ఇతరులకు విక్రయించి రూ.కోట్లు కూడగట్టుకోవడమే పనిగా పెట్టుకున్నారని సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారి వద్ద విలువైన స్థలాల దస్త్రాలు ఉన్నాయి. తద్వారా గుత్తిలో ప్రభుత్వ స్థలాలు ఎక్కడెక్కడున్నాయో గుర్తించి వాటిని కబ్జా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. జగనన్న కాలనీతోపాటు అహుడాకు చెందిన ఎంఐజీ కాలనీ ఉంది. అక్కడ సుమారు 300 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి.